UNIVERSAL LIBRARY
OU_204911
UNIVERSAL LIBRARY

మైలవరం శ్రీ బాలభారతీ సమాజమువారిచే ప్రదర్శింపబడు

శ్రీ

ధరణికోట

రెడ్డివీరుల సంగ్రామకథ

7 అంకముల నాటకము

ఇది

స్వరాజ్యరథము, సతీ అనసూయ, గంగావతరణము, భీష్మ బ్రహ్మచారి, రంగూన్ రౌడి, తాజ్ మహాలు మున్నగు ననేక నాటకములను రచించిన

దేశపాండ్యా

సోమరాజు రామానుజరావు గారిచే

రచియింపబడినది.

★

ప్రకాశకులు:

కురుకూరి సుబ్బారావు సన్.

(కురుకూరి స్వరాజ్య వెంకట సత్యనారాయణరావు)

ప్రొప్రయిటరు:

సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

మూడవకూర్పు 500 ప్రతులు

స్వకీయ సరస్వతీ ప్రెసునందు ముద్రింపబడినది.

1945

కాపీరైట్] [వెల 1-8-0

—: పురుషులు :—

1. ఖడ్గనారాయణుఁడు—కథానాయకుఁడు
(కేదారనాథుఁడు—ఖడ్గనారాయణుని మాఱువేషము
2. అనవేమారెడ్డి—ఖడ్గనారాయణుని తండ్రి
3. అనపోతనాయుఁడు—రాచకొండరాజు; రెడ్ల శత్రువు.
4. కొండారెడ్డి—అనపోతనాయుని సేనాని
5. వీరారెడ్డి—అనపోతనాయుని మంత్రి; కొండారెడ్డిమామ
6. మల్లినాథుఁడు } ఖడ్గనారాయణుని మిత్రులు
7. కృష్ణరాజు }
పఠాణీలు—ఖడ్గనారాయణ మల్లినాథ కృష్ణరాజుల మాఱువేషములు
8. వెంకన్న—అనపోతనాయుని సేవకుఁడు
9. ఎఱ్ఱాప్రెగడ—అనవేమారెడ్డి మంత్రి
10 మాధవనాయుఁడు—అనపోతనాయుని తమ్ముఁడు

—: స్త్రీలు :—

11 వీరభద్ర—కథానాయిక: వీరారెడ్డి కుమార్తె
వీరభద్రుఁడు—వీరభద్ర మాఱువేషము
12 అన్నపూర్ణ—వీరభద్ర సఖి; కొండారెడ్డిని వలచినది
(కళాపూర్ణుఁడు—అన్నపూర్ణ మారువేషము
13 నీల—అన్నపూర్ణ సఖి
(విక్రమరాజు) నీల మారువేషము
14 రాణి—అనపోతనాయుని భార్య
15 మాలి—రాచకొండదివాణపు దాసి

హెచ్చరిక

ఈనాటకము ప్రదర్శింపదలచినచో మా వ్రాతమూలకమైన యధికార పత్రము పొందనిదే ప్రదర్శింపరాదు. అట్లు అతిక్రమించినయెడల సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని యిందుమూలముగా తెలియపర్చడమైనది.

ఇట్లు,
కురుకూరి సుబ్బారావు సన్,
(కురుకూరి స్వరాజ్య వెంకట సత్యనారాయణరావు)

ప్రతులకు : : సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

ధరణికోట

—* రెడ్డివీరుల సంగ్రామకథ *—

ప్రథమాంకము

రంగము 1

(రాచకొండలోని, వీరారెడ్డి మందిరమున.)

ప్ర॥ కొండారెడ్డి, వీరారెడ్డి.

కొండా — వెనుకటి మాటలకేమి? ప్రస్తుతపు సంగతి ననుసరించి మాటలాడఁ గూడదా!

వీరా — నాయనా! అట్లుగాదు. నామాటవినుము. మన వీరభద్ర కింకను బాల్యము గదా! ఇప్పుడు దాని వివాహప్రశంస యెందులకు?

కొండా — మామా! నీ మాటలను నాకు నప్రియమ్ముగ నున్నది. వీరభద్ర యింకను బాలికయేనా? వివాహకాలమే సమీపించ లేదనుకొంటివా? ఇవి నన్ను బుజ్జగింపఁ బెట్టుటకు వచించు వేపబుకులుగాని,

సీ. చిరునవ్వు వెన్నెలల్ చిందులాడెడుముఖేందు
మండలమ్మునఁగల్గు మందగమన
యువజనంబులగుండె లవియఁజేసెను, క్రూర
నిశితాంబకంబుల బిగువుహెక్కి
ప్రణయప్రశంసచే, నణుగాత్రమరుణమా
చెక్కుటద్దమ్ముల చిన్నెలాడి
బాల్యంబుదాలఁగిపోఁ బరువంపు మిసమిస
లారంభమగుచున్న యువరుఁబోఁడి

గీ. పదియునై దేండ్లు పైఁబడ్డ పద్మగంధి
సకలవిషయవిజ్ఞాన ప్రశస్తశీల
యైనవీరభద్రయె, బాలయగునమొ
బాలలింక జన్మమందని వారుగారె!

చిన్ననాటినుండియు, వీరభద్రను, నాకిచ్చి వివాహముచేయుదునని, యాశ పెట్టితివి. ఇప్పుడు నీవిషయము చూడఁగా వేఱు భంగిమైనట్లు తోఁచుచున్నది. నేను

నీ మేనల్లుఁడవగుటచే వీరభద్రిను పరిణయమాడుటకు నాకన్న నధికారముగలవారు లేరు. నా కూరక కోపమును దెప్పించవద్దు. బాంధవ్యమును పాడుజేసికొని మునలితనమున లేనిపోని యారాటము పాలుగాక సక్రమముగ, వీరభద్రిను నాకుఁ గన్యాదానము సేయుము.

వీరా—నీవు లేనిపోని యనుమానములు, కడుపులో నుంచుకొని ఏమేమో—పలుకు చున్నావు, కాని యన్నపూర్ణ—మొదటి నుండియు—నాపై ననురాగముతో నున్నందున, పాపము దాని నన్యాయముచేసి, నీకు వీరభద్రినిత్తునాయని, యాలోచించుచున్నాను,

కొండా—ఓహోహో! ఎంతపరోపకార పరాయణుఁడవు! అన్నపూర్ణ నన్ను వలచిన దఁట! తాను—పుత్రికావాత్సల్యమును సహితము మానెనఁట!—సత్యహరిశ్చంద్రుని చంపి పుట్టితివిమామా! నీకుటిలబుద్ధిని నాకడనా చూపెదవు! నెంతకను బాలుఁడననుకొంటివా లాలించుటకు? నాకుఁగల సమర్థత నాకును గలదు, నీవు వీరభద్రినీయనని— బెట్టుచేసినచో— నీమాటలకు మోసపోయి, విశ్వసించి యూరకుందునని, యొకనాఁడుం దలంపకుము. ఏవిధము చేతనైన—వీరభద్రిను, నేను, వివాహమాడియే తీరెదను,

గీ॥ చదివినాఁడను ♦ సకల శాస్త్రములు నేను
రాజునకు ముఖ్యుఁడను నేను ♦ రాచకొండ
సేనలకు నధిపతినైతి ♦ చిన్ననాటి
మాటలేటికిఁ బల్కెదో ♦ మామ! నీవు!

వీరా—అదికాదు-నాయనా! నిన్ను నే నేమంటినని, యంతగా నాగ్రహించెదవు? మొదటినుండియు—నన్నపూర్ణకును, నీకునుగదా—యనుకూల్యము మెండు. అన్నపూర్ణ యభిప్రాయము నెఱింగి నీకట్లే వీరభద్రిను............

కొండా—అన్నపూర్ణకును, నాకును, చిన్ననాటినుండియు—నానుకూల్యమా! ఎవరు చెప్పిరి నీతో? అన్నపూర్ణ యట్లు చెప్పినదా? కాక, నీవుచూచితివా మాయాను కూల్యమును? అనుకూల్యమనుమాట కర్థమేమి? వీరభద్రి నన్ను వలదనెనా—దానికి లేని యారాటము నీకేల? నీకీమాధ్యస్థమేల? నీపెత్తనమేల? ఇన్నిమాటలెందులకు? నేను విషయములన్నియు వింటిని—నీవు, మనరాజునకు వైరులగు కొండవీటి రెడ్లకెవ్వరికో—నీకుమార్తె నిచ్చెదనని, వారితో వీరితో—ననుచున్నావట—నాకు తెలిసినది. ఈమాట రాజు చెవిఁబడినచో—నీగతి యేమగునో—యాలోచించుకొనుము, అంత అభిమానము గలవాఁడవైనచో—రెడ్డివై యుండియూ—తొలుత నుండియు--వెలమల నేటికి-పొట్టకూటికిఁ గొల్చుచుంటివి?

(తెరలో) కొండారెడ్డిగారూ—కొండారెడ్డిగారూ.

కొండా—ఎవరది?

(తెరలో) రాజాగారి సెలవైనది.

కొండా—ఏదో వచ్చితిని, మామా! సరే! నీవు—నాకు ప్రత్యుత్తర మీయవక్కరలేదు. ఒక్కటే మాట చెప్పెదను.

గీ. నాకు నన్యాయ మొనరించి నీకుమారి
నింకొకనికిచ్చు యత్నమొ యింత నాదు
చెవినిఁ బడెనేని యప్పుడె నీజీవితంబు
సాంతమగు; వీరభద్రు వితంతువగును.

(కొండారెడ్డి కోపముతో పోఁబోవుచుండును ఖడ్గనారాయణ మల్లినాథు లెదురగుదురు. కొండారెడ్డి వారిని తీవ్రముగ బరికించి నిష్క్రమించును.)

వీరా—ఎవరు నాయనా మీరు?

ఖడ్గ—అయ్యా వీరారెడ్డిగారింటివద్ద నున్నారా?

వీరా—మీరెవ్వరు? మీవేషభాషలవలన మీరు మహారాజకుమారులవలె గనఁబడుచున్నారు. నేనే వీరారెడ్డిని. నావలన మీకేమి కార్యమున్నది? మీరెక్కడ నుండి వచ్చినారు!

ఖడ్గ—మావృత్తాంతమును, మీకు సావకాశముగ. మనవిచేసెదను. మేము మహారాజకుమారులము కాము. కాని యొక మహారాజునకు ముఖ్య సేవకులము. రాజకార్యధురంధరులమై వచ్చినాము. మమ్ము మీరతిథులుగా పరిగ్రహింపవచ్చును.

వీరా—ఓహో! అలాగునా? మీరు కాపులా? రెడ్లా? కమ్మలా లేక......

ఖడ్గ—నేను రెడ్డబిడ్డను. ఈతఁడు బ్రాహ్మణకుమారుఁడు.

వీరా—ఓహో! అట్లయిన వర్ణ్యాంతర మేమున్నది. దయచేయుఁడు.

ఖడ్గ—మేము ధరణికోటనుండి వచ్చినాము. కొండవీటి యనవేమారెడ్డి పంపినరాయబారులము. మాకు మీరాజాగారగు ననపోతనాయుని దర్శనము చేయింపవలెను.

వీరా—అట్లే మాటలాడుదము. రండు.

(అందరు నిష్క్రమింతురు)

2 వ రంగము.

(రాచకొండలోని వీరభద్రు అంతఃపురము)

(ఖడ్గనారాయణుఁడు శయనించియుండఁగా వీరభద్రుఁడును అన్నపూర్ణయు ప్రవేశింతురు)

అన్న—వీరభద్రా! వీరభద్రా! భోజనమైన సరిగా చేయనీయక యింతత్వరగా రమ్మని నన్నెందులకు రప్పించితివి? నేను వినవలసిన విశేషము లేమియు లేవుగదా!

వీర—అబ్బా! అన్నపూర్ణా! ఏంతవోరేమి? కేకలువేయకు. మెల్లగా మాటలాడుము. నీవు, వినవలసిన విశేషమేకాదు, కనవలసిన విశేషముగూడ నున్నది.

అన్న—అలాగునవా! సరే! వీరారెడ్డి బాబయ్యగారు భోజనముచేసి కోటలోనికి వెళ్ళినారా?

వీర—వెళ్ళినారు.

అన్న—నిన్న సాయంకాలము మరల బాబయ్యగారికిని, కొండారెడ్డి బావగారికిని యుద్ధము జరిగినదంట! ఆయన భోజనము మానివేసి ఎక్కడికో వెళ్ళినారంట నిజమేనా?

వీర—నీవు కోరివరించిన కొండారెడ్డి ప్రతాపము నీకుఁ గ్రొత్తదికాదుగదా! ఈ యుద్ధము మనయింటఁ బ్రతిదినమును జరుగుచునే యున్నది గాని క్రొత్తది గాదుగదా!

అన్న—ఓగా! వరించినంత మాత్రమున నేమిలాభమున్నది? అతని చిత్తము [illegible] పూర్తిగ లగ్నమైయున్నది! ఎందరెన్ని విధముల బోధించిన, నాతనిమనస్సు పాషాణమువలెఁ గదలకున్నది.

వీర—అన్నపూర్ణా! ఈవిషయమున నాకేమియు సాధనాంతరము కనఁబడదు. నిన్న సాయంకాలమునఁ గోటలోనుండి రాఁగానే యాతఁడు పెట్టినరవ్వ నేనెంతని చెప్పుదును? తనకు మా యయ్యను, నన్నుఁగూడ చిదుకఁదున్నాఁడేమో యను భయముగూడఁ గల్గినది పర్వేశ్వరుడు..................

అన్న—అబ్బా! ఎందుల కీగొడవ? నిత్యమును చుట్టువారిఁగూర్చి యెంతని యేడ్వఁ గలము? ఈసంగతి విడిచి నన్నుఁ బిలిపించిన కారణమేమో మొదటఁ జెప్పు.

వీర—చెలీ! నిన్ను రప్పించుట కొక మహాకారణమున్నది. నిత్యమును మనయింటఁ జరుగుచుండిన యీ చిత్రనాటకములలో అంతకన్నఁ జిత్రమగు మఱియొక యంతర్నాటకము జరిగినది.

అన్న—అలాగునవా? ఏది—చెప్పు: చెప్పు—

వీర—చెప్పుటకాదు నీకు ప్రత్యక్షముగఁ జూపింపను తలఁచియున్నది. నీవుగట్టిగ మాటాడక నావెనువెంటనె యీ పడకగదియొక్క ద్వారమువద్దకురమ్ము. నోరు కప్పితివా దౌడ వాయఁగొట్టెదను.

అన్న—అబ్బా! లేదే—

వీర—అన్నపూర్ణా! చూడు; ఈ తలుపుసందులోనుండి చూడు అచ్చట కవాచీమంచము నీకుఁ గనఁబడుచున్నదికదా?

అన్న—(చూచి) చెలీ! కనఁబడుచున్నదే! ఆహాహా! ఆమంచముపై శయనించియున్న దివ్యమంగళ విగ్రహ మెవ్వరిదోకదా.

(1 వ అనుబంధము)

వీర — గట్టిగ మాటాడకు — ఆజగన్మోహనాకారమును, చక్కఁగఁజూచి, సృష్టియందు బ్రహ్మదేవునకెంత చాకచక్యమున్నదో కనిపెట్టు. —

అన్న — కనిపెట్టితిని — అబ్బా! ఎంత సుందరపురుషుఁడు — ఆసౌందర్యమునుఁ జూచుటకు, రెండుకన్నులు చాలవు. చెలీ! వీరభద్రా! అతఁ డెవ్వరో చెప్పఁగూడదఁటే.

వీర — తొందరపడకు నిన్న రాత్రి జరిగిన యంతర్నాటకమున కితఁడే కథానాయకుఁడు.

అన్న — ఆలాగునా — అట్లయిన, కథానాయకివి నీవు కాఁబోలు నేమి?

వీర ... చప్-నోరుమూసికొనుము ఇంకనావెంటరా! తక్కిన సంగతులు చెప్పెదను.

(ఇరువురు కూర్చుందురు)

వీర — చెలీ

ఆ. కొండవీటిరెడ్డి కుల ♦ నాథుఁ డంపఁగ
ధరణికోటనుండి ♦ తడయకిపుడు
రాయబారిగాఁగ నీ ♦ యోధవరుఁడు తా
నరుగుఁ దెంచె విక్రమార్కుఁ ♦ డగుచు.

అన్న — చెలీ! ధరణికోటలో, నితని కేమి యుద్యోగమున్నది?

వీర — ఆసంగతి నాకంతబాగుగా తెలియదుగాని, యువరాజున కితఁడు. ప్రాణమిత్రుఁ డఁట! అనఁగా — నేదో గొప్ప యుద్యోగము నందే యుండవచ్చునని, మన మూహింపవచ్చును. ఆసుందర విగ్రహముం జూచినప్పటినుండియు, నాహృదయము.........

అన్న — ఊఁ ఊరకుండెదవేల? కానిమ్ము నీ హృదయము? ఏమగుచున్నది? తహతహ పడుచున్నది. వ్యాకులము నొందుచున్నది. త్వరపడుచున్నది ఇంతేనా?

వీర — ఛీ! ఏమిమనిషివి? నీ జన్మకాలనక్షత్ర మెట్టిదో కాని యీ పాడు వేళాకోళము నిన్ను విడువకున్నది.

అన్న ... భద్రా! భయము లేదు చెప్పు — చెప్పు

వీర ... చెప్పకముందే పరిహాసమున నారంభించినదానవు, చెప్పిన నింకెంత యల్లరి చేసెదవో యని గొణఁగుచున్నాను.

(2 వ అనుబంధము)

అన్న — వీరభద్రా! ఊరక యొకమారు పరిహసించితిని గాని, మాటిమాటికి నట్లనుటకు — నేనేమంత యవ్యక్తురాల ననుకొంటివా?

వీర — నాహృదయము తామరాకుపై, నీటిబొట్టువలె చలనశీలము — యూరక కొట్టుకొనుచున్నది. నిన్నటిరాత్రి చాలసేపటివఱకు, నా వివాహమును గూర్చి

మామయ్యయు, నీతండ్రియు ప్రసంగించిరి. నేను చాటునుండి వారి సంభాషణ మంతయు వింటిని.

అన్న—ఏమి సంభాషించుకొనిరి? ఆసంభాషణలో నీతనికి నీయెడ ననురాగమున్నట్లు తేటపడినదా? నీతండ్రిమాటలు నీయభిప్రాయమునకు కేమైన ననుకూలముగా నున్నట్లు తోఁచినదా?

వీర—చెలీ! ఈతనికి నాపై, ననురాగములేదని చెప్పఁజాలను. మాతండ్రి మాటలు నాకంత లాభకరమైనవి గావు.

అన్న...'అంత లాభకరములు కా' వనఁగా కొంతవరకు లాభకరములని యర్థము. ఆ కొంత లాభకరమైన దేదో చెప్పు.

వీర—నన్ను ధరణికోట యువరాజైన యనపోతారెడ్డికిచ్చి, వివాహము చేయుటకు వారిరువురును నిశ్చయించిరి.

అన్న—ఓహో! బాగుగానున్నదే! అట్లైన నీవదృష్టవంతురాలవే కదా! యువరాజునుఁ బెండ్లియాడినచోఁ గ్రమక్రముగా నీవు కొండవీటిసీమకెల్ల మహారాజ్ఞివి కాఁగలవు వీరభద్రా! అప్పుడు నీవు నన్ను దలుకరించెదవా?

వీర—చెలీ! నిజము చెప్పెద వినుము. నాకా సంబంధ మిష్టము లేదు. నాకా యైశ్వర్య మక్కరలేదు.

అన్న—ఎందుచేత?

వీర—నాకిష్టములేనప్పు డెందుచేతనైననేమి?

(3 వ అనుబంధము)

అన్న—సరే! అట్లయినయెడల నాకా యువరాజక్కరలేదనియు, ఊరునుఁ బేరునుఁ దెలియని యీ రాయబారి యెవఁడో వీనికే యిచ్చి వివాహము చేయవలయు ననియు, మీ తండ్రితోఁ జెప్పరాదా.

వీర—నీ తెలివికి సంతోషించితినే! ఈపాటి యుపాయము నెఱుఁగక, నిన్నుఁ బిలువలేదు. అన్నపూర్ణా! నామనోభిప్రాయమును నీకుఁ దెలిపితినిగదా! ఈసంగతి నెట్లయిన నీవు మాతండ్రితోఁ జెప్పవలసియున్నది.

(తెరలో) ఖడ్గనారాయణ గారూ—ఖడ్గనారాయణ గారూ

వీర—అన్నపూర్ణా! నీవాఁగదిలోని కేగి తెరువుము. ఆయనకొఱకెవరో వచ్చినారు.

అన్న—నేను తెరువను నీవే తెరువుము.

వీర—అబ్బా! నాకు సిగ్గువేయుచున్నదే! నీవు తెరువఁగూడదాయేమి?

అ.న్న—నేనే యంతసిగ్గులేనిదానను కాఁబోలును!

వీర—అబ్బ తల్లీ! ఎంతవడిదానవే!

అన్న—ఏమి! నీకంత యభిమానమేల? నీవేల తెరవఁగూడదు?

ఖడ్గ...(లేచి) మీరెవ్వరును తెరవనక్కఱలేదు. నేనే మేల్కొనియున్నాను.

క. ఏలా మేల్కొలుపుటకో
బాలామణి! యింత సిగ్గుపడియెదు? నీ ప్రే
మాలోకనంబులను దృఢ
జాలంబులఁ బన్నితి; నెఱుఁగు జనియెద నబలా!

వీర—కపటము వహించి దొంగనిదురఁ బోవు మీవంటివారిం బంధించుటతో సరిపోవదు పరిహారణంబులు సయితము కావలసినదే! [పూలదండ విసరి, వీరభద్రయు అనుసరించి యన్నపూర్ణయు నిష్క్రమింతురు]

ఖడ్గ—(పూలదండ తీసి కన్నులకద్దుకొను]

(4 వ అనుబంధము)

ఆహా! ధన్యుఁడనైతినిగదా!

ఆ. లలన, సన్నఁగాంచి లజ్జాభరంబున,
మరునిచేతివిల్లు మాడ్కి వంగె
వింటికోలనుండి వెడలి పుష్పాస్త్రముల్
నాదు గుండెలవియ నట్లొనర్చె!

మల్లి—(ప్రవేశించి] మిత్రమా! భగవత్ ప్రసాదమాయేమి? కన్నుల కద్దుకొనుచున్నావు?

ఖడ్గ—మిత్రమా! మల్లినాధా! వచ్చితివా! నీతో—నొక విశేషము నెఱిఁగింపవలయు నని యుంటిని.

మల్లి—క్రొత్త పెండ్లికుమారునివలె—కలకల లాడుచుండిన నిన్ను చూడఁగనే—యేదో విశేషముగలదని తలపోసితిని—ఏమా విశేషము?

ఖడ్గ—మిత్రుఁడా! వీరారెడ్డి కుమార్తెయగు, వీరభద్రికు నాపై గాటముగు వలపున్నట్లు నేఁడు వారిమాటలవలనఁ దెలియవచ్చినది. నేను వారియెదుటకు వచ్చునప్పటికి సౌందర్యభద్రియగు వీరభద్ర నాపై నీపూలదండ విసరి చనినది చూడు.

[5వ అనుబంధము]

మల్లి—మిత్రమా! కొంతకాలమోపిక పట్టితివేని, నీకు నోరథము సిద్ధింపును. నీకు కళ్యాణ కాలము సన్నిహితమైయున్నట్లు మొన్న నీరండిగాకడ కాలాంత్రికులు వచింప వినలేవా? కావున శుభసమయము వచ్చినది.

(తెరలో] ఇంకను కాలేదు—కొలదివ్యవధి కలదు.

మల్లి—హా! ఏమది! శుభము సంకల్పింపఁగా నీ దురుపశ్రుతి వినఁబడినది.

(తెరవంకఁ జూచి) ఎవరాఁబల్కినది?

(మరలఁ దెరలో]

ధవ్రి కోరిక ప్రకారము—ఆమె తల్లిదండ్రుల కా సంగతి సర్వమును, నెఱిఁగించినది. అప్పుడు నేను చాటుననే యుండి, యీమాటలన్నియు—ఇంకనైన, నిజము నొప్పుకొందువా? ఏమి మాటాడవు?

అన్న—కొండారెడ్డి బావా! అన్నియుఁ దెలిసిన పిదప నన్నిట్లు—తర్జన భర్జనములు చేయనేల? క్షమింపుము—

[7వ అనుబంధము]

కొండా—అన్నపూర్ణా—నీవు నట్టి యుపాయకురాలవు—వీరభద్రునన్న గనుమోదన మైనను నీకు లేదు. అబద్ధమాడుటయైన నెట్లో—తుదకు నీకుఁ దెలియదు. అందుచేతనే, నాయొద్ద బయలుపడిపోతివి—పోనిమ్ము ఐననేమి? ఒక్క సంగతి మాత్రము నేను చెప్పక తీరదు—నీవు వినక తీరదు—పాపము మన వీరభద్రుకు ఖడ్గనారాయణుని యందంత, యనురాగముండుట సంతోషమే—కాని వాని సంగతి యేమైన—నాలోచించినదా?

అన్న—ఏమి యాలోచింపవలెనో—సెలవిండు—

కొండా—అట్లడుగుము. నీవు మంచి బుద్ధిగలదానవు—వినుము—ఖడ్గనారాయణుఁ డిచ్చట ప్రవేశించినప్పటినుండియుఁ—పట్టణమున, స్వేచ్ఛగాఁ దిరుగుచు—ప్రతిస్థలమునందును—యీ మహారాజుగారి, ననరాని మాటలాడి, యూరక దూషించుచున్నాఁడఁట. ఆ సంగతి యెట్లో రాజుగారికి తెలిసినది. ఇంక వానిపాట్లు నీవే చూడఁగలవు.

సీ॥ వీరభద్రునిఁ బొందఁ వీక్షించినట్టి యా
మాయావి నరకాల రాయువలెను
ధరణికోటను నేలఁదలఁచిన యాకూరు
యమపురంబునుఁ జేరనంపువలెను
భ్రమియింపఁజేసి వీరారెడ్డి ననుఁగప్పి
నట్టి దుర్మార్గు మట్టాడువలెను
వలఁచి నా మదనసౌభాగ్యలక్ష్మిని హరి
యించనెంచిన ద్రోహిఁ ద్రుంచువలెను
కనుమొఁడప్పను; దర్బాగు దినమునాఁటి,
తనయువస్థనుఁ గాచుకొమ్మనుము, పిదప
లేమ వీరభద్రునుఁ గౌగిలింపవచ్చు
నింపుగా కొండవీడు తా నేలవచ్చు,

అన్న—సరే! అటులే చెప్పెదను; కాని... మీరన్నయట్లు కార్యము విఫలమౌ

యయ్యో నా—నాకుఁబట్టిన యవస్థయే—యించుమించుగ వీరభద్రకునుఁ బట్టఁ గలదు. యిందు వింతయేమున్నది?

కొండా—అదేమి? నీకేమి యవస్థపట్టినది!

అన్న—బావా! నీవునన్ను పూర్ణముగ నిరాకరించితివి గాదా! ఇంతకన్న వ్యవస్థ యేమి కావలెను?

[8వ అనుబంధము]

కొండా—ఓహో! తెలిసినది. అన్నపూర్ణా! అహాహా హా!—నీవు మాటలయందు మంచి యుక్తిపరురాలవునుమా! కాని నన్నేమి చేయుమనియెదవు? నీ మంచిచెడ్డలు నీచేతిలోనే యున్నవి.

గీ. కోమలీ! నీవు—నన్నుఁ బొందఁ గోరదేని,
వీరభద్రుని నాకు నర్పింపవలయు
నవల నిన్నుఁగూడ నేఁబెండ్లి యాడువాఁడ
నతులు నాకిద్దఱూరట దోషంబుగాదు

ఏమి! బాగున్నదా!

అన్న—బాగునకేమి గాని, యీ విషయమున నామె నంగీకరింపఁజేయుట ఫాలాక్షునకైన శక్యము గాదని నానమ్మకము.

కొండా—ఏమేమీ?- అంగీకరింపదా! ఫాలాక్షుఁడేల? తొందరపడకు- నేనే దాని నంగీకరింపఁ జేసెదను. తుదకు నాప్రార్థన వినకున్న దానికన్నుల యెదుటనే దానితలిదండ్రులను ఖండించి పారవైచెదను. దానికన్నులయెదుటనే ఖడ్గనారాయణుని నింతముక్కలక్రిందఁ గొట్టించివేసెదను. నన్నుఁ జేపట్టనియెడల తుట్టతుదకు—దానికిఁగూడ నట్టిగతియే పట్టఁగలదని గట్టిగఁ జెప్పుము-పొమ్ము.

[9వ అనుబంధము]

[ఇరువురు చెరియొక వంకకు నిష్క్రమింతురు.)

4వ రంగము.

(రాచకొండ వీధి)

[మల్లినాథ ఖడ్గనారాయణులు ప్రవేశము]

ఖడ్గ—మిత్రమా! మల్లినాథా!

చ. పిలిచినవాఁడు నాకుఁ దగు పీఠమునైన నొసంగలేదు. నా
వలుకలనైన పూర్ణముగఁ బల్కఁగనీయఁగలేదు; ముగ్ధుఁడై
యలసభలోనఁ దెల్పఁదగునంచును నాయనపోతనాయుఁడీ
చెలువున నన్ బరాభవముఁ జేసెఁగదా పిలిపించి మిత్రమా!

[నీల ప్రవేశించి ప్రక్కగా నిలుచును]

మల్లి—మిత్రమా! ఖడ్గనారాయణా! ఇందులకు సందేహమేమి? రెడ్లకును, వెలమవారికిని, తొలుతనుండియు—నన్యోన్య మహావైరానలంబు రగులుకొనుచుండిన వృత్తాంత మెవ్వరెఱుంగనిది అందును, యుక్తాయుక్త విచారణలేని భూపాలుఁడు గావున నట్లు వచించియుండును. వినుము సభాదిన విశేషములంగూడ చూచితివిగాక! అనబోవుమి రమ్ములడుగనేల?

ఖడ్గ—మల్లినాథా! నేడు నాకు దుర్నిమిత్తములు పెక్కులు గల్గుచున్నవి. కార్యము శుభముగాఁ బరిణమించునని తోఁచదు.

మల్లి—అట్లయిన దానిఫలితమును, త్వరలో ననపోతనాయఁ డనుభవించును—మనకు విచారమేల!

ఖడ్గ—నాకొక్క విచారము మాత్రము గలదు—వినుమంటివా

గీ. తండ్రి కెఱిఁగింపకుండ స్వతంత్రబుద్ధి
రాయబారంబు మనమిట్లు నేయుచుంట
కార్యవైఫల్యములకును, కదనములకు
కారణంబగునని పల్కఁగలఁడు తండ్రి

మల్లి—అయినను, మనమీ కార్యమును, రాజక్షేమమునకుఁ గోరకదా యొనరించుచుంటిమి.

ఖడ్గ—మల్లినాథా! ఆ ప్రక్కనొక బాలికామణి నిలువఁబడియున్నది చూడుము.

మల్లి—ఈమె యెవ్వతో తెలిసికొందము.

ఖడ్గ—అబలా! నీ వెవ్వతెవు?

నీల—నాతో మీకేమి యవసరమున్నది?

ఖడ్గ—అవసరమేమియును లేదు; కాని

ఆ. రాజతనయభాతి రాజిల్లు నీ వద
నాంబుజంబు; దాసినగుచు నిట్లు
కష్టపడుట కేమి కారణం బమ్మరో
భ్రాతరీతి నాకుఁ బలుకు మమ్మ.

నీల—అయ్యా! తమ రెవ్వరో నే నెఱుఁగకపోయినను కేవల దయాపూరితములగు మీ పలుకులు నా దుఃఖము నుపశమింపఁజేసినవి. కాని, నాదీనచరిత్రము మీ కెఱిఁగించి, మీ మృదు మానసములఁ గష్టపెట్టుట కిష్టము లేకున్నది.

ఖడ్గ—సోదరీ! నీ వట్లనఁగూడదు. నీ చరిత్రమును నాకెఱింగించి నీ విక్కడనుండి తప్పించుకొనుటకు నాచే నొంతసేవ చేయించుకొమ్ము. అంతదనుక నాకు సంతృప్తి గలుగదు.

నీల—అయ్యా! అట్లయిన వినుడు.

సీ. పదములంబెట్టి చాళుక్యరాజ వం
  శమునఁబుట్టిన వీరజాతవయ్యా
పూజితంబైన యాభువన పర్వతదుర్గ
  సార్వభౌముండు నాజనకుఁడయ్యా!
ఖలుఁడనపోతని ఖడ్గధారకు నాదు
  జనకుండు సోదరుల్ సమసిరయ్యా
బలవంతముగ జల్లపల్లి యుద్ధంబున
  పరులు నన్ దాసిగా పట్టిరయ్యా
గీ. దీనురాలనై యేవంక దిక్కులేక
కలిదోలంగిన నామనఃకమల మిప్పుడు
తావక దయారసమున మోదమునఁబొండె
ధీరవర! మీఋణంబునుఁ దీర్చుటెట్లు

[10వ అనుబంధము]

ఖడ్గ—హరిహరీ! ఎంతకష్ట మెంతకష్టము! సోదరీ! నీపేరేమి?

నీల—అయ్యా! నన్ను నీలయని పిలుతురు. ప్రతి సాయంకాలమున తిప్పరాజుగారి స్త్రీలనిమిత్తమై పూవులఁగోసి యిచ్చుచుండవలయునని నాకు దేవిగారి యానతి. కావున నే నిప్పుడు మంత్రిగారియింటి కరుగుచున్నాను.

ఖడ్గ—అబలా! నీవింత విపద్దశయందుండగా నేను నీకేమి యుపకారము చేయఁగలనో తోఁచుటలేదు. నీకుపకృతిగల్గు కార్యమేదేని యొనరింపుమని నీవే విధించినచో నట్లొనరింప సర్వదా సంసిద్ధుడను.

నీల—ఆర్యా! నావిపద్దశను తొలఁగింప మానవమాత్రులకు సాధ్యముకాదు. సర్వేశ్వరుఁడే కటాక్షించి నాకీచెఱను తప్పించినయెడల వివాహముమాని కాశీక్షేత్రంబున జపముచేసికొనుచుఁ గాలముపుచ్చుచున్నాను.

[11వ అనుబంధము]

ఖడ్గ—సోదరీ! దుఃఖభరంబు సందకుము. నీవిచార మచిరకాలంబున శాంతమందఁగలదు, నీవు సౌఖ్యస్థితియందు మెలఁగుచుందువుగాక!

[12వ అనుబంధము]

(అందఱు నిష్క్రమింతురు)

ధరణికోట

ద్వితీయాంకము

1వ రంగము.

(అనపోతనాయని దర్బారు)

(మంత్రిసామంతులు, ఖడ్గ. మల్లి, వీణా, కొండా మొదలగువారితో అనపోతనాయఁడు)

అందఱు—[13వ అనుబంధము]

అందఱు—(కరవాలములను దగ్గఱఁగాఁజేర్చి మరల నోరలోనుంచి) జయ్! అనపోతరాజ దేవేంద్రునకు జయ్!

అన—సభ్యులారా! మిమ్మందఱను నేటి మధ్యాహ్నమున నీసభామందిరమునకు రప్పించుటకు—రెండు ప్రబలకారణములు గలవు. గాఁబోవు పూర్ణిమాదివసంబున, మనకందఱకును గౌరవనీయులును, మాతండ్రిగారును, కీర్తిశేషులును నగు సింగభూపతి మహారాజుగారి జన్మదిన మహోత్సవమునుఁ గావించుటకు మనమందర మీవఱకే నిశ్చయించుకొంటిమి.

సీ. బీదసాదల ఘోష వినరాదు; కనరాదు
కవులు సంతృప్తినిఁ గాంచవలయు
పౌర జానపదులు పర్వంబుగా నెంచి
యారాచకొండకుఁ జేరవలయు
ఉద్యోగులెల్ల సముత్సాహభరితులై
పర్వంబునకుఁ దోడు పడఁగవలయు
పురమెల్ల సౌందర్య పూరితంబగునట్లు
శ్రీకరంబుగ, గను సేయవలయు
గీ. ఖలవిరోధమ్ముఁగి ప్రతిష్ఠాగ రాజమం
దిరము నెల్లమెడలఁ దిద్దుఁగవచ్చు
ఉత్సవంబటంచు నూరూరఁ జాటించి
ప్రజలకెల్లఁ దెలియఁబరుపవలయు.

ఈవిషయంబుల నెఱిఁగించుట నేటిదర్బారునకుఁగల కారణములలో-మొదటిది.

అందఱు—జయ్—అనపోతరాజ దేవేంద్రునకు జయ్.

అన—ఇంక రెండవ కారణము... తెలియజేసెదను. కొండవీటి వేమారెడ్డి వద్దనుండి, యేదో సందేశముంగొని... యిరువురు రాయబారులు వచ్చినారంట! వారు ప్రస్తుతము—మన దర్బారునందే యున్నారు... వారు తెచ్చిన సందేశమును విని పిదపం గర్తవ్యాంశ మూహింపవచ్చును

ఖడ్గ—(లేచి) సభాధ్యక్షా! బహుళ హయగజేంద్ర స్యంద సేనాసహస్ర హతకటక రాష్ట్రాధిప విద్విష్టసంపద్గ్రహణ పరమదనోద్యదుగ్ర ధాటీభట శ్రీమహిత జయ విజృంభుండును—అర్థిపత్రికర్థ దానసీత అపరిమిత భూదానపరశురామ అనేక నగరోపకంఠ ప్రతిపాదిత బహువిధారామ పాండ్యరాడ్గజసింహాద్యనేక బిరుదాంకితుండును నగు నవవేమకొండవీటి ధాత్రీమండలాఖండలుండు మాచే బంపిన రాచకీయ సందేశమును విన్నవించుచున్నాము.

కొండా—ఓయీ! మాదర్బారునందు మాశత్రురాజుల బిరుదావళులు నీవుగ్గడింపక, తెచ్చిన సందేశమును మాత్రమే చెప్పవలయును.

ఖడ్గ—అలాగునవా! వేమభూపాలుని ప్రసిద్ధ బిరుదావళి నిచ్చట నుగ్గడింపవంతమాత్రమున నాతని కేమియు లోటుగలుగదు. మార్తాండుం డుద్దండతేజశ్శాలి యని యొకరేల స్తుతింపవలెను!—కావున నింక నా సందేశము మాత్రమే వినుండు.

కొండా—అధిక ప్రసంగము చేయక సాగా చెప్పు

ఖడ్గ...ఓ మహారాజా!

ఆ. కొండవీడు రాచకొండ దుర్గములకు
కలుగు పూర్వవైర కాంక్షమాని
యుభయ రాజ్యములకు ను తమ లాభంబుం
గలుగ జేయుదారి గాంచుడయ్య

అన—ఏమేమీ! అదిమాకు సరిగా బోధపడలేదు—మరియొకసారి చెప్పుము.

ఖడ్గ—ఇదిగో—చెప్పుచున్నాండను. నేటినుండియు రాచకొండ—కొండవీడులు స్నేహభావమున నుండవలయునని మాప్రభువు కోరిక.

అన—ఎందుచేత? ఈస్నేహము మీ మేలుకొరకా? మా మేలుకొరకా?

ఖడ్గ—ఉభయుల మేలుకొరకు. అందు ముఖ్యముగ ఆంధ్రదేశము మేలుకొరకు.

ఉ. కాకతిరాజ్య మంత్యదశం గాంచిననాంట నుండి నద్యశః
ప్రాకటమైన యాంధ్రరమ భాసిలుచున్నది రామరామపై
బ్రాకిను కంకణంబువలె; భామినిరాజ్యము గర్భశూలమై
పీక దలిర్చువేళ తగవే! మనలోన వివాదమూనుటల్.

చ. సదమలమైన యాంధ్రవిలసద్గణీరుహామంత మందంగా
చెదపురుగైన మ్లేచ్ఛుల యశేషరమావిభవం బసాధ్యమై

చేతగాదేని యిపుడె నిశ్చింతఁబూని
వీరభద్రుపైని దురాశవీడరమ్మ!

అన్న—అమ్మా! ఇప్పుడు నీవిట్లు దుఃఖింపక శౌర్యమునేని దానవుగమ్మ ధీరుఁడగు ఖడ్గనారాయణుఁడే వచ్చెదును, కష్టములకై—మనోధైర్యము చెడి ప్రాణత్యాగము చేయఁదలఁచువాఁడుగాడు ఐనను—నేనొకయంత్రము లోపల నెట్లో కాని గృహమునకేగి, పరిస్థితులనెల్ల ధైర్యము గలిగించెదను. నీవు నొకలేఖ వ్రాసియిమ్ము దానిఁగొనిపోయి యాతనికిచ్చెదను.

వీర—చెలీ! అన్నపూర్ణా! నాకింతకన్న నేమికావలయును. అట్లే వ్రాసియిచ్చెదను యిప్పుడే యారంభింతును.

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

3వ రంగము.

రాచకొండ వీధిలో—

(వెంకన్న—అన్నపూర్ణ చెరియొకవైపునుండి ప్రవేశము)

వెంక—ఓహో! అన్నపూర్ణా!—నేనెంత యదృష్టవంతుఁడనే! ఇంతకుముందు నామనస్సులో నిన్నుగూర్చియే—యాలోచించుచున్నానుసుమా నిజముగా నేను సంకల్పసిద్ధుఁడను—

అన్న—తాతా! నీవు సంకల్పసిద్ధుఁడవు శ్మశానసిద్ధుఁడవు—

వెంక—అదిగో! నన్ను తాతా, యని పిలువవలదని నీకెన్నిసారులు చెప్పినాను. నా గ్రహచారము కాలా—పట్టుకొని యుంటకను, నాకు నలువదియేండ్లు నిండలేదు. అప్పుడే తాతనైపోయినానా? నాదంతములు పోలేదు. ఎంత పటుత్వముతో నున్నవో—నాకండలు చూడుము ఎట్లు తిరిగి యున్నవో—

అన్న—తాతా! వానిమాటకేమిగాని, నీతలవెండ్రుకలకు—తారుపూసితివా యేమి? మొన్నటికన్నను—నేడు నల్లగానున్నవి

వెంక—అన్నపూర్ణా! తెల్లవెంట్రుకలు మొలిచిన గిట్టని ముండకొడుకులందరును నన్నిట్లే వేళాకోళము చేయుచుందురు నీవుగూడ వారిలోఁ జేరితివా? ఏదీ! నీ ముద్దుమొగమొకసారి, పైకెత్తు—నాశరీరమును చక్కగాఁ జూడుము. నేనెంత యందగాఁడనో నీకే తెలిసికోఁగలవు.

(17 వ అనుబంధము)

అన్న—నీయందము కానవచ్చుచున్నది. నీ బ్రతుకునకుఁ జక్కఁదనమొకటే కొఱంత వలెనుగా?

వెంక—అయ్యో! అట్లనియెదవేల? నీవంటిసుందరి నాకు భార్యగా నుండ, నాకుఁగాక మరెవ్వరికి చక్కఁదనము?

అన్న — ఛీ! నోరుమూయ్యి — ఆ ప్రేలాపన కట్టిపెట్టవలయునని నీకెన్నిమారులు చెప్పితిని.

(18 వ అనుబంధము)

వెంక — ఔను నేనేమి చేయగలను? నీవు సమ్మతించకున్న — బలవంతముగానైన - నెత్తుకొని పోయెదను గాని, యీవిషయములో నీవెంత చెప్పినను, నేను వినను.

అన్న — ఛీ! మూర్ఖుడా! నీకు సన్నిపాతము మంచివచ్చినది గాని, నీనోరు మూతబడదు

వెంక — నాకు సన్నిపాతము, మంచినప్పుడు నీకేమనాటి? నీవెట్లు బ్రదుకగలవు? అన్నపూర్ణా! మా నుగుణాలో గుర్రులాట లెందుకు? స్పష్టముగా వినుము. నీమానసికమును మార్చున్నది — రాత్రి భోజనమైన తరువాత, నీయింటికివచ్చి బోధన చేసెదను. అప్పుడు నీవు............

అన్న — నీవరుపునకు దోడు మాయింటికిగూడ రావలెనా? అట్టిపని యెప్పుడును చేయకు. కళ్ళు పీకుకొనగలను.

వెంక — ఆహా! అన్నపూర్ణా! నీవట్లు చేసినయెడల నిజముగా నాకు మహోపకారము సల్పినదాన వగుదువు. కాళ్ళు విఱిగి నేను నీయింటనే పడియున్నప్పుడు — నీవే వచ్చెత్తుకొని, మంచముపై దబ్బుండబెట్టుటకు సంభవించును గదా! ఆహాహా! అప్పుడు నేనెంత యదృష్టవంతుడనగుదును! — అట్టిభాగ్యమే — నీవు నాకు కల్పించిన యెడల — నేను తప్పక నేటిరాత్రి — నీయింటికి వచ్చెదను. నీవు మాత్రి వెంక చేపాటికర్రతో గుమ్మమువద్ద సిద్ధముగా నుండుము.

అన్న — ఓరి సిగ్గుమాలిన శిఖండీ! నీకు వచ్చిన యీ దెవ్వరికి వచ్చినదిరా ఛీ! నడు వీధిలో నవ్వులాటలా — నడు — నడు —

(19 వ అనుబంధము)

(ఇద్దరును — నిష్క్రమింతురు)

9 వ రంగము

[రాచకొండలోని చెఱసాల]

ఖడ్గ — (20 వ అనుబంధము)

వెంక — ఘారాహుషార్! ఘారాహుషార్!!

అన్న — (ప్రవే. (లోనలో) అల్లదే నకుమారుండగు ఖడ్గనారాయణుడు కారాగృహవాసంబున [illegible] మయిన మనము మండలముతో దుఃఖించుచున్నవాడు. నేనీ మద్యము నిచ్చి కారాగృహరక్షకుని కొసంగి మత్తునిం జేసి, వీరభద్ర యుత్తరము నీ ఖడ్గనారాయణున కొసంగెదగాక! —

వెంక — నహ్వా! నహ్వా! రామచిలుకా! బంగారుమొలక — నన్ను పెండ్లాడదాని కొన్నాళ్ళు గా-రా-మోహినీ-రా-నాకో ముద్దిచ్చి వెళ్లు.

ఖడ్గ—ఓరీ! తులువా! ఏమిరా ప్రతాపప్రదర్శనము చేయఁజూచుచున్నావు! రమ్ము— మన యుద్ధకౌశలము నేడె తెలియఁగలదు

(కత్తిలాగును)

కొండా—దుష్టా! వంటయింటఁజొచ్చిన కుందేలు వలెనెందుబోయెదవు? నీ పీచ మడంతును రమ్ము—

మల్లి—(కత్తిలాగి) ఓరీ! మందమును మాని—మొఱుగుచున్న కుక్కవలె మొఱిఁగిన నేమి లాభము? కులద్రోహివై—ప్రఖ్యాతమగు రెడ్డికులంబునఁ బుట్టియు—పట్టెడు పొట్టకోసరము— రాచవారి వాకిళ్లయందు పడిన నీ నాశనమునకు ఖడ్గనారాయణుఁడు కావలయునా? రమ్ము నాకరవాలాగ్నియందు శలభంబవై మాడి పోయెదవు.

(14 వ అనుబంధము)

వీరా—రాజేంద్రా! ఏమి యీ కల్లోలము? రాయబారంబు సలుపవచ్చిన దూతపై కలహించుట మనకు నీతి గాదు

అన—కొండారెడ్డీ! శాంతింపుము. వీరి రాయబార మింక చాలును. వీరినిప్పుడే పురము వెడలింపుము.

కొండా—మహారాజా! నాదొక మనవిగలదు. ఈ దుర్మార్గుఁడు మన రాజకీయ రహస్యములను—మన యుద్ధ ప్రయత్నములను—గూఢముగ గనుఁగొనుటకై—యీ రాయబారమును మిషచే మన పట్టణముఁ బ్రవేశించెను. ఈ నాలుగైదు దినములనుండియు నితఁడు పట్టణమునందంతటను సంచరించుచు—నేమేమో సంగతులు కనుఁగొనుచునే యుండెను. పాలిస్థలమునందును, ఈ మూర్ఖుఁడు దేవరవారినిఁ గూర్చి ప్రసంగించుచు; తమ రక్తయోజకులనియుఁ, యుక్తాయుక్త విచక్షణ శూన్యులనియుఁ, సింహాసనమున కనర్హులనియుఁ దమ ప్రభువే విక్రమశాలి యోగ్యుఁడనియుఁ, నోటికివచ్చినట్లెల్ల మాటలాడుచున్నాఁడు. ఈ రాయబారులు మాయింట నేబసచేసియున్నందున, నిన్నటిరాత్రి రెండుజాములకు, మేడపైనున్న గదిలో—నిద్రలేకుండ కూర్చుండి వీరు మాటాడుకొనిన మాటలను నేను రహస్యముగ వింటిని. అప్పుడు నాగుండెలు పగిలిపోయినవి. వీరు సామాన్య రాయబారులు కారు. పట్టపగలే—బహిరంగముగ కన్నముఁ ద్రవ్వఁగల గజదొంగలు. వీరిని సామాన్యముగ విడిచిపెట్టరాదు.

మల్లి—(కత్తిదూసి) ఓరోరి అసత్యవాదీ! నిత్యపాతకవర్తీ ఏమనుచుంటివిరా!

మ. తులువా! యేమనిపల్కితీవు? దురితాత్మా! వేనవేలింక నీ
బలగంబుల్గలరంచు నుత్తిలి, యసంభావ్యంబులిట్లాడెదే!
ఖలుఁడా! నీ శిరమిప్పుడే తఱిగి రక్తస్నానముం జేతు నీ
స్థలమే ప్రేతతలంబు గావలయు; వంశద్రోహి! వ పాత్ముఁడా!

ఖడ్గ—(పట్టుకొని) మిత్రమా! తొందరపడకుము,

అన—కొండారెడ్డీ! నీ స్వామిభక్తికి సంతసించితిమి. ఇంక మా రాణిని మల్లినాథుని పురమునుండి వెడలఁగొట్టి ఖడ్గనారాయణుని పట్టి బంధింపుము.

ఖడ్గ—గురువులారా! మమ్ము బంధింప మీతరమగునటరా! రండు—మిమ్ములందఱను మేమిరువురమే భూతబలి యిచ్చెదము! (అందఱును యుద్ధము చేయుదురు. ఖడ్గనారాయణుని పలువురు బంధింతురు. తెర వ్రాలును.)

2 వ రంగము—వీరారెడ్డియిల్లు.

వీర—(15 వ అనుబంధము.)

అన్న—అమ్మా! వీరభద్రా! ఊరడిల్లుము.

వీర—అన్నపూర్ణా! నామనోరథమును, నాశరీరమును, నాయౌవనమును నే నమ్మహనీయునకు ధారపోసితిని. ఎన్నికష్టములు సంభవించినను నాకాతఁడే హృదయప్రియుఁడు. అతఁడే నాదైవము. లోకమంతయు నాకాతనితోడనే యున్నది. ఆమంగళాకారుని చరణకైంకర్యము నాకు లభింపనినాఁడు, నే నీ తుచ్ఛలోకమునుండి తప్పక విముక్తి చెందెదను.

అన్న—అమ్మా! నీవు మహాపతివ్రతవు. నీవంటి సాధ్వీమణికి, సర్వేశ్వరుఁడట్టి ఘోరవిపత్తుఁగల్గింపఁడు. ఆపత్సమయమున, ధైర్యము వహించుటయే కార్యమునకు శుభసూచకము. విషాదనమ్రవై — నిరంతరమునిట్లు — దుఃఖించుచున్నయెడల కార్యసాధనోపాయమును, మనకెఱిఁగించువారెవ్వరున్నారు? నీవింక ధైర్యము వహించునెడల నేనొకమార్గమాలోచించి వానిని బంధవిముక్తునొనర్చుటకు ప్రయత్నింపవచ్చును.

(16 అనుబంధము.)

వీర—చెలీ! దాఁపనేల?

సీ. నాజీవమగు ఖడ్గనారాయణునిన్వజీవ
నములతో నాఁకఁ గన్పగుపరమ్మ!
ఘోరమౌ—నీవిపత్కారణంబున ప్రాణ
ములను వీడునో యేమొ తెలుపరమ్మ!
అసఘాత్మ! నీదాసియగు వీరభద్ర నీ
పైబెంగఁగొనెనంచు బలుకరమ్మ!
మహినీవిముక్తికి మార్గంబుగలదేని,
జీవమిచ్చెదనంచుఁ జెప్పరమ్మ

గీ. కాంతునిహుమలుతీరు మార్గంబు వెదకి
తెరవు నీకిదియంచు బోధింపరమ్మ!

పొదలుట సంఘవైరములు పూర్ణగనందుట నేతగాదె! దు
ర్మదమున రెడ్డి క్షత్రియులు మత్సరముం గొని పోరనొప్పునే?

చ. మనము సహానుభూతిం గొని మత్సరముం దిగద్రోసి మైత్రిచే
ననయము క్షీరనీరముల యట్లు చెలంగుదు మేని ధాత్రిపై
మనలను దేరచూడఁ దరమా! యనపోతనరాధిప! యికా
ధనమునఁ బాగు నాంధ్రవసుధాస్థలి లేమిని గాఁ దఁజేతువే?

అన — ఓయీ! ఎందులకీగొడవ! నీవింకఁ బ్రయాసపడనక్కఱలేదు. మీ ప్రభువు పలికిన శ్రీరంగనీతులలోని సారాంశము మేము — పూర్తిగా గ్రహించితిమి. కొండవీటిరాజులు మకు సామంతులగువఱకు — వారికిని, మాకును — మైత్రి పొసంగుట కలలోనివార్త — తనరాజ్యమునకు మా వలన శత్రుభయము లేకుండ చేసికొన దలచుననియెంచి యాతఁడీ కుయుక్తిని పన్నినట్లు తోఁచుచున్నది. కాని వేమారెడ్డి మాకు సామంతు డగువరకు — మా యుద్ధప్రయత్నమును మేము మానము. మాయెడలఁ దనకంత భయముండి, మా స్నేహము నే కోరినయెడల వెంటనే యతఁడు, మా సామంతుఁడగుట యుక్తమైన మార్గము. ఇట్లని మీ ప్రభువుతోఁ జెప్పుము. ఇదియే మీ సందేశమునకుఁ బ్రత్యుత్తరము.

ఖడ్గ — అయ్యా! వేమభూపాలుని సందేశమును, మీరిట్లు — వ్యతిరేకముగ, భావింతురని మేమనుకొనలేదు. మీరనుకొనునట్లే కాక త్రినేత్రునివలననైనను, మా రాజ్యమునకు శత్రుభయములేదు. సంగ్రామధనంజయుండగు, వేమభూమీశ్వరుఁ డొకనికి సామంతుఁ డగుననుమాట కలలోనివార్త.

ఉ. అడ్డమువచ్చినంతఁ ద్రిపురాంతకుఁడైన నెదిర్చి, యాజిఁగా
లిడ్డ యరాతివీరుల జయింపఁగ వీసరపోవ నౌనె? యీ
రెడ్డికులంపుబిడ్డఁడు ధరించిన ఖడ్గము; లేసిపోని యీ
యడ్డఁపు మాటలేటికనఘా యనపోత నృపాలచంద్రమా!

ఉ. కోటికిమున్నుగా ధరణికోట రణంబున పాండ్యరాడ్బలం
బోటమినందివెన్నిడఁగ నెట్టాక పారదె? మీరెఱుంగరే
మాట లికేల? మీ తలఁపు మానుఁడు రెడ్డికులంపువైరమే
నాటికినైన మీ పగ రణంపఁగఁ గాఁగ నౌ నిజంబుగన్.

అన. — ఓయీ! నోటికివచ్చినట్లు మాటాడకుము. యుద్ధప్రియంబన్న నెట్టిదో యెఱుంగని పాండ్యరాజు దళంబుల గెల్చుట యొక పరాక్రమముకాదు. క్రిందటి ధరణికోట యుద్ధమున-మీ పరాక్రమము సహింపలేక మేము తిరిగిపోలేదు. ఆ యవమానమే మిమ్ముల బాధించుచున్నదికాబోలు! ఇదిగో కొలదికాలములోననే

మేము మరల వచ్చుచున్నాము. ఈసారి మీ ధరణికోటను మీరు కాపాడు
కొన్న జాలను- ఎందులకీ వట్టిడంబములు.

గీ. భయముచే మిమ్ముఁగని నాఁతపాఁపోవ
పాండ్యరాజులుగా మఱి భ్రమసినావొ
ప్రబల చాళుక్య రక్తతర్పణము లొసఁగు
క్షత్రియులు సుమ్ము వీర సుప్రసవ గాథ్య.

ఖడ్గ— ఔనౌను. రాచవారు పాండ్యరాజవీరు లెట్టుగుదురు?— పాండ్యరాజులు— ఆంధ్రదేశ చక్రవర్తియగు కాకతిప్రతాపరుద్రదేవ సార్వభౌమునిఁగూడ సంగ్రామరంగంబున నెదిరించిన వీరాగ్రేసరు— రాచవారన్ననో యుద్ధకళనుం బన్నెట్టిదో యెఱుంగని పసిబాలురగు చాళుక్యరాజకుమారులను ఖండించిన ప్రతాపవంతులు— అందుచే వీరు............

అన— ఓకోరిమూఢా! వాచాటా! శాంతించిన కొలఁదియు నీ దుష్ప్రసంగము హెచ్చుచు చున్నదే! ఇష్టానుసారి ప్రాణములను దక్కించుకొనిపోవు యోగ్యత నీకు లేనట్లున్నది. నీరెడ్డి పౌరుషమంతయు నిప్పుడే చూపకుము.

ఖడ్గ— రాజా! రెడ్డిపౌరుషమును నీవును పరిహసింపవలెనా? రెడ్డివారు రాచవారి కన్నఁగుంటఁదీసిపోదురుమా! యిటు వినుము.

సీ. వినత దుర్మదరాజ దమన ప్రవీణ భా
వితశూరు లీకొండవీటి రెడ్లు
ప్రబలక్షత్రియమత్త భద్ర మాతంగవి
పాటసింహులు కొండవీటి రెడ్లు
సామ్రాజ్య విస్ఫార చంచత్క్రియారంభ
విద్వేషులీ కొండవీటి రెడ్లు
నిర్వక్రవిక్రమ ఖర్వచమూనవ
నీతధీరు లీకొండవీటి రెడ్లు
గీ. పాండ్యరాజులవలె నోడి పారుటకును
మెతుకు దుర్గాధిపతివోలె హతముగుటకు
పిఱికివారలుగారు మీ పీచమణఁప
వెడలనున్నారిదే కొండవీటి రెడ్లు

కొండా— (కత్తిదూసి) ఓరీ! అతిక్రాంతమర్యాదా! నాసముక్షమునకే మా రాజేంద్రుని దూషించుచు మా నాశనమును సంకల్పించుచుంటివటరా! తులువా! చూడుము నిన్నేమిచేసెదనో—

అన్న—(21 అనుబంధము) (సారాయినిచ్చును)
వెంక—(త్రాగి పడిపోవును)
అన్న—ఇదే మంచిసమయము. (తాళముతీసి) శ్రీఖడ్గనారాయణునకు జయమగుఁగాక!
ఖడ్గ—అన్నపూర్ణా! ఇదేమి సాహసము! ఇట కూర్చుండుము.
అన్న—ఆర్య! సుకుమారులగు తమరిట్టి దుర్గంధపూరిత ప్రదేశములు వాసముచేయుటకే సాహసించి నప్పుడు—నా యీ సాహస మొకలెక్కయా?
ఖడ్గ—అన్నపూర్ణా! నా కష్టములకేమి? మా చెలి వీరభద్రి క్షేమముగ నున్నదా?
అన్న—ఆమె క్షేమము నామెచే వ్రాయఁబడిన, యీ లేఖయే మీకెఱిగింపఁగలదు
ఖడ్గ—అన్నపూర్ణా! వీరభద్రి నా కుత్తరము వ్రాసినదా? ఏది ఏ?
అన్న—(ఇచ్చును)
ఖడ్గ—(విప్పి చదువుచున్నాఁడు)
"ప్రాణేశ్వరా!

ఉ. తిండికి నాళపుట్టదు; గతించెను నిద్దుర; దప్పి లేదు; నా
గుండె పఠాలుమంచునుఁ బగుల్గొని పోవుచునుండె నక్కటా
పండిన పొట్లవండువలెఁ బ్రాణమిటుల్ క్షణభంగురంబు; గా
నుండె-భవద్వియోగమున నో హృదయేశ్వర! యేమిచేయుదున్.

సీ. కొండవీటికి గాచకొండ కీ శత్రుత్వ
మేకారణము లేక యేలఁగలిగె?
ఆరాజు నిను రాయబారిగా నియమించి
యీ లీల రిపుసీమ కేల పంపె?
మాతండ్రి నీకు సన్మానంబుఁ గావించి
నీకేల మా యింట నెలవొసంగె
అక్కటా! నినుఁ జూసినంతనే, నాయంత
రాత్మ నీయందేటి కైక్యమయ్యె
దిక్కుమాలిన దైవమా తెలుఁగు నిన్నుఁ
గారలో నేల చేర్చె నిష్కరుణమతిని
ప్రాణనాయక! నీ పదాబ్జములఁ గొలిచి
నిన్నుఁ దలపోసి ప్రాణముల్ నిలుపఁజాల—

శా. కొండారెడ్డి కళాన బల్మినసువుల్ గోల్పోవ సంసిద్ధనై
యుండగా నిన్నని మోహబద్ధనయి నే నూరంత పేరాశతో

పాడేన మత్ప్రతాపుఁ డనుచు మదిలో భావించితి న్నాని; ఇ
ట్లాడేన మాప్రతాపు డ్యయుం జెఱుఁగ లేదోయీ మనోవల్లభా!

మ. తనుఁ జేపట్టకయున్న నాప్రియ కబద్ధంబంచు స్పష్టంబుగా
ననె నాయూహ్యము; నిన్ను గూడ చెఱలో నంతంబు నొందింపఁగా
గనుచున్నాఁడు; విపత్సముద్రమున, మున్గంగా దటప్పించె; నే
మనుదానన్ - మనకేమి సాధనము నాథా! నీవె భావింపవే!

ఉ. ఆపదలందు ధైర్యము, మహాత్ముల లక్షణ మంచు చేతనే
పాపపు సాహస మ్మునకుఁ బాల్పడఁబోక, భవద్భుజా బల
ప్రాపకమైన ధీరకృపాణము ప్రాణముగా ధరింపుమా
పైపని చూచుకొందము; కృపామయుఁ డీశ్వరుఁ డుండునే కదా!

ఉ. వడ్డికి వడ్డిఁ గట్టి తమవైరులపైఁ బగఁ దీర్చుకొంటయే
దొడ్డతనంబుగా దలఁచి, దోర్బలలీలల వేఁడ్రపోడ్డ పైఁ
బడ్డ, నెదిర్చి - నిల్వఁగల బాహు బలాఢ్యులు రెడ్డిరాజులా
రెడ్డి కొలంపు బిడ్డఁడవు, ధరించిన శస్త్రము రిత్తపోవునే?

క. చండాఖడ్గశరాసిని,
చండాలుఁడ ఖర్వగర్వసంపన్నుండా
కొండారెడ్డిని గ్రక్కున
ఖండింపుము; జాగులేక, కంటంబడినన్.

శా. కారాగార విముక్తుఁ జేసి నినునే కష్టంబు లేకుండ మీ
యూరం జేర్పఁగఁ బెక్కుమార్గములనే నూహించుచున్నాను; నీ
వైరుల్ నవ్వఁగ నాత్మహత్య కెపుడుం బాల్గాకుమీ; యోపలన్
కారుణ్యాలయుఁ డీశ్వరుండె మనలం గాపాడు; ప్రాణేశ్వరా!

ఇట్లు — నీ చరణసేవకురాలు

వీరభద్ర"

అన్న — దేవా! మా చెలి సంతాపాతిశయము నీలేఖయే మీకు విశదము చేయఁగలదు.

ఖడ్గ — (వీరభద్రనుద్దేశించి) వీరభద్రా! నిన్ను వీక్షించినదాది, నీ యనన్యసామాన్య రూపలావణ్యాతిశయమునకే — యుప్పొంగుచుంటిని గాని, ఇంత పరిభావంతు

4

రాలవని, నేనెఱుంగనుసుమా! కార్యాలోచనమునందును, సూక్ష్మగ్రహణశక్తి యందును, నీవప్రతిమ ప్రజ్ఞావతివని నీవు వ్రాసిన యీయుత్తరము వేనోళ్ళఁ జాటుచున్నది. మనోహారిణీ! ఏమందువు?

“.........విజత్వముదిరుచు,మున్నంగాఁడటసించె నేమను గానన్ మనకేమి సాధనమో— నాథా నీవె బోధింపవె” అనియా? సుందరీ! ఏమి సాధనమున్నది? దైవమే మనకిఁక సాధనము. ఆశ్రితజన వత్సలుండగు, సర్వేశ్వరుఁడు నిరపరాధుల దండింపఁడు. నీచులచే దండింపఁబడనీయఁడు. అందుచేఁ బరమేశ్వర చరణస్మరణమే మనకిప్పుడు శరణము.

> “కొండారెడ్డిని గ్రక్కున
> ఖండింపుము; జంకులేక కంటంబడినన్.’’

తలోదరీ! ఖడ్గనారాయణుఁ డిప్పుడు ఖడ్గహీనుఁడై యున్నాఁడు. కానిచో— చండాలుఁడగు కొండారెడ్డి యింతకాలము ప్రాణముఁతో నుండునా? అధీర చిత్తుఁడు ప్రాణభయముచే— నాకరవాలము నూడఁబెఱికి, నిరాయుధుఁ జేయుటచేతనే వాఁడు చిరాయువై యున్నవాఁడు.

> “......వైరుల్ నవ్వఁగ నాత్మహత్య కెపుడున్
> బాల్గొకుమీలోపలన్
> కారుణ్యాలయుఁ డీశ్వరుండె మనలన్
> గాపాడు, ప్రాణేశ్వరా !’’

సుందరీ! నీవు నాకపరిచితవగుటచే నాసంగతి నొక్కింతయు నెఱుంగక యిట్లు వ్రాసితివి. ఐననేమి? ఇమ్మందభాగ్యునియెడ నీకుద్భవించిన మోహాతిశయమే నీచే నిట్లువ్రాయించినది. కాని పౌరుషప్రధానులగు రెడ్డివీరుల నిర్వక్ర విక్రమాతిశయములు నీ వెఱుంగనివికావు. ఇప్పుడేకాదు దివాకర నిశాకర తారకా గణములున్నంతవరకు— రెడ్డివీరులకుఁ బుట్టిన ముద్దుబిడ్డఁడు ముక్కున నూపిరి యుండుదనుక— సంగ్రామరంగంబున నెట్టి శాత్రవుడైన నెదిరించి నిల్చును గాని పిఱికిపందవలె నాత్మహత్యకుఁ బాల్పడునా? ఇంకఁ గొండారెడ్డిగాని— వానిప్రభువగు ననపోతనాయఁడు గాని నన్నేమి చేయఁగలరు? ఇట్లెంతకాల మీచెఱలో నుంచెదరు? ఆనీచులు కేవలము పౌరుషహీనులగుటచేతనే బహిరంగముగ రణరంగమున నన్నెదిరింపలేక— నిరాయుధు నొనర్చి యిట్లు బంధించినారు. కావుననే వలలోఁజిక్కి— మహోగ్రహసముదగ్రమగు నీరెడ్డిసింగము తన్నుఁ జుట్టిచరించు శత్రుమదవేదండంబులఁ గన్నాఱఁ గాంచియు నూరకుండ వలసి వచ్చెను.

అన్న—ఆర్యా! ఉత్తరమంతయు సావకాశముగఁ బరిశీలించినారా? మీరేవిషయమును గుర్చి యింత దీర్ఘముగా నాలోచించుచున్నారు.

ఖడ్గ—అన్నపూర్ణా! మీ యజమానురాలు నా కీయుత్తరము నేల వ్రాసినది?

అన్న—ఆర్యా! ఉత్తరమంతయుఁ జూచియు మీ రిట్లడిగిన నే నేమనఁగలను? ఆ యుత్తరము మీకు బోధపడినదా?

ఖడ్గ—ఉత్తరము నాకు బోధపడినది, గాని నేనన్నమాట—నీకు బోధపడలేదు. నా హృదయమును మఱింత కలఁతఁ బెట్టుటకు వీరభద్రి, యీ యుత్తరమేల వ్రాయ వలయునని యడుగుచున్నాను

అన్న—ఆలాగునా! మీ హృదయమును గలఁతపెట్టవలయునని, యామె యనుకొన లేదు. మీకు మనశ్శాంతి యగునని యెంచి—యీజాబు వ్రాసినది.

ఖడ్గ—అన్నపూర్ణా! అటులైనయెడల నా యపరాధమును క్షమియింపుము. నేనుతప్పు దలంచితిని. నిశ్చయముగ—నీయుత్తరము నా సంతాపమును ద్విగుణమొనర్చినది. ఎందుకనగా—దీర్ఘవిచారమున కృశించుచుండిన వీరభద్రికు, నేను మఱింత సంతాపమును గలిగించుచున్నాను. మందభాగ్యుఁడనగు నాయం దింత యనురాగమును వహించుట వలన నామె కేమి ప్రయోజనమున్నది?

అన్న—ఏమో—నాకేమి తెలియును? ఇంతకు నీశ్వరేచ్ఛ యెటులున్నదో కదా!

ఖడ్గ—పోనిమ్ము అన్నపూర్ణా! నావిషయమై వీరభద్రి ఏమి యేర్పాటు చేయుమన్నది. నన్నిందుండి యెట్లు తప్పింపఁగలదు?

అన్న—ఇప్పటి కేమియు స్ఫురింపకున్నది. ఐనను—కొన్ని దినములలో—సింగభూపతి జన్మదినోత్సవము జరుగనున్నది గదా!

ఖడ్గ—జన్మదినోత్సవమా! అన్నపూర్ణా! ఈయుత్సవమును మీరాజు మిక్కిలి వేడుకగా జరిగించును గాఁబోలును.

అన్న—ఔను. ఆనాఁడు పట్టణమంతయు సంపూర్ణోత్సాహముతో నుండును. దూర దేశములనుండి సైతము మెందఱో—యీయుత్సవము చూచుటకు వచ్చుచుందురు.

ఖడ్గ—ఆహా! అన్నపూర్ణా! నీ వీ మాటలు చెప్పుచుండ నెందుచేతనో నాకుడికన్నదరుచున్నది. ఈశ్వరుఁడు మన వీరభద్రి ప్రయత్నమును కొనసాగించును గాఁబోలును.

అన్న—ఆర్యా! ఈశ్వరానుగ్రహమున, నిట్లే జరుగుఁగాక!

ఖడ్గ—అన్నపూర్ణా! ఈయుత్తరమునకుఁ బ్రత్యుత్తరముగా వీరభద్రకేమి చెప్పవలయునో తోచకున్నది. అందుచే, నామెకు నానమస్కారములను మాత్ర మెఱిఁగింపుము.

అన్న—అయ్యా! పిన్నలకు పెద్దలు నమస్కరింపవచ్చునా?

ఖడ్గ—పోనిమ్ము—నేను నిరంతరముగా నామెకు చరణదాసుఁడనని చెప్పుము.

అన్న—అట్లు చెప్పినచో—నామె మనస్సున నొచ్చుకొనక మానదు.

ఖడ్గ—ఆలాగునవా? సరే! ఆమె సుందరపదారవిందములను నే నొకసారి ముద్దుపెట్టుకొంటినని చెప్పుము.

అన్న—అట్లే చెప్పెదనుగాని, అందువలన మీ ధైర్యస్థైర్యము లామెకు తెలియఁగలవు; వాటియుఁ బురుషులు మోహాతురులని యామెకు స్పష్టమగును.

ఖడ్గ—అదియును వలదా! కానిమ్ము. నీవు వ్రాసినప్రకారము నీయాజ్ఞ శిరసావహించి యాత్మహత్యకుఁ బాల్పడక—నేను ధైర్యముతో నుండెదనని చెప్పుము.

అన్న—చెప్పెదను. గాని యిందువలన, మీ యుత్తమ నాయకత్వమును వీరభద్ర యాక్షేపించిన యెడల నేనుమాత్ర ముత్తరవాదిని గాఁజాలను.

ఖడ్గ—అబ్బ—అన్నపూర్ణా! నీతో మాటాడుట కష్టముసుమా! నీ వేమియుఁ జెప్పనక్కఱలేదు. ఈముద్దుటుంగరమును—గైకొని యామెకుఁ బ్రత్యుత్తరముగా నర్పించితి ననుము. (ఇచ్చును)

అన్న—సెబాస్! అదిగదా వీరపురుషుల లక్షణము. దూరార్థ బోధకమగు ప్రత్యుత్తర మింతకన్న వేఱేమున్నది. ఆర్యా! నాకింక సెలవిప్పించెదరా?

ఖడ్గ—శుభంబగుగాక! పోయిరమ్ము.

(అన్న—నిష్క్రి—తెరవ్రాలును)

5వ రంగము.

పురవీధి

[వెంకన్న ఒంటరిగ ప్రవేశించును]

వెంక—(అనుబంధము 22)

మొన్న మొన్ననే అఱువై యేళ్ళుదాటి పదేళ్లు పయినబడ్డవిగదా? నాకిప్పుడే యేమంత ముసలితన మొచ్చిందని తాతనౌతాను! అసలు—'తాత' అనే మాట కర్థ మేమిటి? మనమళ్ళూ మనమరాళ్ళూ వుంటేకదా తాతనిగావడం—నాకింకా పెళ్ళేకాందే! ఇంతలో తాతనౌతానా? పరిహాసాలాడి పారిపోవడమేగాని వొక్కమండా పట్టుమని పెళ్ళాడమన్నదుగదా! వీళ్ళకేం పోయేకాలమోగాని

వెండితీగల్లాగ వెండితీగలు మెరుస్తూవుంటే—అందము తక్కువట! నల్లగా మసిబొగ్గుల్లాగావుంటే నాణ్యమట! మొన్న అన్నపూర్ణ, యీదారి వెళుతూ- కాస్త నామీద కన్నువేసింది, కాని మళ్ళీ కనబడ్డదిగాదు. ఎవరు చెపుమా! ఈదారిని రింగురింగుమంటూ వస్తున్నారు- 'అన్నపూర్ణ కాదుగదా! ఐనా— వీళ్ళంతా అన్నట్టుగానే- నాకు, దృష్టిలోప మున్నమాట వాస్తవమే- (సరిగా చూచి) ఆ! ఈసారి చూపు బాగా ఆనతూంది. ఇది ఓవాణపుదాసి మాలి. బాగుంది. పోనీ అన్నపూర్ణమాట వాటేచిపోతాను. ఇదైనా-కనికరిస్తుందేమో-

(మాలి ప్రవేశము)

మాలి—వెంకన్నతాతా! ఎక్కడికో వెళుతున్నావూ?

వెంక—ఓసీ చెడిపెముండా! అన్నావూ! ఆమాటకాస్తా అనేశావంటే- నీకళ్ళకు- నే నెంతలో తాతనైపోయినానే?

మాలి—తాతా! నిన్ను తాతా అంటే అంతకోపమెందుకూ?

వెంక—అదుగదుగో! మళ్లీ తాతాఅంటున్నావు? నావొళ్ళు మండుకుపోతుంది.

మాలి—మరి నిన్నేమని పిలవమన్నావు?

వెంక—ముద్దుగా బావా అని పిలవరాదంటే!

మాలి—ఓరినీముద్దుముక్కలుగానూ సరేకాని, బావా! ఇప్పుడెక్కడికి వెళుతున్నావో చెప్పావుకావుగదా!

వెంక—సెబాసే మరదలా; ఇప్పుడు బాగుంది. నీనోటినుంచి మంచిముత్యాలు రాలి నట్టుంది. ఐతే నే నెక్కడికి వెళుతున్నానో-చెప్పమంటావా? చెపుతావిను - రేపు—మన ప్రభువుగారైన! అనపోతరాజుగారి తండ్రి జన్మదినోత్సవమని తెలియునా?

మాలి—వూరంతా—యింతశృంగారంగా—అలంకరిస్తూంటేగా—అంతమాత్రమైనా తెలుసుకోలేనా?

వెంక—ఈవుత్సవంరోజున గలిగిన ఆనందమువల్ల—ఇప్పటికి, ఖైదులో వున్నవాళ్ళ నందరిని రేపు రాజుగారు విడుదల చేయడానికి నిశ్చయించుకున్నారు. కొండవీటి యువరాజైన శ్రీగన్నారాయణుణ్ని కూడా వదలివేయుమని చెప్పడానికి ఫరమానా తీసుకొని వెళుతున్నాను. ఐతే—సరేగాని, మాలీ! నామాటేం చెప్పావు?

మాలి—నీమాటేమిటి?

వెంక—ఓసీ! తెలివితక్కువదానా! "బావా" అని నీచేత పిలిపించుకొని, నేను "మరదలా" అని పిలిచిం దెందుకనుకున్నావు?—నిన్ను నేను పెళ్ళాడతా.

మాలి—వద్దు—వద్దు. ఐతే- ఆనరప మానికేయి నన్ను "అత్తా" అని పిలుస్తావుండు. నిన్ను నేను- అల్లుఁడా అని పిలుస్తాను. నాకు బిడ్డపుడితే నీకిస్తాలే—

వెంక—అప్పటికి నేను చస్తే?

మాలి—చస్తే-తగలేస్తాను.

వెంక—ఓసీ! దిక్కుమాలినదానా! నేను చావవలెనఁటే?

(తెరలో)

మ. అరరే! యెంతటిమోసమయ్యో! ఖలుఁడౌ నా ఖడ్గనారాయణుం
డిరవొందం జెఱసాలనుండి చనునే? స్వేచ్ఛానుమోదాత్ముఁడై
గురుమంత్రంబు రచించి. కార్యఫల భగ్నంజేసి-మర్దింతు-నే
నరు, డోర్వంగలవాఁడె? వైరియగు, కొండారెడ్డి జీవింపఁగన్.

మాలి—(భయముతో) అమ్మయ్యో!-అదియేమి గంభీరనాదము?

వెంక—అదిగో! కత్తిమాసికొని, యార్చుచు దుష్టుఁడగు కొండారెడ్డి యిట్లే వచ్చుచున్నాఁడు. రమ్మ రమ్మ ప్రాణములు రక్షించుకొందము.

(మాలి నెత్తుకొని పరుగెత్తును.)

—o—

6వ రంగము.

(మందిరాంతర్భాగము.)

[క్రోధముతో, కొండారెడ్డి పూర్వోక్తపద్యముం జదువుచు ప్రవేశం]

కొండా—ఎంతదుర్మార్గుఁడు! ఎంత కుతంత్రపరాయణుఁడు! ఈ రహస్యము నాకు దెలియకుండినయెడల నాకస్మికముగ, నాకొంప మునిగిపోవునుగదా! నాప్రయత్నము లన్నియు, గంగలో కలసిపోవునుగదా! తాను స్వయముగ, మనవిచేసిన యెడల, గౌరవము లేదని తలంచి, మా మామ-ఛీ-ఛీ! వాఁడు నా కెక్కడిమామ? ఆవీరారెడ్డి, యెవరిచేతనో యీసంగతి రాజునకుఁ జెప్పించి యుండును. ఐనను—ఎవరిచేఁ జెప్పించియుండును? ఉత్సవమునాఁడు కారాగృహమునం దున్న ఖైదీల నందఱను—విడుదల చేయుట రాజధర్మమని, ప్రధానమంత్రులలో నే—యొకఁడో యొకఁడు— చెప్పవలసియుండును. కాని, వారందఱును— ఖడ్గనారాయణుని యందు మితిలేని కోపము వహించియున్నారుగదా! అట్లు

చెప్పియుందురా! కాదు కాదు— ఎంతమాత్రము నిది వారిబోధన కాదు. కాక మరియొకరిది.........ఇట్టి రాజకీయాంశము లితర నొద్యోగస్థు లెవరు బోధించినను రాజు వినడు గదా! నిన్న సాయంకాలమున గొల్యకూటములో రాజుగారి యెదుట జరిగిన యుత్సవప్రసంగములో ఖయిదీల విషయమై ప్రశంసయె రాలేదు. మరియు- నిన్న రాత్రినుండియు రాజు దేవిగారి యంతఃపురము నందే యున్నట్లు వినుచున్నాను. పరపురుషులు చొరరాని యంతఃపురిసీమకేగి యీవిషయమై రాజున కెవరు బోధించెదరు? రేపుత్సవదినమగుటచే- ఖయిదీలనందరిని విడిచిపెట్ట వలయునని- యింత యాకస్మికముగ నుత్తరవిచ్చుట కేమి కారణము? ఈ బుద్ధి రాజునకు స్వయముగఁ బుట్టినదా? లేక బలవంతముగ నితరులు పుట్టించిరా! స్వయముగాఁ బుట్టిన బుద్ధియే యైనచో ఖడ్గనారాయణుని యందింత యాగ్రహముతో నున్న యాతఁడు వానినిఁ దప్ప- తక్కిన ఖయిదీలను మాత్రము విడిచిపెట్ట వలయునని యాజ్ఞాపించి యుండడా? అందుచే నిది తప్పక పరబోధితమే కాని స్వయంకృతాపరాధము కాదు. కాని యీ బోధించినవారెవరో- కుతంత్రములందు నాకన్నను నేర్పరులై కనఁబడుచున్నారు... ....కారణమేమియో తెలియరాదు. కాని నేటికి రెండుదినముల నుండి కోటలోని చాళుక్యరాజకన్యక యగు నీలయనుదాసి మాయింటికివచ్చి- వీరభద్రాన్నపూర్ణలతో నేమేమో గుసగుసలాడి పోవుచుండుట- నేను కనిపెట్టుచున్నాను. ఆగుసగుస లీవిషయమునుఁ గూర్చియే కదా! ఇదివఱకెప్పుడును ఆమె మాయింటికి వచ్చు నాచారము లేదే!...ఓహో! తెలిసినది. తెలిసినది! అబ్బా! ఎంతవ్యూహమును బన్నిరి! నేను మిక్కిలి మేధావంతుఁడ నగుటచే గ్రహించితిని గాని మరియొక మందబుద్ధి యయినచో నూరకుండవలసినదే కదా! ఈకుట్రలో నొక్క వీరారెడ్డియే కాక, వీరభద్రాన్నపూర్ణలు కూడ నున్నారు ఈ ముగ్గురునుఁ గలిసి యోచించి నీలను రప్పించి యామెకీ విషయమును బోధించి యుందురు. ఆయుపాయము ననుసరించి- నీల తనతోఁగూడ చాళుక్యదాసీలందరితోడ నీ సంగతి నొక్క చెప్పియుండును, వారందరునుఁ గలసి పట్టపుదేవికీ సంగతి తలకెక్కించి యుందురు. ఆ చెప్పుటలో ఖైదీల నుత్సవసమయమున విడిచిపెట్టుట రాజధర్మమనియు—తమతండ్రులు రాజ్యమేలు సమయములో నటులే విడిచిపెట్టుచుండిరనియు— నుత్సాహదినములో ఖైదీలమంగళకరముగ రోదనము చేయుట రాజునకు శ్రేయస్కరము కాదనియు— రాణికి మనస్సు నొప్పికల్గునటుల చెప్పియుందురు. తోడనే యామె భర్త నీవిషయమున మిక్కిలి బలవంతపఱచి యుండును. ఓహో! ఎంత కపటాటోపము! ఎంత నిగూఢప్రయత్నము! ఖడ్గనారాయణుని చెఱలోనుండి స్వేచ్ఛగా విడిచిపెట్టిన యెడల నామాయలమారి ముండకొడుకు శిరచ్ఛేదము నాకు దక్కనిచ్చునా? ఇంతటి కుట్రలు పన్ని కోర్చిన యన్నపూర్ణయు వీరారెడ్డియు వీంభద్రిను వాని వెంటఁ బంపివేయకుందురా? అందుచే- నాకిప్పుడు కర్తవ్యమేమి?

రాజునకు బోధఁజేసి వానిమనస్సు త్రిప్పి—యీయుత్తరువు రద్దుచేయింపఁ బ్రయత్నించుట కవకాశము లేశమును లేదు. తెల్లవాఱినచో- ఖైదీలను విడుదల తప్పదు. కావున నింకొక్కటియే కర్తవ్యము! ఇకప్పట్టున సాహసము వహించినఁగాని కార్యము కొనసాగనేరదు. సెబాస్! ఖడ్గనారాయణా! నిన్ను గూర్చి యెంతయు ప్రయత్నించినను గార్యము లేకపోయినది. నీ యాశ లడుగంటుచున్నవి. నీజీవితకాల పరిమితియును నీరాత్రిమాత్రము నీవు వృథా ప్రచ్ఛక రామనామస్మరణ చేసికొనుచుండుము.

(2వ అనుబంధము.)

(నిష్క్రమింతురు)

—o—

(7వ రంగము.)

(సింగభూపతి యాలయము.)

(సింగభూపతి విగ్రహమున కెదురుగా అనపోత మాధవనాయకులు పూజించుచుందురు)

అన—సోదరా మాధవా! ఇది మన జనకుని జన్మగిన మగుటచేత పితృప్రతిమానమగు నీ విగ్రహమునకుఁ బూజాభిషేకములు చేయుట మనకుఁ గర్తవ్యము. వీరులను దైవసమానముగా బూజించుట భారతజాతికి గర్తవ్యమై యున్నది.

చ. దివమున కేగియున్న జగతీవరుఁడో జనకుండు సుప్రమో
ద వహుఁడు గాఁగ పౌరులు ముదంబున వేడుకలన్మనంగ శ్రీ
భవమగు భారతావనికి బంధురకీర్తి జెలంగఁ జేసి నే
డవిరళ భక్తియుక్తి ననుజా! సలుపందగు వీరపూజలన్.

అందరు—జయ్! శ్రీ సింగభూపతికి జయ్!

(తెరలో మంటలు)

(వాడలఁ బెద్దగా కోలాహలము.)

ఓహో!—పౌరజానపదులారా! స్వామిభక్తి పరాయణులారా! లెండు- లెండు. మన కొంపలు మునిగిపోయినవి. మన పట్టణము పరశురామప్రీతి యగుచున్నది. ఉపద్రవము! గొప్ప యుపద్రవము- త్వరపడుఁడు- పురమంతయుఁ గాలుచున్నది. ఈ వృత్తాంతమును మహారాజున కెఱిఁగింపుడు.

అందరు- (భీతిల్లుచున్నారు.)

[మరలఁ దెరలో]

ఉ. ఓరి దురాత్ములార! వినుఁడో యవనీపతులార యేదెసం
బారెద రిప్పు డీపుర మహా భయానక కీలికీలమా
లారుణదీప్తి భస్మమగు నంత్యము దాపురమయ్యె నేటితో
కోరియొనర్చు పాపములకుం దగు నిష్కృతిగల్గు నేటితోన్

అన — మిత్రులారా! ఎవ్వని యుపాలంభ వాక్యములివి? ఏ నృశంసునకీ యానంద దృశ్యమునకుఁ గన్నులు మండెను? ఏ శాత్రవుండు మన పురంబును భస్మీపటల మొనరింప సమకట్టెను? అద్భుతముగా నున్నదే!

(తెరలో మరల కోలాహలము.)

మాధ — సోదరా! ఇప్పు డీ మాటలతోఁ గాలయాపనము చేయుట కవసరము లేదు. నేను పరిజన సమూహముతోఁ జని యీ యుపద్రవ మణంగు వెరవూహించెదను. పరిజనులారా! లెండు ఆలసింపకుఁడు. మీరందరును మాతండ్రితాతల నాటినుండియు మమ్ముఁ గొలిచి మీ కుటుంబములతో సుఖముగా వర్ధిల్లుచున్నారు. సకల విభవోపేతమగు నిప్పురంబింతకాల ముపద్రవరహితముగ విరాజిల్లెను. మీస్వామి విశ్వాసము నీ తరుణమునఁ జూపకున్న నేమిఫలము?

అందరు — (24 వ అనుబంధము)

(మాధవనాయఁడు పరివారముతో, నిష్క్రమించును)

అన — కటకటా! ఎట్టిపురరాజమున కెట్టిగతిపట్టినది! అత్యున్నత గగనచుంబిత సౌధాగ్రము, లనలాహతులందు మండి క్రిందికి దిగజారి మసియైపోవుచున్నవి. ఆహా! నాకన్నులీ దారుణమును గాంచి సహింపకున్నవి.

సీ. అంబరోన్నత సుధా హర్మ్యవితానంబు
లనలభీషణదీప్తి నంతమొందె-
సుందరప్రముదిత శుద్ధాంతభాగంబు,
లగ్నికీలలలోన నణఁగిపోయె-
శాత్రవ దుర్భేద్య జటిలసత్ప్రాకార
రాజియంతయు భస్మరాసియయ్యె
మించిన వేడ్కఁ నిర్మించినట్టి, సదలం
కారంబులన్నియుఁ గాలిపోయె-

గీ. కడుపులోనిచల్ల కదలకవఱ్ఱిల్లు
వ్రజల కెట్టి దుఃఖభారమయ్యొ
రాజితానమాన రాచకొండపురంబు
నేఁడు కాలి, కూలి, పాడువడియె.

ఇయ్యది-ప్రమాదజనితముగాదు, శత్రుజనకృతమగు మహాపకారము! కానిచో-నేక కాలంబున, పురమంతయుఁ, భగ్గున మండిపోవఁగలదా! ఎవ్వరో-దురాత్ము లిట్లొనర్చిరి. ఎవ్వరో యని సంశయగ్రస్తుండను కానేల? నాకుఁ దొలుత మండియుఁ, గర్భశత్రువులగు రెడ్లే-యింతపని చేసియుందురు. సంశయములేదు-ఓరోరి దుష్టులారా! రెడ్డిహతకులారా!

ఉ. పాతకులార! మాపుర మపారము, గాల్చుట పౌరుషంబె? మ
చ్చాత కృపాణధారలను, జావకయుందురె దుష్టులార! దు
ర్నీతిని, చోరవైఖరి నరిందమ దుష్కృతి సేయఁ బూనినా
రా! తలలూడ్తు నిప్పుడు పరాక్రమవైఖరి రండు శూరులై.

(ఛద్మవేషములతో * మల్లినాథుఁడు, భిల్లులు, కాఁగడాలుపూని ప్రవేశము.)

మల్లి—ఓరోరి మదాంధా! గర్వపోతా అనపోతా! నీ తండ్రి జన్మదినోత్సవ మెట్లు జరుగుచున్నదో మాచితివా? ఇది లంకాదహనము. నీ దురుద్యమమునకుఁ దోడ్పడుటకై యీహరికథలు- భజనలు- సానిమేళములు- చాలవని మేమీ నాటకమునుఁ బ్రదర్శించుచున్నాము. ఛీ దురాత్మా! నీకీ శిక్ష చాలదు' మున్ముందు నిన్నింతకన్నను-మోసపుచ్చును స్వారము జాగ్రత్తగాఁ గాచుకొమ్ము పొమ్ము.

అన—ఛీ! దుష్టులారా! ఇదియా మీపౌరుషము ఆఁడువాండ్రవలె—నధమరీతి, పురదహనము చేయుటయా శౌర్యము.

మల్లి—ఓరి కుటిలాత్ముఁడా? నిరపరాధియగు—ఖడ్గనారాయణుని- రాయబారియని తలంపక చెఱనిడుట పౌరుషమటరా! కుక్కకాటునకు చెప్పుదెబ్బయేగదా యౌషధము.

అన—పిరికి! నీవెవ్వఁడవో-- నన్నుఁ జూడనిమ్ము.

(బలవంతముగ ముసుగుదీయఁబోగా అందఱును అనపోతనాయని నణఁచిపట్టుదురు.)

* కన్నులుదప్ప మిగత మొగమునకు గుడ్డలు కట్టుకొనుట.

మల్లి — విషహృదయుఁడా! నీవింక బ్రతుకఁగూడదు. నిన్ను చంపి - యాంధ్రరాజ్యమును నిష్కంటకముగా జేసెదను. (చంపబోవును)

(కృష్ణరాజు ఛద్మవేషముతో ప్రవేశము)

కృ — (మల్లి॥ని పట్టుకొని) మిత్రమా! ఇదియేమిపని? ఇది మన భవిష్యత్కార్యమునకంతయంతరాయము? పోనిమ్ము — ఈ దుష్టునితో మనకేల? ఈ సింగభూపతి విగ్రహమును భిన్నముచేసి యీ మందిరమునకు సయిత మగ్ని తగిల్చి పోవుదము.
(అందరు నట్లుచేసి నిష్క్రమింతురు. తెరలో మంటలు)

(అనపోతనాయఁడు వెలిగంది చూచుచుండును.)

25 వ అనుబంధము. (తెరవ్రాలును)

ధరణికోట

రెడ్డివీరుల సంగ్రామకథ

తృతీయాంకము.

1 వ రంగము

(నీలగృహముయెదుట కృష్ణరాజు మల్లినాథుఁడు భిల్లులు)

అందఱు—[నీలను పట్టి యీడ్తురు]

(26 వ అనుబంధము)

కృ—ఖడ్గనారాయణుం డెక్కడనున్నాఁడో చెప్పెదవా లేదా? చెప్పివేసినయెడల, నీకే యపాయమును లేకుండ విడిచిపెట్టెదను. చెప్పనియెడల నీగృహమును ముట్టించి మీ కందఱకును సంఘమరణము గూర్చెదము.

నీల—అయ్యా! నన్నేల మీ రకారణముగ బాధించెదరు? నాకు ఖడ్గనారాయణుని వృత్తాంత మేమియుఁ దెలియదు. కరుణించి నన్ను వదలుఁడు.

కృ—ఓసీ! గయ్యాళీ! అంత గట్టిగ నెందుల కఱచెదవు! నోరుమూయు మే మడిగిన సంగతి చెప్పకున్నచో నిన్నిప్పుడే ఖండించెదను.

నీల—అయ్యా! క్షమింపుము. దిక్కులేనిదానను. అనాథను. రాజకీయ వ్యవహారములు రహస్యములు. నాకెట్లు తెలియఁగలవు? నిష్కారణముగ స్త్రీహత్య నొనర్పకుఁడు. నే నేపాప మెరుంగను.

కృ—పోనిమ్ము- నీభర్త యెచ్చటనున్నాఁడు? వానికీ వృత్తాంతము తెలియునా? ఈరహస్య మెఱింగినవారి చుట్టుపట్ల నెవ్వరైన నున్నారా?

నీల—అయ్యా! నాకింకను వివాహముకాలేదు. నేను, కోటలోని నిరుపేదదాసిని.

కృ—ఛీ! ఛీ! దురాత్మురాలా! భర్తకపాయమురాకుండ పెండ్లికాలేదని, మా యెడ బొంకుచున్నావా? ఇది యబద్ధమైనచో—నిన్నేమి చేసెదనో చూడుము (ఒక భిల్లుని జూచి) ఓరీ! భిల్లుఁడా! ఆ కాగడా నిటు దెమ్ము. దీనిమొగము చూచెదను. (అందుకొని చూచి స్వగతము) భళిరే ఏమియీమందయాన సౌందర్యము! నాహృదయము నాకర్షించి, వశము గావించుకొని, దయారస సంకలితముగఁ గావించెనే! కానిమ్ము- మాటలాడించెదను. (ప్రకాశముగ) అబలా! నీ వెవ్వరు? నిశ్చయముగ, నొకదాసివేనా? ఖడ్గనారాయణుని వృత్తాంతము నీ వెరుఁగనే యెఱుఁగవా?

నీల—అయ్యా! ప్రస్తుతము నేనొక దాసినే. నే నెవ్వతెనైననేమి? నన్నుఁ బంప నెంచినవారికి, నాచరిత్రముతో, నేమిపని యున్నది? ఖడ్గనారాయణుఁడు నా కాప్తుఁడు—

కృ—ఆప్తుఁడనగా? ఆతనిని నీవు వరించితివా?

నీల—శ్రీరామరామ—పాపము శాంతించుఁగాక ఆ మహనీయుఁడు, నన్ను దనసోదరిగా మన్నించెను. ఈ పట్టణమున బ్రవేశించినప్పటినుండియు, వాని చరిత్రము నే నెఱుంగుదును. కష్టదశలో నున్నప్పుడు......

కృ—సుందరీ! ఇఁక చాలింపుము. నీ వెవ్వతవో తెలియక, మేమొనర్చిన యపరాధము లను క్షమించి నామాట వినుము—వీరందఱిఁ జూచి—నీవింక భయపడ నవసరములేదు. నీవు నిజముగ—మా ఖడ్గనారాయణుని కాప్తురాల వైనచో—నీవలనఁ గొన్ని సంగతులు మాకుఁ దెలియవలసి యున్నవి. నీకభ్యంతరము లేనిచో—నేను లోపలికి వచ్చి—నీతో రహస్యముగ మాటాడెదను. లోపలికి రమ్మా.

నీల—చిత్తము.

(ఇరువురు నిష్క్రమింతురు)

1భటి—నారాయణ—నారాయణ—అర్ధరాత్రివేళ, ఆఁడుదానితో సంభాషణ—నిప్పులేకుండ కొంపలంటుకొనునా యేమిరా?

2భటి—ఆవిడ కన్యక—ఆయన పెండ్లిగానివాఁడు. అంటుకొనుటలో ననుమాన ముండునా?

మంత్రి—ఓయీ! ధర్మచింతనుఁడగు మా కృష్ణరాజును మీరట్లు తలంపఁగూడదు. రాచ కీయము నే భాషించుచుండ నొప్పు—

(కృష్ణరాజు ప్రవేశము)

కృ—మిత్రులారా! వింటిరా! కొండారెడ్డి దురాగతము. ఈ కుటిలకర్ముఁడు మన ఖడ్గనారాయణునిఁ బట్టి కట్టుకొని పోయి—భువనగిరిగండి ప్రాంతమున వధింప నీరాత్రి సముద్యోగించె నని చాళుక్యరాజకన్యకయగు నీ నీల చెప్పినది. మన మిఁక నేమాత్ర మాలసించినను కార్యచ్ఛేద మగును. కావున నిఁక లెండు కొండారెడ్డిని ఖండించి ఖడ్గనారాయణుని రక్షింతము.

(అందరు నిష్క్రమింతురు.)

(2 వ రంగము)

(కొండపై మూర్ఛిల్లిన ఖడ్గనారాయణుఁడును కొండారెడ్డియు వెంకన్న మొదలగువారు ప్రవేశింతురు)

వెంక — అయ్యా! కొండారెడ్డి గారూ! మీరింత యాలస్యము చేసినచో జరుగవలసిన కార్యము లెట్లు జరుగును? ఎంతసేపని యీ శవ జాగరణము నేను చేయుచుండఁగలను?

కొండా — వెంకన్నా! ముందువెనుక లాలోచింపవలయును గాని నీవట్లు కోపము తెచ్చుకొనుట న్యాయమేనా? మనము చేయుచున్న కార్యమతి రహస్యమైనది. ఇతరులకుఁ దెలిసినయెడల మనకెట్టి యాపదయైన రాకమానదు. తగిన సమయము దొరుకవలయుననియే నేనింతవరకు - వేచియుంటిని గాని లేనిచో నేటి మధ్యాహ్నముననే - వీనినిఁ దుదముట్టించియుందును.

వెంక — సరేకాని యిప్పుడే వచ్చెదనని చెప్పి మీరింతసేపు నెక్కడనున్నారు?

కొండా — మన మొనర్పఁబోవు కార్యమునకు ముందుగా - నొకమారు కొండ నలుదిక్కుల బరీక్షించుట మంచిదని నేను బయలుదేరినంతనే - కుడివైపున బర్వతముక్రిందఁ జెట్లచాటుననుండ మనుష్యుల యడుగుల చప్పుడు వినఁబడినట్లయినది. అది నిజమో యబద్ధమో — కనుఁగొనవలయునని కొంతసేపు నిరీక్షించితిని. కాని నాకా యనుమానము మాత్రమిప్పటికినిఁ దీరలేదు. ఎవరో - మనుష్యులీ చుట్టుపక్కల నున్నట్లు నామనస్సు సంకోచించుచున్నది.

వెంక — రెడ్డిగారూ! మీకు మతిపోయినదేమి? ఇంతరాత్రివేళ నీ పర్వత ప్రాంతమున జనసంచార మెట్లుండగలదు గాలిచే కదలిన యాకులచప్పుడో-గుంటనక్కల పరుగుల చప్పుడో! మీకు వృథాసందేహము గాని నిరీక్షించి-పట్టుకొని మనలను పట్టియిచ్చు శత్రువు లెవ్వరున్నారు? ఇట్టి పట్టి సంశయములతోఁ గాలము వ్యర్థపుచ్చినచో - ముందేమి ముప్పు రాఁగలదో?

కొండా — వెంకన్నా! - నీవు వయస్సునందేకాక - బుద్ధియందుకూడ మిక్కిలి పెద్దవాఁడవు. నేను నీవు నాకొనరించిన మహోపకారమునే నెన్నఁటికిని మఱువఁజాలను. నీవు చెప్పినట్లు నేనీ వృథాసంశయముల నిఁక విడిచి — కర్తవ్యము నారంభించుట మంచిది. (ఖడ్గనారాయణుని తన్ని లేపి) ఓరీ! మదాంధా! ఖడ్గనారాయణా! వీరభద్రుని పెండ్లికూడు సంకల్పము నిన్నింకను విడువలేదు గాఁబోలును! పాపము నీ యాశలన్నియు నడుగంటినవి ఇంక వీరభద్రా నామస్మరణ చేసికొనుము. నీజీవితశేషమింక కొలఁది నిముసములు మాత్రమే యున్నది.

ఖడ్గ—(లేచి) ఛీ! దురాత్మా! సిగ్గులేక- పౌరుషవంతునివలె నే మొగముతో మాట్లాడుచున్నావురా! నన్ను నిరాయుధుఁజేసి నా కరచరణములను బంధించి బలవంతముగ చంపుటకు నీకేల చిన్నతనము గలుగలేదు? నీ పౌరుషమంతయు గంగలోఁ గలిసిపోయినది! మీసములుగల మగవాఁడవైనచో- వీరాగ్రేసరుఁడవైనచో- నా బంధములు విప్పి—నన్నాయుధపాణిఁ జేసి - నా యెదుట నిలిచి - పోరుము- ఒక్క నీవే కాదు ఇప్పటియున్న వారందఱు నన్నుఁ దేఱుఁజూడ వచ్చును. అంతియే కాని ఛీ! పిరికిపందా! ఇదియా నీ పౌరుషము! నీ వీ ప్రాణములన్న నాకంత తీపి యనుకొంటివా? ఈ మరణము నాకు లక్ష్యము లేదు. కాని సంగ్రామ రంగంబున వీరాగ్రేసరులతో- హోరాహోరిగాఁ బోరాడి వీరస్వర్గము నొందకుండ గడు నీచుఁడవును, పట్టి పిఱికిపందవు నగు నీయెదుట ప్రాణములు విడువవలసి వచ్చినందులకు- విచారించుచున్నాను. ఓరీ! చండాలుఁడా! నీపై నిష్టము లేని కన్యను వరించి యిప్పుడా మోహమునఁ జిక్కి - యెంత యెంత క్రూరకృత్యము లాచరింపఁ బూనితివి. మితిమీఱినచోఁ గడకు ప్రాణత్యాగమైనఁ జేసికొనును గాని వేయిజన్మములు తపస్సు చేసినను వీరభద్రి నిన్నుఁ గన్నెత్తియైనఁ జూచునా? నేను బ్రతికియున్నను చనిపోయినను నా మాటయే నీకు బ్రమాణముగుఁగాక. ఇంక నీయిష్టము వచ్చినట్లు చేసికొనుము.

కొండా—ఓరీ! పొగరుబోతా! నిస్సహాయుఁడవయినను నీ కెంత తెగసాగుచున్నదిరా! ఇంక నిన్ను క్షమింపరాదు—పాదములంబడి ప్రార్థింపవలసిన ఈ తరుణమున నింతగా చెలరేగుదువు—బ్రతుకఁగూడదురా! దుష్టా! ఇంక నీకులదేవతను ప్రార్థించుకొనుము.

ఖడ్గ—ఓరీ! దుష్టా! అనాథశరణ్యుఁడగు సర్వేశుఁడే నన్ను రక్షింపఁ గలఁడురా!

[ధ్యానించును]

(27వ అనుబంధము.)

కొండా—ఇంకేమి చూచెదరు? వీని తాత యెవ్వఁడడ్డము వచ్చునో—వీని నీ కొండపై నుండి క్రిందికి బడద్రోయుదును—అట్లే శాశ్వత విశ్రాంతి నందును గాక.

[అంతటను ఖడ్గనారాయణుని క్రిందికి ద్రోయ యత్నింతురు. కృష్ణరాజు మల్లినాథుఁడు భిల్లులువచ్చి అందఱను తుపాకులు చూపుదురు—కొండారెడ్డి తుపాకిదెబ్బతిని పారిపోవును-మిగతవారు ఖడ్గనారాయణుని వదలిపోవుదురు

ఏడవ రంగము.

[గాయములకు కట్లుగట్టుకొని కొండారెడ్డి ప్రవేశము]

కొండా—(28వ అనుబంధము)

నుదుటి గాయమునకు వేఁడిఱొట్లు-హృదయమునందలి గాయము బాధించుచున్నది.

ఇట్టి నాకా శాంతి? ఖడ్గనారాయణ ప్రజ్వలితమగు విరోధదావానలము శల్య శల్య సంధిబంధము లందును నిబిడీకృతముగ నిండి సలుపుచుండఁగా నాకెక్కడి శాంతి? వీని వైర మనుక్షణమును నా కధిక మగుచున్నదే! ఈ గాయముం జూచి యనపోతనాయఁ డేమిగా భావించునో! దీనిని క్రమ్మకొను నుపాయాంతర మేది?_ఊఁ!- ఏల క్రమ్మకొనఁ బ్రయత్నించవలెను. ఈ యపరాధమును ఖడ్గనారాయణ ప్రభృతుల పైననే రుద్దదఁ గాక!_ మేనమామ యని నమ్మి యున్న నన్నింత పరాభవదుఃఖముపాలు గావించిన వీరారెడ్డి దుస్థితిం గాంచి కొన్నవనకేరి నవ్వినఁగదా నాదుఃఖ మించుకంతైన శాంతించుటు! క్రిందటిరేయి జఱిగిన పుర దహనమునందలి కుట్ర కంతటికిని మూలకారణము వీరారెడ్డియే యని రాజును నమ్మించలేక పోవుదునా? ఇది యెంతటికార్యము! నేను రాజు సభ గావించునని వింటిని. ఆసభ యందు నాచమత్కారమునంతను జూపెదఁ గాక!___ (నిష్క్రమించును)

(4వ రంగము.)

అనపోతనాయని దర్బారు.

(ప్ర॥ అన॥ కొండా॥ సభ్యులు ఆసనములపై)

అన___రెడ్డీ!_ మీ మామగారేల రాలేదు? కొలువుకూటమునకు, దయచేయుటకు వారికి, తీరుబడి లేకయున్నదా యేమి? నేడు సభ జఱుగవలసి యున్నదని వారికి మేము వర్తమాన మంపితిమే!· అది వారి కంపలేదు కాబోలును! నుడివి కబురంపుము.

కొండా___చిత్తము. ఏలిక వారే యాజ్ఞాపించితిరి. సభకు రావలసియుండునని నేను వారికి స్పష్టముగా నెఱిఁగించితిని.

అన___సరే! అట్లయినయెడల నెందుచేత రాలేదు?

కొండా___అతని శరీర మస్వస్థముగా నున్నదఁట! గతరాత్రి నిద్రలేదఁట !

అన___ఔను___నిన్న రాత్రి పట్టణములో నెవరికిమాత్రము నిద్రయున్నది,

కొం___చిత్తము నేనాసంగతి కూడ చెప్పితిని కాని యాతఁడు పెదవివిఱిచి___ఈ సభ కెక్కడికి వచ్చెదనులే_ రాజునకు ఏమియుఁ దోఁచనప్పుడు, కాలక్షేపము నకై యిట్టిసభలు తఱుచుగా జఱుగుచుండవలసినదే కదా! పోవు వెళ్ళు___నాసంగతి నీకెందుకు? అని యుపహాసముతో, నతఁడు నాకు బ్రత్యుత్తర మిచ్చెను. మహారాజా! ఇంతకన్నను అతనిని నిర్బంధించుటకు నాకధికారము లేదుగదా!

అన — (కోపముతో) ఏమేమీ! వీరారెడ్డి కప్పుడే యింతవరకు కన్నులు నెత్తికెక్కెనా? ఆతఁ డేమి మామకొని మాయెడల నింత నిర్భయత్వము వహించెనో — అకారణముగఁ బట్టణమంతయు నిట్లు దహింపఁబడియుండ నిలుచుటకు నీడ లేక పౌరులెల్లరు చింతాక్రాంతులై యుండ రాజునగు నేనుసయితము ఘోరముగు నీ వైపరీత్యమునుఁ జూచి — నిద్రాహారములు లేక విచారించుచుండ, వాను హాయిగా నింటిలోఁ బరుండి యున్నాఁడా? రాత్రి వానికొంప దహింపఁ బడలేదు కాఁబోలును సరే! — అటులైనచో — వానికేల మనము ప్రయాసముఁ గలిగింపవలయును? అటులే పరుండి యుండవచ్చును. మరల మా యాజ్ఞ యగునంతవరకు గృహద్వారమును దాఁటరాదు వీలులేదు మాయాజ్ఞగా వాని కెఱిఁగింపుము. ముందుముందు వానిసంగతి విచారింతము.

కొం — మహాప్రభూ! అతఁడు కేవలమును స్వజాత్యభిమానఘనుఁడు. ఘనపైనారాయణుని విషయమునఁ దనయభిప్రాయమున కెలివారు విరోధముగా నొప్పట్టి నప్పటి నుండియు వానికీ యుద్యోగమునందు దనస్యాయ్యము కలిగియుండెను గాని నేకారణముచేతనో కాని, మూఁడు నాలుగు దినములనుండియు నాతఁడీ పట్టణమును విడిచిపోవలయునని మిక్కిలి పట్టుదలతోఁ బనిచేయుచున్నాఁడు.

అన — ఆలాగునా! వాని కంతటియుత్కట మున్నదను సంగతి నేనెఱుంగను. నాకు తెలిసియున్నయెడల వాని మనోభీష్టము నీవలుకక నెరవేర్చియుందును ఈ సంగతులన్నియు విచారించిచూడ నిన్నరాత్రి జఱిగిన మహోపద్రవమునకు సంబంధించినవారిలో వీరారెడ్డికూడ నొకఁడై యుండవచ్చునని నాకనుమానముగా నున్నది.

కొం — మహాప్రభూ! తమరు వినవలసిన సంగతు లింకననేకము లున్నవి. ఘనపైనారాయణునియందు, వీరారెడ్డికింత యభిమానముండుటకు గారణమును తమ రెఱుంగరు తన కుమార్తెయయిన వీరభద్రను ధరణికోట యువరాజగు నరసింహారెడ్డి పెండ్లియాడునట్లు చేసెదనని యామూఁడు వాగ్దానము చేసినందువలన రెడ్డికి వానియం దింత యభిమాన ముదయించినది. కాని రెండునెలలకు లోఁగల ఘననారాయణుఁడు వానితో నట్లు చెప్పి వీరభద్ర నెటులైన తానే దక్కించుకొనవలయునని లోలోపల రహస్యముగాఁ బ్రయత్నింప నారంభించెను. మొదటినుండియు, తన కుమార్తెను నాకే యిచ్చెదనని వీరారెడ్డి నాతోఁ జెప్పుచుండుటచే నేను గంపెడాశ వహించి యుంటిని గాని యీ ఘనపైనారాయణుఁడు వచ్చిననాటనుండియును నాయాశ లంతరించినవి.

అన — ఇంతేకద! కొండారెడ్డీ! నీ వీ విషయమున భీతిపడక యుండుము. మీ సహాయ నీకిప్పించి మేము దినాణముననే పెండ్లి చేయించెదము.

కొండా — దేవా! దేవరవారి యభిమానమునకు వేయినమస్కారములు. తన కుమార్తెను నాకీయక పోయినను నాకుఁ గోపములేదు గాని యాతఁడు రాజద్రోహి యగు

టనే నేను మామయ్యను గౌరవింపక శత్రువుం జూచినట్లు చూచుచున్నాను. ఈ యాంతరంగిక సంబంధము లన్నియును నేను బాగుగ నెఱిఁగియుండుటచేతనే— ఆనాఁడు మల్లినాథునిఁగాని ఖడ్గనారాయణునిఁగాని విడిచిపెట్టవలదని నేను తమతో నంతమొఱపెట్టుటకుఁ గారణమైనది. కాని నాపాపముచే నప్పుడేలిన వారు నాయందు విశ్వాసముంపరైతిరి.

అన—రెడ్డీ! ఈవిషయములో నేను దూర మాలోచింపకపోవుట పొరపాటే— ఈ సంగతులన్నియు— నాకప్పుడు తెలిసియుండినయెడల వారినట్లు విడిచిపెట్టి యుండను. అయిన నాసంగతి యిప్పు డెందులకు? మల్లినాథుని విడిచిపెట్టుట నిన్నటి యుపద్రవమునకుఁ గారణమేమో యనియా నీ యభిప్రాయము!

కొండా—మహాప్రభూ! కంటితో స్పష్టముగాఁ జూచుచుండ ననుమాన మను మాట యెందుకు? ఏలినవారు క్షమించినయెడల నేను గొన్నిప్రశ్నలు వేసెదను. ఆనాటి కొలువుకూటములో దేవరవారు రాయబారులను రప్పించి వారితో బ్రసంగించుటకు ముందు సభ్యులతో నుత్సవ ప్రసంగము చేసి యా ప్రసంగమున జరుగవలసిన యేర్పాటులను చెప్పివేసితిరా లేదా! ఆపహాస్యముల నప్పఁటి రాయబారు లాలకించిరిగాదా! కావున శత్రువులయెదుట మనరహస్యములను వెల్లడించుట మొదఁటితప్పు. అందొకని చెఱలోనుంచి రెండవవానిని విడిచిపెట్టుట రెండవతప్పు—మహాప్రభూ! క్షమింపుఁడు. ఈ యుపద్రవమునకెల్ల కారకుఁడు మల్లినాథుఁడే. దైవవశమున బ్రతికితినిగాని—నిన్న రాత్రి—యా మల్లినాథ పిశాచమునకుఁ జిక్కి నేను ప్రాణములఁ గోలుపోవలసినదే!

అన—ఏమేమీ! మల్లినాథుఁడా! మల్లినాథుఁడేనా? నీవు చూచితివా! చెప్పు—చెప్పు— ఏమి జరిగినదో చెప్పు

కొం—రాజేంద్రా! ఏమని మనవిచేయఁ గలను! నిన్నరాత్రి భోజనమైన పిదప నుత్సవములోనికి బయలుదేర వలెనని, దుస్తులు ధరించుకొని వీధిలోనికి వచ్చునరికి, మల్లినాథుఁడును వీరారెడ్డియును, ముసుగులు వేసుకొని, యరుగుపైఁ గూర్చుండి యేమేమో గుసగుస లాడుకొనుచుండిరి. అందు, "పరశురామప్రీతి—"అను మాట నాచెవినిఁ బడినది. తరువాత, మల్లినాథుఁడు బయలుదేరి, మఱియొక వీధిలోనికిఁ బోయి, యొక నూఱుమందిగల గుంపుతోఁ గలసికొనెను. నేనును, వెంటనంటి పోయినంతనే, యాగుంపు నాపైఁబడి, నా కపాలము బ్రద్దలగునట్లు పగులఁగొట్టిరి. ఇందు, మీ కేమైన ననుమానమున్నచో, నా శిరముపైనున్న గాయమును చూడవచ్చును. (తలకట్టుఁదీసి చూపును.)

అన—(కోపముతో కత్తిలాగి) ఓయీ కొండారెడ్డీ! నీవు, మా కాప్తబాంధవుఁడవు! ఆ మదాంధుఁడు ఆ క్రూరచిత్తుఁడు ఆ రాజద్రోహి—యగు వీరారెడ్డి, యిఁక

ప్రాణములతో నుండఁడు. వాఁడే కాదు. వాని కుటుంబ మంతయు, రేపు నా కన్నులయెదుట నింతింత, ముక్కలుగా ఖండింపఁ బడవలెను. ఇదిగో! ఈఖడ్గము చూడుము. ఇయ్యది — పితృవాక్య పరిపాలనా పరిపూర్తియందు, నాకుఁ దోడ్పడి, సింగభూపతికి గర్భశత్రువులగు, చాళుక్య రాజపుత్రుల కంఠముల నరఁటిచెట్ల కరణి ఖండించి — తద్రక్తధారల చేత — పితృతర్పణములు చేయించి చాళుక్యుల పాలిటి పరశురాముఁడనని నాకు పౌరుష బిరుదమిప్పించి, నన్నుద్ధరించి — ప్రసిద్ధికెక్కిన మహాయుధరాజము! — దీనిని, నీకు బహుమానముగా నిచ్చుచున్నాను. నీవు మాపు — అత్తి యను సభాస్థానము నుండి తొలఁగక రేపు రేపకడనే జాము ప్రొద్దెక్కులోపల పౌరులయెదుట వీరారెడ్డి కుటుంబమును ఖండించి పారవేయుము వాని కిదే శిక్ష.

(29వ అనుబంధము.)

[తెరవ్రాలును.]

ధరణికోట

—— రెడ్డివీరుల సంగ్రామకథ ——

చతుర్థాంకము

1వ రంగము.

(కొండవీటిలో అనవేమారెడ్డి సభ)

[ప్రవేశము అనవేమారెడ్డి ఖడ్గనారాయణుండు ఎఱ్ఱాప్రగ్గడ కొందఱు సభ్యులును]

ఖడ్గ—(అనవేమారెడ్డి పాదములకడ మోకరించి చేతులు జోడించి)

(30వ అనుబంధము)

అన_వే—నీవు నా యెదుట నింక నిధికప్రస్తావనము చేయకుము. నీవు నాకుమారుండవు గావు నేను నీకు తండ్రినిగాను. ఓరి కులనాశకా! ఎంత తెలివితక్కువపని చేసితివిరా! రెడ్డికులమున కంతకును తీరని కళంకముఁ దెచ్చితివి గదరా! .. మల్లినాథా! నీవు చెప్పినదంతయు మిగుల నద్భుతముగా నున్నది. ఎట్లో మీరిరువురును బ్రతికివచ్చినందులకు మేము సంతసించుచున్నాము. కాని సన్నదాగకుండ నా సెలవు గైకొనకుండ మాఱుపేరును, మాఱువేషమును, ధరించి—ఈ యువరాజు రాయబారిగా నెట్లు బయలుదేఱెనో—తెలియకున్నది.

చ. పసుచుఁ దనంపు గర్వమున భావి గతిం బరికింపఁ బోక నో
వెడఁగ! విరోధిచేతఁ జెఱఁబెట్టఁగఁ బడ్డ దురాత్ము నోటితోఁ
గొమకవి పిల్చుకొంటె నిఁక గూర్చెదు దుర్యశమేది? రెడ్డివం
గడమున నిన్నుఁ బోలు నఘకర్ముఁడు పుట్టెనె? కీర్తి నెట్టెనే?

అదృష్టవశమున కృష్ణరాజు భిల్లసేనలతో వచ్చి రక్షింపకుండిన నీగతియేమి? ముందు రాజ్యమునకు రావలసిన వాఁడవే? ఇదియా నీవిజ్ఞానము.

ఖడ్గ—(వినయముతో) తండ్రీ! నేనాచరించినది కడుఁగడు నవిచార్యమగు కార్యమని నేనెఱుంగుదును. ఐనను—రాజభక్తి హైన్యమున నేనట్లాచరింపలేదు. అది తమకు దుర్యశోత్పాదకమగు కార్యముగాఁ బరిణమించినచో నేనే దానిఁ దీర్చుకోఁగల వాఁడను. నా యీ ప్రథమాపరాధమును క్షమింపుఁడు.

మ అపరాధంబు; క్షమియింపుమో సుగుణధుర్యా! భావి చింతావిహా
ర పరాధీన మనస్కతిఁ సలిపి కారాగారముం జేరితిన్
నృపలోకంబు భీతిచే నగలు నేనే-ఖడ్గముంబూని శ
త్రుపతిం బట్టి త్వదీయ పాదతలి నుంతుక; నన్ను దీవింపుఁడీ.

అన-వే—ఓరీ! ఖడ్గనాయకా! చాలుచాలిక నీ డంబములు కట్టిపెట్టుము. నీవింక నా కోటలకును మా రాజ్యము కోటలకును — మాకీ కీర్తులకును విశేష శ్రీయునర్హ నక్కఱలేదు. సైన్యాధ్యక్షుఁడవై ధరణికోట కధికారిగా నున్నప్పుడు కేలనే క్రిందుమీఁదు లోఁ బుట్టి పెద్దల యాలోచనముం గొనక యుండనేర్పుగా బ్రతికియుండిన నీవు — మున్ను నాఁడు రాజునై నప్పుడు భూపాలకులు నీకన్నులకుఁ గానఁబడవా? ఇట్టి గర్వాంధుఁ డెన్నఁడును సింహాసనారూఢుఁ గాఁడు. ఓరీ! మూర్ఖుఁడా! నీకుఁ బడిపోయిన నేను బ్రతికియున్నాఁడ ననుసంగతి మఱచిపోయితివా యేమి? కనుకన్నుల వెలుఁగు సేవకులు—సేనాధిపతులు—మంత్రులు—వేలకొలఁది యుండఁగా—స్వయముగా రాయబారము నేయ బయలుదేఱుటకు నీకు సిగ్గు లేకపోయెను? అందులో రాచకొండకాపురమా యేమి? నాకు మనకు నిర్భాగ్యత్రివు లనుమాటగానైన నేల తలంపలేవు? ఛీ! ఒకట్రి కారాగృహమున బద్ధుఁడవైన నీకు సిగ్గు కొఱఁతలకు? ఇంతటి పాపం నంతు దేవగు నన్ను ప్రజలు రాజుగా నంగీకరించుటకును నిన్నుకిము నా సోదరు వీరాదేడి కుమారుండై యున్నను మోహామే నిచ్చట కట్టివేసికొని పోయియుండను. ఛీ! అల్పజ్ఞాని! రెడ్డిరాజవంశమున కంతకునుఁ గళంకము తెచ్చిన నిన్ను నేనిప్పుడు రాజశాసనము ప్రకారము శిక్షింపక వదలినచో—ప్రజలు నన్ను పక్షపాత చిత్తుఁడని దూషింతురు. కావున నా సెలవు లేకుండ నీవు చేసిన యకార్యమున కిప్పుడే తగిన ఫల మనుభవింపుము. నేటి నుండి యీ నా తమ్ముఁడగు చినవేముఁడు సైన్యాధ్యక్షుఁడును—యువరాజునునై ధరణికోటం బరిపాలించుచుండును. రాజ్యమునం దెట్టి యధికారమును లేక రాజోచిత వస్త్రాలంకారములను విడిచి నీ వొక సామాన్యుని వలెనే యూరు మానసములనుండి సంచరింపుము. ఈలోపల నీ ప్రవర్తనము నిష్కళంకమై యలుగనున్న నాఁటి సమయమున నీ వేమైన పనిచేసినట్లు మాకు కనఁబడినయెడల మరల నీవు యథాస్థానమునకు రాఁగలవు.

ఎఱ్ఱ—మహాప్రభూ! మా మనవి చిత్తగించి కుమారునియందు దయఁ జలంపుము. ఏది యెట్లున్న నిది ప్రథమాపరాధము. అందు ప్రథమాపరాధముగదా! క్షమించుటయు ప్రభువులకు విభూషణమే.

అన-వే—అమాత్యమణీ! ఇతఁడు చేసిన నేరము క్షమార్హమైనది కాదు. మీరు నా విషయమున నెంత యధికముగఁ జెప్పుచుండిన నంత పట్టుదల మితిమీఱునే కా.

వేలుగాదు. నేటినుండియును వీని ఖడ్గనారాయణ బిరుదము సంయుతము ఏసి చేయ బడినదని యెల్లరు నెఱుంగుదురు గాక! శత్రువులు మన రాయబారులను హింసించిరి. ఇది మనకు పరాభవము కావున నా మాటలను సావధానముగ వినుఁడు

చ. కనులను గాచ లాంధ్రధరణీకోట నెదుర్కొనఁ జూచుచుండ్రి, రీ
సహాయులు నందు శ్రామను పరిన మోసనూ సిద్ధమైరాను; మీ
గమల మనీషులార! సమరాంగణ సేనగ నరంసిద్ధులై
శ్రీముగాని మీరు పూర్వుల యశంబులు రెడ్డిజగంబు నిల్పుఁడీ

అందఱు—(కత్తులు ధ్వనింపఁ జేయుచు) రెడ్డిరాజ సార్వభౌమునకు జయ్!

అన-వే—మఱియొకమాట. సేనానాయకుఁ డాతుఁడు ఏను తన బలములను సిద్ధము చేసుకొని ధరణీకోట కరుగవలయును. అన్నారెడ్డియు మల్లారెడ్డియు శ్రోత్రియుపరాజును నేఁటినుండియు నేదే ధరణికోటకు బయలుదేఱి యుద్ధము చేయ వలసిన సన్నాహములన్నియుఁ జేసి — సిద్ధముగ నుండవలెను మల్లినాథా! అవసరమైనప్పుడు భిల్లసేనలతో మనకు తోడుగా నుండి కృష్ణరాజుతోఁ జెప్పుము.

[అందఱు కత్తులులాగి] రెడ్డిరాజ సార్వభౌమునకు జయ్!

అన-వే—వీరాగ్రేసరులారా? యుక్తాయుక్త విచక్షణాజ్ఞానశూన్యుఁడై మన రాయబారినిఁ బట్టి కారాగృహమునఁ బెట్టించినందులకు, ప్రతిఫలముగా సనపోతనాయనిఁ బట్టి చెఱలోఁ బెట్టగల సామర్థ్యముగల వీరుఁ డెవఁడైన నీసభామధ్యమునఁ గలిగినచో నీ బంగారుకంకణమును సహర్షసాధితమగు నీ కనకఖడ్గమును వచ్చును. ఈ కార్యమునకొక్క ఖడ్గనారాయణునకు మాత్రమధికారము లేదు. (కంకణము నుంచును.)

మల్లి—మహారాజా! ఇదియేమి న్యాయము! ఖడ్గనారాయణునకే యధికారము లేనిచో నింకెవరు మదోన్మత్తుఁడగు సనపోతనాయని బంధింప సమర్థులు గలరు? మా యోధులన్నియు నాయవిఁ దైనసేనకదా యున్నది యుపరాజ్యపట్టము లేకున్నను రెడ్డిసామ్రాజ్యపు గౌరవాగౌరవము లాతని చేతనేకదా నిలబడియున్నది.

ఎఱ్ఱా—రాజేంద్రా! ఇట్టి యాటంకమును వదలించి వీరకంకణము నిప్పుడు నుంచినను నుంచకున్నను ఒక్కటియే—ఖడ్గనారాయణునకు సమ్మతి మిందధికార మీయనిచో నీ కంకణము నీ సభలో నెవ్వరు ముట్టరు.

అన-వే—సరే—వీరందఱు నింతగా చెప్పుచున్నారుగావున, వారికిఁ గూడ నధికార మిచ్చితిని.

ఖడ్గ—[ముందునకువచ్చి] ఓసభ్యులారా! తండ్రీ! నేమధూమపాలకా!—కాదు కాదు—ఇట్టి నేను నీ కుమారుఁడను గానుండెఁ దగనని సెలవిచ్చితిరి గావున—మహారాజా!

జనభూపాలకా! రాజాజ్ఞ నైకొనకుండ స్వతంత్రించి రాయబారినై స్వయముగా రాచకొండకు వెడలుటచేత మహాపరాధ మొనర్చిన మాట నిజమే యైనను ప్రపంచ భూతములు సాక్షులుగా—నా యంతరాత్మయందు పరిశుద్ధమై యున్నమాత్రమైనను దేశద్రోహ భావము లేదు. రాచకొండయందలి రాజకీయ రహస్యములను రహస్యముగా గను పెట్టవలయునని యీ ముఖ్యమగు రాజకార్యములను—నే రాజుతో యుక్తాయుక్తముగా మాట్లాడి పర్యవసానము కనుగొనవలయునని యూహించి—యిట్టి మహాపరాధ మని యెఱుంగక నేను బయలుదేరిన మాట వాస్తవము. తెలిసియో—తెలియకయో తప్పు చేసినవాడ నగుటచే—రాజశాసనము ప్రకారము రాజదండనకు పాత్రుడనైతిని. పిదప రెడ్డి కుమార్తె యందలి మోహముచే నేను రాచకొండకు బయలుదేరితి ననుమాట, యీశ్వర సాక్షిగా సత్యము—ఏడుమెట్టులయిన, రాజాజ్ఞ నుల్లంఘించి—నే—నట్టి మానసిక లగ్నతవాన మొనర్చవలసి యున్నదని యీ పాపము విడిచి—నే నాల్గవ పత్నియును విడచి—రాచకన్యలగు—పేరుకోటి ఘోషకాంగదారులను విడిచి—యొక సామాన్య పురుషుండ నగుటచే—నిరక నాయునిమిత్తము నట్లు స్వేచ్ఛగా నా ఱదము, నా ప్రాణమును, మూల సంపాదించు కొనుటకు నగును ప్రయత్నము చేసికొను చుండెదను—అన్యాయముగ నన్నుఁ గారాగృహమున బంధించి యున్నంత కాలము, నే యుపాయము చేసియును బటికి యీ యాలు దాటకుండ, ఘనాయకుని కప్పగించి సంగ్రామరంగమునందే, విజయలక్ష్మిం దోడ్కొనివచ్చి ఘనకీర్తియందు తాండవమాడించెదను—ఇంగుల కళత్రుండనైనను—ఉప్పరిగ పృథ్వీభార ధురంధరుండగు నీభూపాలుండును—మహామహులగు నీ సభ్యులును—నా మృత్యువుండగు ననవేమారెడ్డి యును రాజ్య పట్టాభిషేకము చేసి—నాకు పరలోక క్రియ లనుగ్రహింతురుగాక! తండ్రీ!—నా చితి కాలుచున్న సమయమున, నాయాత్మ నిపంకకు దిటీ, శ్రీకర వందన మొనరించును—అప్పుడైనను—నన్ను క్షమింతురుగాక!—నా తమ దర్శనమున కదృష్టము యున్నచో ధన్యుడనే—కాదేని యిదే తుది నమస్కారము—ఇప్పుడే—నేని హేమకంకణమును—రత్నఖడ్గమును దాల్చుచున్నాను.

అందరు—ఖడ్గనారాయణునకు జయ్—(పుష్పహారములు వేతురు)

(తెరవాలును)

---

2 వ రంగము

(రాచకొండలోని యొకవీధి)

(నీల విక్రమ రాజను పేరుగల పురుషాకృతితో)

విక్ర—(స్వగ॥) ఎన్నడును, అభ్యాసము లేకపోయినను, కార్యభారముచేత, నే నీమగ వేషము వేసికొనక, తప్పినదికాదు. నేను, విక్రమరాజను పేరు పెట్టుకొనుట

నాలో నాకే నవ్వు తెప్పించుచున్నది. విక్రమరాజట!—విక్రమరాజు! ! ఎక్కడ నున్నదా విక్రమము ! లోగుట్టు పరమేశ్వరున కెఱుక ! వేష మందము గనే, యమరినది, గాని—మగతనము నెక్కడినుండి తేఁగలను ? ఈ వేషముతో నీ వ్యూహము కథ తేరెనా ధన్యురాలనే. నా మిత్రురాలగు నన్నపూర్ణ హితోపదేశము చేత వీరభద్రా ఖడ్గనారాయణుల కేపైన నుపకారము చేయఁగలిగినదే కదా ధన్యురాలను......................అదిగో! ఎవ్వరో యీ వంకకు వచ్చుచున్నారు. నేను కొంచెము ధైర్యముగ నిలువ బడవలెను.

(వెంకన్న ప్రవేశము)

వెంక—ఓహో! ఎవఱిది?—మొగము పేడి—మగదుస్తులు—ఏదో మాయవేషముగా నున్నదే! (తేరి పారజూచుచున్నాడు.)

విక్ర—తాతా! ఏమట్లు బహునిదానముగా చూచుచున్నావు?

వెంక—హాత్తేరీ కొంటెనన్నానీ! నీకు గూడా పుట్టినే తెగులూ—ఏమి? నీకళ్ళకు గూడా నేను తాతలా గున్నానా! ఈపడుచు గితల కెం తెగులురా బాబూ కొంచెం గడ్డం నెరిస్తే సరియట—తాత! నేను వీళ్ళబాబుల్ని కన్నానా?

విక్ర—కోప్పడబోకు తాతా!

వెంక—అదిగో మళ్ళీ అదేమాట. నాకు కోపమొస్తూందంటూ వుంటే?

విక్ర—కాదు; కాదు; వెంకన్నా—నన్ను బహు నిదానముగా జూచుచున్నావు. నన్నెవ్వఱని యభిప్రాయ పడుచుంటివి?

వెంక—ఎవడవో కాని నీల అన్ననే.

వెంక—ఏమిటీ! నువ్వు నీల అన్నవా? ఔనుఔను అందుకే అచ్చంగా నీలలా గున్నావు ఐతే నువ్వెప్పుడు వచ్చావు! నీలను కలుసుకున్నావా! మాట్లాడావా! నేను వెళ్ళి పిలుచుకొని రానా?

విక్ర—తాతా!............ఇంకెక్కడి.........

వెంక—అదిగో! మళ్ళీ తెగులు పుడుతూంది—పుడుతూంది.

విక్ర—ఆ—ఆ—మఱచిపోయినాను తాతా!—కాదు కాదు. వెంకన్నా—నీల చనిపోయినది సుమా !

వెంక—అయ్యో—నీలా—నీలా—నీలా—నీకెంతలో నూరేండ్లు నిండిపోయినవే! నీలా—(పెద్దగా నేడ్చును.)

(తరువాత అన్నపూర్ణ ప్రవేశము)

అన్న—ఏమిటి ? వెంకన్నతాతా! ఏడుచున్నావు ?

వెంక__(ఏడ్చుచునే) అదిగో! అన్నపూర్ణగూడా తాతంటూంది__అందఱికీ పెద్ద రోగమే.....................నీలా__నీలా నానోట్లో మన్నుబోసిపోయి నావా?

అన్న__నీలకేమి! ఎందుకేడుస్తున్నావు?

వెంక__(కోపముతో ఏడ్చుచునే) పోవే! అన్నపూర్ణా! అట్టే నన్ను వాగించకు_

అన్న__నీల కేమి!

వెంక__ఆ! ఏమా! చచ్చింది.

అన్న__అయ్యయ్యో! పాపం_ఐతే, నీలకోసం అంత పెద్దగా ఏడ్చుచున్నావేమి? నీకు చుట్టమా? పక్కమా?

వెంక__ఏడిచేది నీల కొఱకుగాదు.

అన్న__మ ఱెందుకూ? _

వెంక__ఈకుఱ్ఱవాఁడు ఆడ దైతే నీల చచ్చిన విచారంలేకుండా పెళ్లాడుదును గదా__ అని యేడుస్తున్నా _ ఆఁ_ఆఁ_(ఏడ్చును.)

అన్న__ఆకుఱ్ఱవాఁ డెవఁడు?

వెంక__నీల అన్నగారు! (ఏడ్చును)

అన్న__(అటుతిరిగి) ఓహో! విక్రమరాజుగారా! ఎన్నాళ్ళకు ఎన్నాళ్ళకు (కౌఁగిలించుకొనును.)

వెంక__(ఏడ్పుమాని తెల్లపోవుచున్నాఁడు.)

విక్ర__తాతా! ఏమి చూచుచున్నావు?

వెంక__(మొగము వికృతముగాఁ జేసి(ఉ..................

అన్న__తాతా! ఏమీ మాటాడవు?

వెంక__(వెనుకటివలెనే) ఆ..................

అన్న__తాతా! తాతా!!

వెంక__తాత!__తాత!!__వద్దన్నకొద్దీ__తాతే!

విక్ర__కాదులే! వెంకన్నా! ఏమిటి తెల్లపోతున్నావు?

వెంక__తెల్లపోతున్నానా?__తెల్లపోవడ మేమిటే...అన్నపూర్ణా! నాగుండెలు దిగజాఱి పోయి నాప్రాణం బేజారై పోయింది.

విక్ర__ఎందుకని?

వెంక__మీఇద్దఱికీ _యేదోవుందని__

అన్న— ఓరి నీ పాటపాడవా ! ఎంతమాటన్నావురా?

వెంక—(అన్నపూర్ణా విక్రములచుట్టు తిరిగిఆడుచుపాడును.)

31వ-పాట బ్యాగ్-త్రిశ్రగతి

అన్నపూర్ణ విక్రముల అతుకే అతుకూ ।
చెప్పకుండా పారిపోతే బతుకే బతుకూ ॥అ॥
చిన్నారి వలపులూ । చిరునవ్వు కులుకులూ ।
గాలరేగి నడువీధిలో । నవ్వా! చెలరేగి నడువీధిలో ।
హాసము । పరిహాసము । సంత్రాసమూ । అభాసమూ ॥అ॥

విక్ర—ఆ !— ఆ !—ఏమా యల్లరి?

అన్న—ఈసంగతి యెక్కడను వెల్లడింపవుగదా !

వెంక—ఏమో—నాది తెల్లినోరు—పొరపాటున నోరుజారితే—

అన్న—నోరు జారితే— చేయి జారుతుందేమో—

వెంక—ఏమో నేను స్థిరంగాచెప్పలేనబ్బా !

విక్ర—అట్లయిన నీకిక దెబ్బలు తప్పవు —పద—

(ఇద్దరు వెంకన్నను కొట్టుచుందురు. తెరవ్రాలును.)

3వ రంగము

రాచకొండలోని కారాగృహము.

(ప్రవేశము—వీరభద్రియు, అన్నపూర్ణయు)

అన్న—వీరభద్రా? ధైర్యము దెచ్చుకొనుము. ఈకష్టములు గట్టెక్కగలవు. కొండా రెడ్డి యన్నివిధముల చేతను—సంపూర్ణముగ పరాభవింపబడి పశ్చాత్తప్తుడై యుక్తప్రవర్తనుడు గాగలడు, వానిభయమింక నీకుండదు. అంతవరకు, నీవు కన్నులుమూసి కాలముగడుపుచుండుము. రాజు తోలుత నీ తలిదండ్రులను వధింప గొండారెడ్డి కాజ్ఞనొసంగి మఱల నెందువలననో దేశత్యాగులనుగా మాత్రమే-నీదేభారము.

అన్న— ఉష్ ! ఊరకుండుము. కొండారెడ్డి వచ్చుచున్నాడు.

(కొండారెడ్డి ప్రవేశము.)

అన్న—(ఎదురేగి) వేళయైనదా! ఇక పురాణము విప్పవచ్చును.

కొండా—అన్నపూర్ణా! నాయెడల నీకింత నిర్భయమేల? ప్రతిదినమును నే నత్యంత క్రోధముతో నేడెట్లయిన వీరభద్రను సాధించితీరెద నను పట్టుదల వహించి యిచ్చటకు వచ్చుచుండ నీవు నన్ను నవ్వించి నా కోపమునుజల్లార్చిపంపి వేయు చుందువు. ఇకనైన మీ వీరభద్రమనస్సు మఱలినదా? లేదా? నిష్కారణ ముగా నీ కారాగృహమున నెంతకాల ముండ గలదు! తన మూర్ఖపు పట్టుదల వీడనంతవఱకు నీ యిడుమలు తప్పవని నీవు దృఢముగా జెప్పుము.........నీ వెందుకు? నేనే చెప్పెదను. నేనే యామెమనస్సును మఱలించెదను (దగ్గఱకు జని) వీరభద్రా! మాటాడవేమి? ఎంతకాల మీ కారాగృహమున నుండ గలవు?

అన్న—ఆమెకిక్కడనే హాయిగా నున్నదట! అందుచే ప్రాణమున్నంత వఱకు నిందు లోనే యుండునట!

కొండా—నిన్ను నేనడుగలేదు. నీవుమాటాడకు. వీరభద్రా! చెప్పు—ఈపట్టిపట్టుద లతో సుకుమారమగు నీ శరీరము నేల గాసిల జేసికొనెదవు.

వీర—ఓరీ! ఈఅధికప్రసంగ మంతయు నీ కెందుకు? నీవు బ్రతికియున్నంతవఱకు — నా కేసౌఖ్యము నక్కఱలేదు. నే నిందులోనే కాలము గడిపెదను.

కొండా—వీరభద్రా! నాచావుకోరుటకు నీకేమి విషము పెట్టితినో చెప్పు—

అన్న—(చెవులు మూసికొని) రామరామ! వీరభద్రా! నాకు వైధవ్యము తెచ్చిపెట్ట కుము. నిన్ను బ్రతిమాలు కొనెదను.

కొండా—అదేమి? మధ్యను నీకేమి వైధవ్యమున్నది?

అన్న—ప్రాణేశ్వరా! మీరిట్టి యమంగళ వాక్యములచే నా మనస్సు నొప్పింపకుడు.

కొండా—ఛీ! సిగ్గుమాలిన శిఖండి! ఎన్ని చెప్పినను—నీవెనుకటి పాట నీవు మానకు న్నావు గదా!

అన్న—మీవెనుకటిపాట మీరు మానకున్నారు. నావెనుకటిపాట నేను మానకున్నాను. మన యిరువురి బుద్ధులు—నొక్కరీతిగానె ప్రకాశించుచున్నవి.

కొండా—అన్నపూర్ణా! నీ వెన్ని చెప్పినను వీరభద్రను నేను విడిచిపెట్టను.

అన్న—ప్రాణేశ్వరా! మీరెన్ని చెప్పినను నేను మిమ్ములను విడిచిపెట్టను.

కొండా—విడిచిపెట్టక నన్ను బలవంతముగా పెండ్లిచేసుకొనెదవా యేమి?

అన్న—బలవంతముగా గాదు. మి మ్మొప్పించియే పెండ్లి యాడెదను.

కొండా—లేశమైన నిష్టములేని నన్నెట్టు లొప్పింపగలవు?

అన్న—ఆశక్తి-నాయందున్నది.

కొండా--అంతశక్తిగలదాన వైనచో నింతకాలము వీరభద్రునేల యొప్పింపలేదు-

అన్న—అది నా కిష్టములేక

కొండా—ఎందుచేత?

అన్న—సవతి వచ్చునను దుఃఖముచేత-

వీర—అన్నపూర్ణా! అట్లుచీవాట్లుపెట్టి తగినట్లు బుద్ధిచెప్పుము-

కొండా—ఈచీవాట్లకు నేను భయపడు వాడనుగాను.

వీర--సిగ్గును-లజ్జను- విడిచిపెట్టినచో మూడు లోకములు జయింపవచ్చును.

కొండా మూడు లోకములుగాదు. ఒక్క నిన్నుజయించుటకే నే నారెంటిని వదలి పెట్టితిని.

వీర—తలవాచుకొన్నను-నీకీజన్మమున నిది-సాధ్యము కాదు,

కొండా—సరే! ఎవరు గెలిచెదరో నీవేచూచెదవు. తొందఱ యెందులకు.

అన్న—(నడుమకు వచ్చి) నేనే గెలిచెదను.

కొండా—నీమాట నెవ్వ రెత్తిరి? ఛీ! పో--

అన్న—(నవ్వును.)

కొండా—ఏమా పరిహాసము?

అన్న—(మఱల నవ్వును.)

కొండా—(చిరాకు పడుచు) ఇది నా కోపమునంతను తగ్గించివేయుచున్నది. ఇది సమయము కాదు. ఒంటిగ వీరభద్రునితో మాటాడెదను. (పోబోవును.)

అన్న--బావా! మాట--మాట-

కొండా--(ఆశతో వచ్చి) ఏమి రహస్యమా?

అన--ఆ--రహస్యమే--

కొండా--ఏ మా రహస్యము ?

అన్న--చెప్పనా?

కొండా-అబ్బ! ఆలస్యమేల?

అన్న--వడ్లగింజలో బియ్యపుగింజ,

కొండా—ఛీ! దుష్టురాలా నీవుండగా—నే నిక్కడికి రానేరాను,

అన్న—(నవ్వును.)

కొండా—[కోపముతో నిష్క్రమించును.]

4వ రంగము

(పురవీధిలో—వెంకన్న ప్రవేశము.)

(12వ అనుబంధము)

వెంక—అన్నపూర్ణ—విక్రమరాజును, తగులుకొని పోయింది. ఆహాహా—విక్రమరా జాడ పిల్లయిలేనా! వెంకన్న అదృష్టమే అదృష్టము—కాని, అన్నపూర్ణని మఱిగిన విక్రమరాజు ఆడదెలాగవుతాడు? కాదు—కాలేదు—అన్నపూర్ణ నానోట్లో పెద్దకరక్కాయకొట్టి విక్రమరాజు వెంటబడి లేచిపోయింది. నావోళ్లు మండు కొని పోతూంది. అన్నపూర్ణను చంపేతునా? చంపే నేమాత్రం?—విక్రమరాజు ఆడవాతాడా? కాదు—కాలేదు—నానోట్లో వెలక్కాయ—నీలచచ్చింది బతికొస్తుందా—రాదు—రాలేదు—నా నోట్లో కొబ్బరికాయు—(అదటిపడి అటునిటు జూచి) అడుగో! కొండారెడ్డి! సెబాస్! మంచి వుపాయం తోచింది. అన్నపూర్ణ—విక్రమరాజును మఱిగిందని—కొండారెడ్డి చెవులో వూదుతాను—చేయవలసిన పని ఆతడే చేస్తాడు.

(కొండారెడ్డి ప్రవేశము)

కొండా—[ఆలోచించుచు] ఈయన్నపూర్ణ యభిప్రాయము తెలియరా దయ్యెను. నాపై—మొదటినుండియు ననురాగము గలదియే; కాని—నాచిత్త మన్యథా ప్రవర్తిల్లు చున్నప్పుడు నేను దాని యనురాగము నేమిచేయ గలను? దాని ప్రాప్తమంతే—నాప్రాప్తమింతే—వీరభద్రాక్రకగ్రహణము చేసినప్పుడుగదా—నాజన్మము ధన్యమగుట! పానకములోని పుడకవలె నాకీ యన్నపూర్ణ యొకటె నడుమ దాపురించినది గదా! ఇది యెదుటనుండగా వీరభద్ర నేమనుటకును యేమి మాటాడుటకును నాకు ప్రాణసంకటముగా నున్నదే! నేనేమిచేయుదును? పోనిమ్ము—దీని మూలముననే వీరభద్రను చేజిక్కించుకొంద మను కొన్న తనకు సవతివచ్చునని దుఃఖమట—అదియును వలనుగాని పనియే యయ్యె... నిన్ను చేపట్టుదునని దీని కాళజూపి తన్మూలమున వీరభద్రను వశపఱచుకొని పిదప నన్నపూర్ణను నిరాకరింతునా? కాదు కాదు—వినలేదా—అన్నపూర్ణా నిశ్చయమును? తనకు సవతి వచ్చుటయే సమ్మతము గాదట—నన్నెటో

మెప్పించి వివాహ మాడు ధైర్యము తనకున్నదట — ఇట్టి యన్నపూర్ణ నాలంచ గొండి మాటల నేల నమ్మును? కల్ల — నాకేమార్గమును తోచుట లేదు —

(పోవుచుండగా వెంకన్న యెదురుపడును)

వెంక — (కొండారెడ్డి చుట్టును తిరిగి పాడును.)
(“అన్నపూర్ణ విక్రముల అతుకే అతుకూ” అను వెనుకటిరీతిగా)

కొండా — వెంకన్నా ! ఇదియేమి? ఆనందముతో నెగురుచున్నావు?

వెంక — (అన్నపూర్ణ విక్రముల అని పాడుచుండును.)

కొండా — (మెడపట్టుకొని) వెంకన్నా ! నీకు మతిపోయినదా యేమి? అన్నపూర్ణా యనుచున్నావు... విక్రమురా అనుచున్నావు... అదియేమి?

వెంక — ఓహోహో ! కొండారెడ్డిగారూ ! ఆహాహా ! ఏమిచూపు చూచానయ్యా ! చూపన్న చూపా ! బలేచూపు.

కొండా — ఓరీ ! ముసలి కోతి_అరవ నాటకములోని హాస్యగానివలె నూరక అభిన యించెద వేమి? నీ యభినయము పాడుగాను ఏదో తెల్పు.

వెంక — కాశీ అన్నపూర్ణదేవిగారి ప్రేమసంతర్పణ.

కొండా — కాశీఅన్నపూర్ణ యెవరు? మన అన్నపూర్ణయేనా!

వెంక — ఇంకెక్కడి యన్నపూర్ణ?

కొండా — ఏమీ?

వెంక — [మరల“అన్నపూర్ణ విక్రముల” అనుపాటపాడుచు ఎగురును.]

కొండా — [వెంకన్న గొంతు పట్టుకొని] తులువా నాతో పరిహాస మేమి? నిజము చెప్పెదవా లేదా?

వెంక — అయ్యయ్యో ! చెప్పుచుండగా నన్ను చంపవచ్చెద వేమి?

కొండా — నీవు చెప్పినది నిజమేనా?

వెంక — అబద్ధము లాడుటకు నేనింకను బ్రతికి ప్రఖ్యాతి నందుదునా ముసలి ముండ వాడను.

కొండా — అట్లయిన అన్నపూర్ణా విక్రమరాజులకు సంబంధమనుమాట నిజమా?

వెంక — నాకన్నులతో జూచిన విషయ మబద్ధ మెట్లగును?

కొండా — అదే చెప్పవలెను. నీవేమి చూచితివి?

వెంక — నడువీధిలో — నాయెదుట — నిర్భయముగా — అన్నపూర్ణ విక్రమరాజును “ప్రాణేశ్వరా” యనిపిలచి కౌగిలించుకొన్నది. అడ్డముపోగా నన్నిద్దఱును కలసి, చిదుకగొట్టినారు.

కొండా__నేను నమ్మను. అన్నపూర్ణయేమి? నాపై మోహమున జచ్చిపోవు నన్నపూర్ణయేమి? ఆడుమొగపు విక్రమునేమి? వరించుట యేమి?

వెంక__నీవు నమ్మకున్న - నేను వారియింటికి తీసుకొనిపోయి చూపుదును.

కొండా__ఏమి? అన్నపూర్ణ విక్రముని వలచినదా? ఔరా! నాపై నెంత ప్రేమయున్నట్లు నటింపుచు వచ్చె? నేను దీనిమాటలను పూర్ణముగా నమ్మితిని. పోనిమ్ము- దీనికి విక్రముడు ప్రియదర్శనుడయ్యె నను కొందమన్న - వాని మొగమున నబలాత్వముదప్ప - పౌరుషమే కానరాదే........ఔను నాకీ విషయమున సందేహమేల? ప్రేమ గుడ్డిదిగదా!

సీ. అమితమహాధనమున కాశించు నొక్కతె
మొగమునందముఁ గాంచి మురియు నొకతె
కేరడంబులు గాంచి కిచకిచ మనునొక్కతె
సిగమల్లెపూలకై చెలఁగు నొకతె
ఆడంగితనమును హర్షించు నొక్కతె
సంగీత మాలించి పొంగునొకతె
చొల్లుడాబులు విని యుల్లసిల్లునొకత్తె
నడకతీవినిఁ జూచి మిడుకు నొకతె

గీ. ముంగురులు గిరజాలకై మురియు నొకతె
నాటకపు వేషమునఁ గన్గీటు నొకతె
వెఱ్ఱివాని నవ్వులకును వెలఁది ప్రేమ
కెంత తలచింపుకొనినను హేతువున్నె!

(వెంకన్నతో నిష్క్రమించును)

---

౬ రంగము

అన్నపూర్ణ యిల్లు

విక్రమరాజు__(తలుపు తట్టుచు) ప్రాణేశ్వరీ! ప్రాణేశ్వరీ!

అన్న--(తెరలో) ఆ! ఇదిగో__వచ్చె--వచ్చె.

(కొండారెడ్డి వెంకన్న ప్రవేశించి చాటున నిలతురు.)

కొండా__చూచితివా! వెంకన్నా! ఆదుష్టు డిక్కడికే వచ్చినాడు.

వెంక__అదృష్టుడు వచ్చుటే కాదు. అదృష్టయు రానున్నది.

(తెలుపు తెఱువబడును.)

కొండా__(కోపము నభినయించును.)

వెంక__(ఊరకుండు మని నివారించును.)

విక్ర__ఏ మడుగుచున్నావు? ఎప్పుడు వచ్చితిననియా? నేటి మధ్యాహ్నముననే వచ్చితిని. రాజుగారిని సందర్శించి చెప్పవలసిన మాటలుచెప్పి యాలస్యమైనచో నీ కేమి కోపమువచ్చునో యని వచ్చినాను.

అన్న__ఎంత భయము! పాపము! నాభయముచేతనే యిట్లు శుష్కించిపోవుచున్నావు కాబోలును.

విక్ర__ఔను__నిజముగా నట్లే__నీవు నన్ను పెండ్లాడెదవో లేదో యను విచారము చేతనే నిరంతరము నిట్లు__శుష్కించి పోవుచున్నాను.

అన్న__ఆలాగుననా? అబ్బ! ఇంతలోనే యెంత గడుసుదనము నేర్చుకొంటివి. (ముద్దిడుకొనును.)

కొండా__(తలకొట్టుకొని) ఆహాహా! ఎంత దుర్భ్రము! ఎంత దుర్భ్రము!! ఆడు ముండలను నమ్మి చెడిన యధమాధములలో నే నొకండ నైతినా! నా తెలివి యిపుడేమి పనికివచ్చినది? ఎన్నెన్ని కొంపలనైన నొక్క కొఱవితో గాల్చగల జగజ్జంతలు గద! వీరు!

గీ. ఒక్కనికిఁ గన్నులను సంజ్ఞ; ఒకని కతిర
హాస్యముగు వార్త; ఒకని కత్యంత ప్రీతి
యొక్కనికి బాసఁజేసి వేఱొకనిఁ గూడి
కల్లలకు నిల్లుగద యుర్వి కమలముఖులు.

వెంకన్నా! నే నీ దృశ్యమును జూడలేకున్నాను. ఈ విక్రమరాజును, జూచిన నాశరీరము తపించుకొని పోవుచున్నది. నాకు ప్రతిస్పర్థిగా వీ డెక్కడ దాపురించెను. వీని నిప్పుడే చంపకున్న నాకు శాంతములేదు.

వెంక__అయ్యయ్యో! మీ రాలోచన లేక తొందఱ పడుచున్నారు. మీరు విక్రముని చంపినంతమాత్రమున నన్నపూర్ణ సమ్మతించునా? అంకుమగనిని మఱిగిన దానిని కుళ్ళిన శరీరభాగమునువలె__కోసివేయ వలయును గాని... ..

కొండా__ఉండుండు__మఱల నేదో శృంగార ప్రబంధమును విప్పినారు.

అన్న__విక్రమా! నీవు మాధవపురమున కేగి వచ్చులోపల నిన్ను జూచి యెందఱు కన్యలు మోహించిరో చెప్పు.

విక్ర—నేనుచెప్పను; నీవు నన్ను పెండ్లియాడెదవా లేదా? లేనియెడల నిదిగో కత్తి; చూఁడు—

అన్న—(నవ్వుచు) ఓహో—నీ ధైర్యమునకు తోడుగా—నీవద్ద కత్తిగూడ నున్నదా? నీ కిది యెవ్వ రిచ్చినారు?

విక్ర—మహారాజగు సనపాతనాయఁడు.

అన్న—సరేకాని మన మిదివఱలో ననుకొన్న కార్యమును గూర్చి యెప్పుడు?

విక్ర—చెప్పెదను; భోజనమునైన పిదప-మనమిరువురమును పండుకొని సావకాశమున మాటలాడుకొనవచ్చును; లోపలకురమ్ము.

(ముందు తెరవ్రాలును)

కొండా—(విచారముతో కూర్చుండును)

వెంక—కొండారెడ్డిగారూ! ఇక్కడ వీధిలో కూలఁబడితిరేమి? ఇంటికిఁ బోవుదము రండు.

కొండా—నేనురాను; నీవు పో—

వెంక—మీ గౌరవమేమి? మీయధికారమేమి? మీరిట్లు నడువీధిలో కూర్చుండిన నవ్వులాటగా నుండదా!

కొండా—నన్నిప్పు డెక్కడికి రమ్మనెదవు?

వెంక—మీయింటికి

కొండా—నా కింట నేమున్నది?

వెంక—ఇక్కడమాత్ర మేమున్నది?

కొండా—ఇక్కడను లేదు—ఇంటను లేదు—ఎక్కడను లేదు. నావ్యవహార మంతయు గందరగోళమునఁ బడిపోయినది. చల్లని గాలివచ్చుచోటికిఁబోయి యీరాత్రి గడపి వచ్చెదను. నీవింటికిఁ బొమ్ము.

వెంక—ఒంటరిగఁ దిఱిగెదరా—ఈరాత్రి—అయ్యయ్యో! అమావాస్య చీకటియే—పామో—తేలో—

కొండా—నీవునన్ను మఱింత యల్లరిచేయుచున్నావు. వెళ్లు. (లేచినడచును)

వెంక—(పోవుచుఁదనలో) అది కాళ్లపైఁ బడినన్నాళ్లు కాలఁదన్నినాఁడు—మించి పోయిన తరువాత—మిడుకుచున్నాఁడు.

కొండా—వెంకన్నా! ఇటురా—ఈపాదరక్షలు నాగమనము నాటంక పఱచుచున్నవి. నాకీ యుత్తరీయమువలన చెమ్మటపోయుచున్నది—దీనినిఁ గొని పోయి నాయింటనుంపుము—ఇంకొకమాట—ఈచీటినిఁ గొనిపోయి కారాగృహాధికారి కిచ్చి వీరభద్రిను విడుదలజేయుమని చెప్పుము. (వ్రాసియిచ్చును.)

వెంక—అయ్యయ్యో! వీరభద్రినే! కొండారెడ్డిగారూ! మీకినాడు వెఱ్ఱియెత్తినదాయేమి?

కొండా—దుర్మార్గుఁడా! నీకదియేల? వెళ్లెదవా! లేదా?

వెంక—(భయముతో నిష్క్రమించును.)

కొండా — (తలపంకించుచు) ఛీ! ఛీ! ప్రపంచ మింత కపటభూయిష్ఠమని యెఱుంగక మూఢుఁడనై చెడితిని. ఎన్ని యిచ్చకములు ఎన్ని నైచ్యాను సంధానములు — ఎన్ని పరిహాసము లాడి తుదకట్టి జారిణీకృత్యమునకుఁ బాలుపడినది! పరమేశ్వరా! నన్నిట్టి భయంకర నారీపిశాచముల బారింబడకుండఁ గాపాడుము. ఇట్టి ప్రేమయుండే ఇట్టి భీకరమగు మోసము సంఛన్నమై యున్నప్పుడిఁక మిగత యాఁడువాండ్ర లెక్కయేమి? ప్రపంచమున సత్యప్రవర్తనము గల యాఁడుది లేదు — లేదు — ఇది నిర్ధారణము — నిస్సంశయము — ప్రణయమా! నీకొక నమస్కారము — నేనీ జగమున మరణించు నందాక స్త్రీజాతిని విశ్వసింపను — విశ్వసింపను. వీరభద్రియు నన్నపూర్ణయు నేమైనననుగుదురు గాక వారి ప్రశంస నాకు వలదు — వలదు. నేను వివాహమాడక బ్రహ్మచారినై యుందును గాక! ఓ ప్రపంచ జనులారా! మీరందఱును నావలెనే — ఆ జాతిని నమ్మి మోసపోక మెలఁకువగలిగి ప్రవర్తింపుఁడు — ఈ పయోముఖ విషకుంభముల పాలికిఁ బోకుఁడు. ఈ తృణాచ్ఛన్న మహాగర్తములలోఁ గూలకుఁడు. ఈ తేనెపూసిన కత్తులను తాకకుఁడు. ఈ కప్పుకూత పాములనోట బడకుఁడు. ఈ గోముఖవ్యాఘ్రముల దరియకుఁడు. జాగ్రత్త! జాగ్రత్త!! జాగ్రత్త!!!

సీ. మగఁడు నిద్రింప మాఱుమగనితో నేకశ
య్యనె మారవిక్రీడ లాడువారు
పరపూరుషులకయి ప్రాకులాడుచు విష
మిచ్చి భర్తల మడియించువారు
పతిని బొమ్మనుఁజేసి పరులతో నాతని
యెదుటనే బూతులు వదరువారు
వంటయింటికి భర్త నంటించి వాకిటఁ
జేరి కచేరీలు సేయువారు

గీ. సదయులో భర్తలనుఁ గొట్టి శక్తులట్టు
లిల్లు తలకెత్తుకొని బిగ్గ నేడ్చువారు
శంకిణీజాతిముండల సరసఁబోక
మేలుకొనరయ్య! మనరయ్య! మిత్రులార!!

(నిష్క్రమించును.)

చతుర్థాంకము సంపూర్ణము.

ధరణికోట

— రెడ్డిప్రభుల సంగ్రామకథ —

పంచమాంకము

1వ రంగము

[రాచకొండలో నొక గృహము.]

[పఠానువేషములతో ఖడ్గనారాయణ, మల్లినాథ, కృష్ణరాజులు ప్ర॥

ఖడ్గ__మిత్రులారా! ఈపఠాణీ వేషములవలన మనము__మన నిజాకృతులు గుఱుతింపఁబడని చందమున ననపోతనాయని వంచించి యాతనివద్దనే__సేనాధిపతులమై మిగుల ప్రాపకము సంపాదించుకొని కృతార్థులమైతిమిగదా! ఇఁకమన చాతుర్యముచే కొండారెడ్డికిని అనపోతనాయనికిని విరోధముఁ గల్పింపఁ గల్గితిమా మనకోరిక పరిపూర్ణమందినట్లే.

కృష్ణ__అందులకు వేంకన్నగాడి సహాయముం గొనుట శ్రేయము. మొన్న నొకనాడు నేను వానికి కొంచెము సురారసమునిచ్చి ప్రేలించితిని. సురగాని ధనముగాని, యొక పడుచుపిల్లగాని, వానికి దొఱికినచో నెంతపనినైనఁ జేయుటకు వెనుదీయఁడు.

ఖడ్గ__అట్లయిన నీ మూఁడింటిచేతను వానిని వశపఱచుకొందము.

మల్లి__ఆసంగతి గుఱించియే రెండు సారాయిబుడ్లను సిద్ధపఱచి యుంటిని.

ఖడ్గ__మల్లినాథా! నీవు బుద్ధిశాలి వగుదువు.

కృష్ణ__అడుగో__అనుకొన్నవేళకు వెంకన్నయు నిట్లే వచ్చుచున్నాఁడు. మనము కార్యారంభ మిప్పుడే చేయవచ్చును.

(పాదరక్షలును, ఉత్తరీయమును, చేతఁ బట్టుకొని వెంకన్న ప్రవేశము.)

వెంక__పఠాణీసాహెబులకు సలాములు__ఇక్కడ నేదో పనిమీద నున్నట్లున్నారు.

ఖడ్గ__ఏమున్నది! వెంకన్నా! కొంచెము హుషారుకొఱకు మధురసము సేవించుచున్నాము.

మల్లి__(బుడ్డిని బయటకుఁదీయును.)

వెంక__(గుటుకలు మ్రింగి) దండుగానే వుందే!

కృష్ణ—ఇది రెండవది—ఒకటి యిదివఱ కూడ చేసినాము,

మల్లి—వెంకన్న కలవాటు లేదు కాఁబోలును.

వెంక—ఆఁ—అలవాట్ల కెక్కడికి లెండి! మీవంటి గొప్ప వా రనుగ్రహిస్తే అప్పు డప్పుడు—ఎఱుఁగరూ?

ఖడ్గ—అట్లయిన మొగమాటము లెందులకూ? మఱి రా,

వెంక—కానీయండి—కానీయండి—మీరంతా ఐనాక—అడుగున మిగిలితే—ఒక్క చుక్క—మీదాసుఁడు కూడా గొంతుక జారుస్తాఁడు,

మల్లి—మాదంతా అయిపోయింది. ఇదంతా నీకోసమే! ఇదు రా.

కృష్ణ—వెంకన్న కీ యొక్క బుడ్డి చాలదనుకుంటాను.

వెంక—ఏంజేస్తాము—ఏదో! అంతేచాలులెండి

ఖడ్గ—అంత చాలీచాలని వ్యవహార మెందుకు మేము పరాణీలము—తెలిసినదా? ఇంటిలో నిట్టి వింకను పీపాలతో మూల్గుచున్నవి, నీయిష్టము వచ్చినంత త్రాగవోయ్.

వెంక—ఇవ్వాళ నే నేదో నక్కని త్రొక్కివచ్చుంటాను [తీసికొని త్రాగుచు] వారెవా! ఎంతగాటు—ఎంత కమ్మదనం_మంచి యిప్పపువ్వు సారాలాగుందిరా బాబు............ఎన్నాళ్ళనుంచో కొండారెడ్డిగారి దగ్గఱున్నాను. గాని నవాబుసాహెబులూ—వారెప్పుడూ యింతనుజా ఐన గొంతుతడి చేయించ లేదంటే నమ్మండి.

ఖడ్గ—కొండారెడ్డి యిప్పింపకున్న నేమి? మీ రాజుగారి కభ్యాసమే కదా!

వెంక—రాజుగారా? ఆఁ—ఏమితాగడం లెండి, బోలెడు డబ్బు తగలబెట్టి విదేశపు సారాయి కొంటాఁడు. అరబుడ్డితో హాత మైపోతాడు. (నిషాచేత తూలుచు చేతిలోని పాదరక్షలను ఉత్తరీయమును క్రిందబడవేసి మఱలతీసి చేతఁబట్టుకొని) కొండారెడ్డి చంపేస్తాఁడు బాబూ వెళ్ళాలి—ఇక సెలవు.

ఖడ్గ—వెంకన్నా ఏమంత తొందఱ? కొండారెడ్డి నిన్నేమి సేయఁగలఁడు?

మల్లి—(మఱియొక బుడ్డిని విప్పుచుండును.)

వెంక—(బుడ్డివంక చూచి గుటకలు మ్రింగుచు) ఏమనడానికి నేనాతని కేమిహాని చేశాను గాని............బాబూ! అదికూడా యిందొకటి రక మేనా క్రొత్తదా?

ఖడ్గ—రుచి చూడవోయ్ నీ కష్యంతర మేమిటి?

మల్లి—(ఇచ్చును.)

వెంక—(త్రాగి హుషారిచే)

పాట

కల్లేతాగాలె వోరెల్లిగా ॥క॥
సారాయి మనకీ సరిపడదురా ॥క॥
కట్టుకల్లు ఫస్టుకలాస్ సిట్టుకల్లు నాన్ సెన్సు!
బ్రాండి విస్కీ దీనికాడ బలాదూర్ మజా వార్ ॥క॥

ఖడ్గ—(అపహరించి) కృష్ణరాజా! వీనికి కైపు తలకెక్కినది. మిగత యాశలను రెంటిని తెలివి యుండఁగనే చూపినచో వీనిచే కైపుమోపున నెంతపని యైన చేయింప వచ్చును.

కృష్ణ—(అప॥) ఔను (ప్రకాశముగ) వెంకన్నా! ఈరత్నహారమును చూడుఁడు. ఇది నీముసలి గడ్డమునకు క్రిందుగా మంచి యందమునిచ్చును సుమా!

వెంక—అబ్బో!—ఇది నాకెందుల కయ్యా! గొప్ప మహారాజులు వేసికొనేది!

మల్లి—కాదు; కాదు; వెంకన్నా! నీవు పెండ్లికొడుకవు కాబోవుచున్నావు; గనుక—నీకిది తగినదే,

వెంక—పెండ్లికొడుకా! అబ్బో—అబ్బో—పిల్లెక్కడిది?

మల్లి—ఒక్కపిల్లమాత్రమే యనుకొన్నావా! రెండువేల రూపాయలతో ఒక పీపా సారాయితో నీకొక పిల్లను పెండ్లిచేయఁ దలఁచినాము.

వెంక—హత్తేరే—అదృష్టమంటే విష్ణుచక్రంలాగ—ఆలా—గిఱ్ఱున తిరగాలె. పఠాణీ బాబులూ—అయితే ఈవుత్తరీయం—చెప్పులూ—. కొండారెడ్డి కొంపలో పారేసి పెళ్ళికొడుకునై వస్తాను.

ఖడ్గ—వెంకన్నా! ఈచెప్పులెవ్వరివి? ఉత్తరీయ మెవ్వరిది?

వెంక—కొండారెడ్డివి.

ఖడ్గ—అతని యిల్లు దూరమా దగ్గరా?

వెంక—కొంచెం దూరఁపుమాటే—

ఖడ్గ—ఐతేవద్దు—పెళ్ళిముహూర్తమిఁక నెంతోసేపులేదు. ఈసమీపమం దెవ్వరి యిల్లున్నది?

వెంక—రాణిగారి అంతఃపుర మిక్కడికి దగ్గర

ఖడ్గ—సరే! నీవు ప్రస్తుత మీ చెప్పులను ఉత్తరీయమును. రాణి యంతఃపురమునం దుంచుము. కొండారెడ్డిదిగాని మఱియొకరిదిగాని మంచియంగరఖాయున్నదా?

వెంక__ఓ! కొండారెడ్డిదే యున్నది. ఐతే__కొంచెము వ్రాసినది చాకలికి వేయు మనఁగా__నావద్ద నుంచితిని.

ఖడ్గ__వ్రాసిన నేమిలే! దానిని నీవు తోడుకొని పెండ్లికొడుకువై రాణిగారి యింట నుండుము. మేమచ్చటికి వచ్చి నీకు పెండ్లిచేయుదుము.

వెంక__రాణి కోపపడితే?

ఖడ్గ__వెఱ్ఱివాఁడా! రాణియే__తానొక పిల్లను పెంచి నీకిప్పుడు పెండ్లి చేయనున్నది.

వెంక__మీ రక్కడి కెలావస్తారు? రాణికి ఘోషాకదా!

ఖడ్గ__నీకెందుకు నీవు వెళ్లుదూ!__మేము క్షణములో వచ్చెదము.

వెంక__ఓ! ఐఁతేక్షణం...(ఎగురుచు) పెళ్ళికొడుకనౌతాఁ__పెళ్ళిచేసుకుంటాఁ__పిల్లల్ని జల్లల్ని__పోషించుకుంటాఁ__ (నిష్క్రమించును.)

ఖడ్గ__మిత్రులారా!

గీ వంచనమున మనకు వశంవదయ్యె వెంకన్న
తంత్రములనుఁ బన్ని ధరణినాథు
మనసుమెచ్చి రాణికిని కొండరెడ్డికి
అంతఁ గూర్చి పెలయు; నింక మీఁద.

(అందఱు నిష్క్రమింతురు.)

2వ రంగము.

(అనపోతనాయఁడు విశ్రాంతిమందిరమున సారాయి ముందుంచుకొనిప్రవేశము)!

(33వ అనుబంధము.

అన__(త్రాగబోవును)

(పఠాణీలు ముగ్గురు ప్ర॥)

ముగ్గు...సలాము...రాజచంద్రమా!

అన__(సత్వరముగ బుడ్డినిదాఁచి) సలాం—పఠాణీలు రండు__కూర్చుండుడు__మీకు సేమమా

ఖడ్గ__మాక్షేమము తమ క్షేమము తరువాతదిగదా?

అన__నాక్షేమమున కిప్పుడేమి కొఱఁత?

ముగ్గు__(మొగములు చూచుకొని నవ్వుకొందురు)

అన__నన్నుఁగూర్చి మీ రిట్లేల నవ్వుకొందురు?

ఖడ్గ__మహాప్రభువు చిత్త మెట్టుమసలిన సేవకు లట్లు వర్తింపవలసిన వారే కదా!__ మంచిదైనను చెడ్డదైనను తమకు వచియించుటకు మేము శక్తుల మగుదుమా!

అన__మిత్రులారా! మీరు నావద్ద ప్రవేశించినప్పటినుండియు__నేను మిమ్ములను పరిజనులను వలె చూడక నా ప్రాణమిత్రులను వలెనే చూచుచుంటి నే__నా శ్రేయము నభిలషించి వచించుపట్ల__మీకు సందేహమేల?

మల్లి__సందేహమన్న__అంతయు సందేహమే! ఏమందురా!

గీ. ప్రభుల చిత్తంబు లిచ్ఛాప్రవర్తనంబు
లగుట కనుగల్గి మెలఁగంగ నగును మాకు
సర్పములతోటి చెలిమి గా స్వామి చనువు
ప్రభువు చిత్తంబు నీరదవర్ణసమము.

అన__మీ మాటలనుఁ బట్టి చూడగా__నేను కన్నులు మూసికొని యంధుఁడనై__నాకు జఱుగుచున్న మహాద్రోహమును దేనినో__యెఱుంగక సంచరించుచున్నటును__దాని నెఱింగిన మీరు నా శ్రేయమునుఁ గోరి కొంతయు, నాకు భీతిల్లి కొంతయు, చెప్పుటకును, మానుటకునుఁ గూడ నోరాడక తల్లడిల్లుచున్నారనియు నాకుఁ దోఁచుచున్నది. విశ్వాసపాత్రులైన మీరే__నా యమానుషము నిట్లు__దాఁచినప్పుడు నా హితమును గోరువారిక నెవ్వ రుందురు! కావున ఈ గర్భితమైన భయంకర రహస్యమును నాకు మీరు తెలుపక తప్పదు.

ఖడ్గ__రాజేంద్రా! అమానుష మేమో కల్గుచునేయున్నది, చెప్పక తప్పదని మేమెఱుఁగని విషయమును గాదు. ఐనను-మాకు తమరు ప్రభువులుగాక మిత్రులైనచో నీపాటికి చెప్పిమే యుందుము. ఏమందురా__

గీ. సహజముగ ద్రోహి, యనృతవచస్కుఁ డగును;
తన, యకార్య మతఁడు క్రమ్ముకొనఁ దలంచి
కల్లలనుఁబల్కి మాపై నఘంబు మోపఁ
జేయునదియేమి? మాచేతి శిక్షతప్ప__

అన__ప్రాణులారా! మొలుత నుండియు, మీసత్ప్రవర్తనమును, కన్నులారఁ గనుచున్న నే నెవ్వని మాటలతో నమ్మి__మీపై తప్పు దలంతునా? మీరు నాకు సప్రమాణముగ వాని యపరాధమును నిరూపింపుఁడు__వానిని ఋజువు చేయుఁడు. అట్టి ద్రోహిని నిలువునఁ జీల్తునుగాని__

(34వ అనుబంధము.)

మల్లి—మహారాజా! ఆతఁడు మా కన్న పూర్వమునుండియు తమ్ముఁ గొల్చుచున్న వాఁడు గదా! వాని మాటలయెదుట_మామాటలు పాటియగునా?

[illegible]—అట్లయిన నావద్ద పూర్వమునుండి యున్నవాఁడే నాకు ద్రోహము దలపెట్టినాఁడా!

ఖడ్గ—మహారాజా! నూతనుల కంతటి సాహస ముండునా?

గీ. మృగయునకుఁ గాక మృగమర్మ మెఱుఁగ బనునె?
జాలరికిఁ గాని తెలియునే జలచరముల
యునికి? రాజాశ్రితుఁడు గాక యున్న రాజ్య
మర్మము లెఱుంగఁబోలునే మానవేంద్ర!

అన—నా యాశ్రితులలోననే, నాకు ద్రోహమును సంకల్పించు వారు గలరా! మిత్రులారా! నేనింత కాలమునుండియు, నొక ద్రోహిని, మహా విశ్వాసపాత్రుఁడని యెంచి మోసపోయితినా?

మల్లి—రాజేంద్రా! అది ప్రకృతి ధర్మమే కదా? ఆశ్చర్యమేమి?

గీ. వేశ్యనే నమ్మ; నతియని విటుఁడు సతము
అనిమిషము నమ్మ--గాలంపు టామిషమునె
జనకుఁ, డని నమ్మ; గటిక వానినె యజంబు
పృథ్వినాథుఁడు ద్రోహినే విశ్వసించు.

[illegible]—మీ యుపన్యాసముల నింక చాలించి సత్వరము వాఁడెవ్వఁడో--చెప్పెదరా లేదా?

ఖడ్గ—మహాప్రభూ! మేమొక ప్రశ్న వేసెదము. మాసాహసమును మన్నించి యుత్తర మిచ్చెదరా?

అన—ఆఁ—అడుగ వచ్చును.

ఖడ్గ—కాకులకును గ్రుడ్డగూబలకును మైత్రియేనా?

అన—మైత్రియెక్కడిది! బద్ధ విరోధమే కాదా?

ఖడ్గ—అట్టి బద్ధవిరోధముకల గ్రుడ్లగూబకు అర్ధరాత్రి తన వృక్షమున చోటొసంగిన కాకి నే మనవలెను!

అన—బుద్ధిలేని దనవలెను.

ఖడ్గ—క్షమింపుఁడు. మీకును రెడ్లకునో?

అన—నీ వెఱుంగవా? మాకును. రెడ్లకును, నడుమ పచ్చిగడ్డివేసిన భగ్గున మండి పోవును గాదా!

ఖడ్గ — అట్టి రెడ్లను విశ్వసించి తమరు చేరనీయ వచ్చునా?

అన — అట్లు నావద్ద చేరి నాకు ద్రోహము సల్పఁబూని వీరారెడ్డికి శిక్షయైనది గాదా?

ఖడ్గ — ఇంకెవ్వఁడును లేరా?

అన — కొండారెడ్డి యున్నాఁడు.

ఖడ్గ — రాజేంద్రా! తెలియక యడుగుచున్నాను. మీ రాచవా రెవ్వరైన రెడ్లను గొలుచుచున్నారా!

అన — లేదు.

ఖడ్గ — అట్లయిన నాతఁడు మీ పక్షమందేల చేరెనో విచారింపక, మన్నించి యధికార మీఁ దవచ్చునా?

అన — ఏమనేమి! అతఁడేమైన నా రాజ్యమునకును నాకును ద్రోహము చేయనున్నాఁడా?

ఖడ్గ — రాజ్యమునకే యననేల.........రాజేంద్రా! అంతఃపుర రక్షణమునందలి భారము నెవ్వరిపై నుంచినారు?

అన — కొండారెడ్డిపైననే.

ఖడ్గ — వెంకన్నకును, అతనికిని శత్రుత్వమా!

అన — కాదు. వాఁ డాతనికిని నాకునుఁ గూడ నమ్మిన బంటు.

ఖడ్గ — వాఁ డంతఃపురమున నిరాటంకముగఁ దిరుగునా!

అన — ఆఁ వృద్ధుఁడగుట చేత.

ఖడ్గ — కొండారెడ్డి కంతఃపుర సంబంధమును వదలించిన వచ్చు నపాయమేమి?

అన — ఉష్! ఏరాణీ! ఏమి నీ సంభాషణము? వాఁ డంతఃపురమున నేమి చేయుచుండెనో తెలుపుము. శిక్షింతును. వాఁడు దేనినైన దోఁచుకొనెనా?

ఖడ్గ — మహాప్రభూ! ఎవ్వరికో యుంచుకొనిన మాకెంత దుఃఖమేల?

అన — ఆఁ — ఆఁ — నాభార్యనే యుంచుకొనెనా?

ఖడ్గ — ఆమాటను మేము చెప్పుటకు సాహసింపక దాఁచినంతమాత్రమున దొంగతనమును, ఆఁగకుతనమును, దాగునవియా రాజేంద్రా!

అన — (ఆలోచించి తలపంకించి) నే నిది నమ్మను. నే నిది నమ్మను —

గీ. ఎన్నిదినములనుండియో యితఁడు నాకు
జేసిన మహోపచారంబు మఱువఁ గలనె?
యిపుడు నాసతితోడ వాఁ డిట్లొనర్చె
ననిన, నమ్మకయుండె మదాత్మ, హాతుఁడ!

ఖడ్గ — మహారాజా! "ద్రోహినే నమ్ము మనుజనాథుండు" డని మే మన్నమాట కిప్పుడె

తాన్ప్రాణము గంటిమి. మాకేల ? మిత్రులారా! రండు పోవుదము__ ఈ యమానుషము మా తురకలలో జరిగిన నుప్పుపాతిక వేయింపమా ?

(ముగ్గురు పోఁబోవుదురు.)

అన__నిలుఁడు. మీ రెక్కడికి బోయెదరు ? వాఁడు ద్రోహియగునో కాదో__నా కెఱిఁగింపుఁడు.

ముగ్గురు__(35 వ అనుబంధము.)

ఖడ్గ__అగునని కాదని, యిప్పుడీ వితర్క మేల?

అన__అట్లయిన, మాకు నిదర్శనముఁ జూపఁ గలరా?

ఖడ్గ__దేవిగారి యంతఃపురమున కిప్పుడే రావచ్చును.

అన__అట్లయిన రెండు. (అందరు నిష్క్రమింతురు.)

3వ రంగము

(రాణి యంతఃపురము.)

(రాణి నిద్రించుచుండును; పెండ్లికొడుకు వేషముతో కొండారెడ్డి యంగరఖా తొడుగుకొని వెంకన్న ప్రవేశము.)

వెంక__రాణిగారు నిద్రపోవుచున్నారు. కొండారెడ్డి యొ త్తరీయమును పాదరక్షలు నిందుంచెదను. కొండారెడి యంగరఖా తొడుగుకొని నే నిప్పుడు పడుచు పెండ్లికొడుక నైతిని. పఠాణీలు వచ్చినవెనుక రాణిగారిని లేపవచ్చును. నేనును కొంచె మిచ్చట నడుము వాల్చెదను. (పరుండును.)

(మల్లినాథుఁడు శీఘ్రముగ ప్రవేశము.)

మల్లి—(వెంకన్నను లేపి) వెంకన్నా ! రాజుగారు వచ్చుచున్నారు. నీ యంగరఖాను__ పెండ్లికొడుకు వేషమునుఁ జూచి యాగ్రహింతురు. పారిపొమ్ము.

వెంక__(త త్తర పడుచున్నాడు.)

మల్లి__ఈ గవాక్షమునుండి పారిపొమ్ము.

వెంక__(పారిపోవుచుండును.)

(అన_పోత, ఖడ్గనారాయణ కృష్ణరాజులు ప్రవేశము.)

ఖడ్గ__(రాజునకు వెంకన్న పారిపోవుచుండగా కాన్పించు వెనుక భాగమును పాద రక్షలు__ఉ త్తరీయమును చూపును.)

పఠాణీలు ముగ్గురు__(నిష్క్రమించును.)

అన_(రాణిని నిద్ర లేపి) ఓసీ! కులటా! ఏటికి దొంగనిద్ర పోయెదవు? లెమ్ము.

రాణి__ఏమిది ? అర్ధరాత్రమున నాగ్రహముతో వచ్చినారు ?

అన__ ఆగ్రహమా?_ఆగ్రహము నీకు పట్టుటచేత వచ్చిన దాగ్రహము.
రాణి__గ్రహమేమి? ఈ క్రోధమేమి?
అన__ఛీ! కులటా! ఎఱుఁగనట్లు నటింపనేల?

గీ. కులట! నే జచ్చితినటంచు దలఁచినావొ
కొండరెడ్డి నీ పల్లెలో బందియుండఁ
గులుకుచుఁ బతివ్రతవిధానఁ బలికెదవా!
నిలువు మిఁక సిగ్గుఁ గోసి కండలుగఁ జేతు.

రాణి__హరిహరీ! ఎంత పాపపు దినము!

అన__నీ పాపపుఁగోట హరినామ స్మరణముకూడనా? పాంసులా! కొండారెడ్డి యుత్తరీయమును పాదరక్షలు నిందేల యున్నవి?

రాణి__నేనేమి యెఱుఁగుదును?

అన__కొండారెడ్డి యిప్పుడు గవాక్షద్వారంబునఁ బారిపోవుచుండఁగా నేను చూడలేదనుకొంటివా?

రాణి__ఛీ! ఛీ! ఎంత యసభ్యాలాపములు! మధుసంబేష్టైన సేవించితిరాయేమి?

అన__ఏమంటివే! దుష్టురాలా! నేను త్రాగివచ్చి నిన్ను తిట్టుచుంటి ననుచుంటివా! నీ జారిణీత్వము నేల క్రమ్ముకొనెదవు? నీకు వానితో నేటి సంబంధము?

([illegible])

రాణి__నాకేమి సంబంధ మాతనితో?__నాకీ తగ్గనెగ్గనము లేమి తెలియును?

అన__తెలియదా! తెలియదా! నిన్ను ఖండించినఁ దెలియును ఇటు రమ్ము. నిన్ను వదలను (జుట్టుపట్టుకొని)

గీ. ఇంత దుష్కార్య మొనరించి హీనజాతి
యందయినఁ గల్గఁబోవదో యధమురాల!
రాచకులమునఁ బుట్టి దుర్గతిని నాకు
గౌరవము గంగఁగల్పితే కానుబుద్ధి!!

రాణి—(వదలించుకొని) ఓ బుద్ధిహీన నరపాలాధమా! ఏమి నీ యున్మత్తత! ఎవఁడో చేసిన మోసమునఁబడి నన్నేల వృథానిందఁ గావింతువు? ఛీ! ఇట్టి నీకా__ రాజ్యపాలనము! నీవంటి యధమాధమునకా నేను సతిని! పాము__నీకు జ్ఞానమెక్కడిది? నీకు రాజ్యమేలు శక్తిలేకున్న నేను సర్వకార్యములను సమర్థించుకొందునులే! త్రాగి పరుండుము. నీ మొగము చూడరాదు, నీతో నేమి?

[నిష్క్రమించును.)

అన__ (రోష విషాదములతో కూర్చుండి) నా మతి చెడిపోయినది ! నాకు వెఱ్ఱియెత్తినది. ఏమి యీ కల్లోలము ? ఏది సూనృతము ఏది యనృతము _ పఠాణీలు ద్రోహులా? కొండారెడ్డియు, రాణియు, ద్రోహులా ? పఠాణీలు ద్రోహులయిన నీ పాదరక్షలను ఈ తరీయమును నేమనవలయును ? కాదు _ కాదు_ ఈకులటయే యనృతాలాపిని జగజంత _ శంకిని _ ఆదుష్టుఁడే రాజద్రోహి_ యంతఃపుర ద్రోహి _ నామతి చెడినది నాకేమియుఁ దోఁచుటలేదు. అంతయు నంధకారమై పోయినది ! ఇప్పుడేది కర్తవ్యము? ఓరీ! వెంకన్నా . వెంకన్నా !

వెంక___(భయముతో ప్ర||)

అన___ఆ దొంగనడక లేమి ? ఇటురమ్ము.

వెంక___చిత్తము.

అన___సారాయము సందిమ్ము.

వెంక___(అందించును.)

అన...(త్రాగి) నీవు రాణికిని, కొండారెడ్డికిని రాయబారములు నడుపుచుంటివా ?

వెంక___నాకేం తెలుసును స్వామీ !

అన___కొండారెడ్డిని నేనిందాక నీగవాక్షద్వారమున పారిపోవుచుండఁగా చూచితిని_ నీ వెన్నడైన వానికి రాణితో సంబంధముండుట నెఱుంగుదువా ?

వెంక___(వెలవెలబోయి ధైర్యముతో) కొండారెడ్డిగారు ఒంటరిగా రావడ మెఱుఁగుదును.

అన___నాతో నేల చెప్పలేదు ?

వెంక___రాణిగారి కోస మొస్తున్నాఁడని నాకేమి తెలుసును స్వామీ.

అన___సరే ! వానిని పిలుచుకొని రమ్ము.

వెంక_ (ధైర్యము కొఱకు కొంచెము త్రాగి నిష్క్ర||)

అన___(కోపముతో) ఇఁక నేమి ? వెంకన్నయు ననేకసారులు వాని నీయంతఃపురమున చూచెనట ఈ సంబంధ మనృత మెట్లగును. (మరల త్రాగి) రానిమ్ము _ వాని నేమిచేసెదనో! _ సింగికో నఱికెదను భీముడు హిరణ్యకశ్యపుని చంపినట్లు చంపెదను___నాతో పరిహాసములా— రాణితో సరసములా?— ఏమనుకొనెను? రానిమ్ము___రానిమ్ము.

(కొండారెడ్డిని గొనివచ్చి వెంకన్న నిష్క్ర||)

కొండా__ మహాప్రభూ ! వందనము.

అన__ఎవఁడురా మహాప్రభువు ?

కొండా (తనలో) ఓహో ! త్రాగియున్నట్లున్నాఁడు (ప్రకా) తమరే స్వామీ !

అన___నాభార్య ప్రక్కను బరుండి___నీవు మహారాజవై తివిగాదా ! నేనే యిప్పుడు నీ సేవకుఁడను___నాకేల వందనము లర్పించెదవు కొండారెడ్డి మహారాజుగారూ !

ఈ హీనుఁడు అధమాధముడు మీ భృత్యుడు అనపోతడు నమస్కరించుచున్నాడు.

కొండా__(తనలో) ఎంతత్రాగినను నన్నెన్నడిట్లనియుండఁడే ఏమి విచిత్రము !

గీ. కుమతు లెవ్వరైన నాపైనఁ గొండెములను
బలికియుందురో ! కాక యీ ప్రమదపతికి
హృదయ మేమైన చలియించెనేమొ కాని
కాంచ నెన్నడు నిట్టి యకాలబుద్ధి.

అన__ఓరీ ! ద్రోహీ!__నాకు మహాపకారము గావించి యేమియు నెఱుఁగనట్లు చింతించుచు, నిలువఁబడియెదవటరా పాపీ ఇటురమ్ము__ఎన్నిదినముల నుండియు నిరంకుశముగ_నిరభ్యంతరముగ__నిరాక్షేపణముగ__దానితోఁగలుకుచుంటివో చెప్పుము__అనపోతనాయని గ్రుడ్డివానిని జేసి యెన్నినాళ్ళు నీ అంకితనము సాగింపవలె ననుకొంటివి__రాజద్రోహీ!__మోహచిత్తా?__పాపపంకిలా!__ఇదిగో కరవాలము.

కొండా__(తనలో) కార్యము మించియే వచ్చినది !

అన__(కత్తిలాగి) మాటాడవేమి పశువా?

కొండా__రాజేంద్రా కత్తిఝుళిపించుటకేమి? నావద్దను కరవాలముగలదు_(కత్తిలాగి) న్యాయాన్యాయము లారయక_అకారణముగ దూషింపకుము.

అన__ఓరీ? నాపైకరవాలము లాగెదవా! నాభార్యతో చేయు అంకితనము చాలక నన్ను చంపుటకు సయితము తెగబడెదవా? ఏమనుకొంటివి! యనపోతఁడు ప్రళయకాలరుద్రుఁడని తెలియవుగా! బ్రహ్మాండము లన్నియు వెదకి నను నా కరవాలము నెదరించు నాయుధము లేదు. నన్ను జయించువాఁడు లేఁడు. ఈలోకము నాది. లోకములను నేను జయించితిని. అందులోని పందవు. నీవు.

కొండా_ ఏమి! యీ యన్యాక్షేపములు ! ఓరాజా ! నీభార్యకును నాకును సంబంధమని చెప్పుచుంటివి ఈ పాపవాక్యములను నేను వినలేకున్నాఁడను. నాకీ కట్టుకథ యర్థమగుట లేదు. కాని యిది వినుము.

గీ. రాజవిద్రోహ రాజదారా రతంబు
లరయ మాయింటి కుక్కలకైన లేవు
సదమలంబైన రెడ్డివంశమునఁ బుట్టి
నట్టి నేనిట్టి పనికేల నను మతింతు !

వేన—అటులనా? అటులనా ? తులువా ! నీవు కుక్కకన్న నధముఁడవురా ! అందులకే ఇట్లు చేసితివి.

కొండా—అనపోతా ! నిజమే—కుక్కకన్న నధముఁడ నేయగుదును—ఏలనన.

గీ. రెడ్డికులమునఁ బుట్టి యీరీతి నిన్నుఁ
బోలు తులువను గొల్చిన, బుద్ధిహీన
గుణముగల నేను నిజముగ కుక్కకన్న
నధముఁడ నటంచు నిజ మిప్పు డరసినాడ

అన—ఈ శ్రీరంగనీతుల కేమిలే ! ఈపాదరక్షలు, నుత్తరీయము లెవ్వరివి ?

కొండా—నావే.

అన—నా యంతఃపురమున కెట్లు వచ్చెను ?

కొండా—ఆహా! తెలిసె! ఇది తుచ్ఛుఁడగు వెంకన్న మోసము.

అన—వెంకన్న మోసమని పలికి—యేల క్రమ్మఁగొనఁ జూచెదవు ? నేను స్వయముగ నిన్ను గవాక్షమునుండి పారిపోవుచుండఁగా చూడలేదా ?

కొండా—రాజా ! తొందరపడితివి ! ద్రోహుల మోసముఁగూలితివి ! ఆలోచించు కొమ్ము. అన్యాయముగాడి నన్ను—ద్రోహమునకుఁ బ్రేరేపకుము.

అన—ఏమిరా ప్రేలెదవు? దుష్టుఁడా ! రెడ్డిఘాతమా ! ద్రోహివై—నా కొంపను దూరి నాభార్యతో వ్యభిచరించు చుంటివా! నిన్ను చంపెదను.

కొండా—నీవిట్లధర్మమున కుద్యమింపఁగా నే—నేవ్యర్థుఁడ ననుకొంటివా? రమ్ము.

(17వ అనుబంధము)

(కొండారెడ్డి అనపోతనాయని చంపఁబోవును. ముగ్గురు పఠాణీలు వచ్చి కొండారెడ్డి నణఁచి పట్టుదురు.—వీరభద్ర కళాపూర్ణ విక్రమరాజులు వచ్చి ముగ్గురు పఠాణీలను ఎదుర్కొందురు. అనపోతనాయఁడు భీతిల్లును— కొండారెడ్డి విముక్తుఁడగును.) (తెరవాలును.)

పంచమాంకము సంపూర్ణము.

★

ధరణికోట

రెడ్డివీరుల సంగ్రామ కథ

షష్ఠాంకము

1వ రంగము

(అడవిదారి_వీరభద్ర, కళాపూర్ణ, విక్రమరాజులును, కొండారెడ్డి ప్రవేశము)

కొం___ఓ దయామయులారా! మీ దయచేతనే రక్షింపబడితిని. ఇట్టి మీ రెవ్వరో నేను వినగోరుచున్నాను.

సీ. అనుపమదయాంతరంగుల రగుచు నన్ను
గావ వచ్చిన సత్కృపాకలితులార!
రమ్యతావకనామాక్షరములు దెల్పి
చిరము నను ధన్యచరితునిఁ జేయుఁడయ్య!

కళా___ఆర్యా! ప్రతిఫలాపేక్ష లేక రక్షించితిమి. కావున మా నామములతోగాని మా చరిత్రలతోగాని ప్రమేయము మీ కేమియును వలదు. మాకు సెలవిచ్చెదరేని మాదారిని మేమరుగువారము.

కొండా___అయ్యా! ఇది తగునా?

కం. ప్రాణము లొసఁగినవారికి
బ్రాణము లొసఁగంగఁ దగు; కృపావరులారా!
మీ నామములను బాంధవు
లైన మిముం గోరఁ దగదె? హానియుఁ గలదే!

విక్ర___అట్లయిన వినుము. ఇతఁడు కళాపూర్ణుడు _ ఇతడు వీరభద్రుడు _ నన్ను విక్రమరా జందురు.

కొండా___(సంశయముతో) విక్రమరాజా! ఏ విక్రమరాజు?

విక్ర___ఆ మాట కవకాశము_లేదు. ప్రత్యుత్తర మంతకుముందే లేదు.

కొండా___నీవు రాచకొండలో పూర్వము కొంతకాల ముంటివిగాదా?

విక్ర___ఔను_ఉంటిని.

కొండా__నీ కొక భార్య యుండవలెనుగాదా?

విక్ర__భార్య కాదు.......... కాని.........

కొండా__దానిని నీ వుంచుకొంటివా ?

విక్ర__ఔను. అన్నపూర్ణ యను కొక యువతిని నే నుంచుకొంటిని.

కొండా__మిత్రులారా! కళాపూర్ణ వీరభద్రులారా! ఈ విక్రమరాజుతో మీ కెట్లు స్నేహము గల్గినది? పాపము మీరు మంచివారుగ నున్నారే!

విక్ర__వారు మంచివా రనగా! నేను ద్రోహినా?

కొండా__నాకేమి? అన్నపూర్ణ నన్ను వలచిన దనుమాట లోకమంతయు జెప్పుకొను చుండిరే! అట్టిదానిని నా కెఱుక లేకుండ నీ వుంచుకొంటి ననుచుంటివే! నీవు సజ్జనుడవా?

గీ. దుర్జనుండవు; మిత్రవిద్రోహి వీవు;
కాముకుండవు-వర్ణసంకరుఁడ వీవు;
ధర్మవిచ్యుతి కుటిలవర్తనుఁడ వీవు;
పాత్రుఁడవు గావు మైత్రి కపాత్ర! నీవు.

కళా__చాలు చాలు కొండారెడ్డీ! నీ ప్రాణములు రక్షించినందులకు మాకు మంచి గౌరవబిరుదము నిచ్చుచుంటివిలే!

కొండా__మిత్రమా! మీ రాగ్రహింపవలదు; మిమ్మేమియు ననుచుండుటలేదు.

కళా__మిత్రుల మగు మా ముగ్వురిలో నొకరి ననుట నొకటియు-నింకొకటి ననుట యొకటియునా?

కొండా__ఐన-మీ రీతిని మైత్రి నేల మానఁగూడదు?

కళా__ఆ మాట చెప్పుటకు నీ వెవ్వఁడవు? అతఁడు మా మిత్రుఁడు. అన్నపూర్ణ యెవతయో-నీ వెవ్వఁడవో మా కేల? కారణము లేని కలహమున కేల కాలు దువ్వెదవు? వీరభద్రా! విక్రమరాజా! ఇతనితో మన కేటి వాదము! రండు. పోవుదము.

(ముగ్గురు నిష్క్రమింతురు.)

కొం.__(నాల్క కఱచుకొని) అయ్యయ్యో! అకారణముగ వీరి మనస్సులను బాధించితినే! నా దెంత పొరపాటు__అన్నపూర్ణ చావనీ బ్రదుకనీ అది నా కేల? అంతగా వలచిన యన్నపూర్ణ మఱియొక మగవానిని మఱిగిననాడే యీ ప్రపంచమున స్త్రీజాతిని నమ్మరా దనియు, నీ జన్మమున నిక పెండ్లియే వలదనియు, దృఢసంకల్పుఁడ నైతినే! ఇంకేల నాకీ పామరము. కాంతావిషయచింతాలేశమును, దూరీకృతము గావించి కార్యాంతరము నన్వేషింపవలయు. ఔరా! ఎంత పొతర మా యనపోతునకు? ఎంత నిరాకరణము! ఎంత విద్రోహము!

బరజాతివాడైనది గ్రైన గణింపక తన యనుగులకు మనుగు లొత్తుచు తన యభ్యున్నతికై - పాటుపడు నన్నా యీరీచాతిరీచవ గనుడు - ప్రగాఢముగ నవమానించుట! రాణిని నా కన్నతల్లివలె భావించితినే! అట్టి యామెతోడనా నాకీ పంద - సంబంధము గల్పించెను! ఈ కొండారెడ్డి గర్భమున నీశాత్రవానల ముడికి యుడికి బడబాగ్నియై వీరిని నశింప జేయునే కాని, మానునా? ఐనను - వాని ననవలసిన పని యేమున్నది? కులద్రోహ మహాపాతకము నన్నింతవరకు దెచ్చినది! పూజ్యమై ఆంధ్రరాజ్యాలంకారమై - వెలయు రెడ్డివంశమున బుట్టుట యేమి? ఒకని పాదములకు - బానిసతనము చేయుచు నావంశమువారిపై గతిగట్టుటేమి? ఇట్టి యఘాత్ముని సేవాఫలమిట్లు విపరీతము గాక యనుకూల మెట్లగును? - ఓ నావంశీయులారా! రెడ్డివీరశిఖామణులారా! నాతప్పు క్షమింపుడు - ఇంక - నేనుమీవాడనే! వంశద్రోహిని కాను.

సీ. నవముల రెడ్డివంశమునకు దుష్కీర్తి
  నలుప - శాత్రవులనుఁ గొలిచినాను
చిననాటనుండి. పెంచిన మేనమామను.
  భీకరాటవుల కంపించినాను
ఘనబాహుశాలియౌ ఖడ్గనారాయణు
  వంచించి చెఱను బెట్టించినాను
విముఖుడై యున్నట్టి వీరభద్రునిఁ గోరి
  చిరకష్టములకు పాల్జేసినాను
గీ. ఎన్ని జన్మంబులెత్తి - నే నీయఘంబుఁ
దీర్చుకోఁ గల్గువాఁడనో తెలియరాదు;
దాను తప్పొక దండంబుతో నరిగద!
నన్ను క్షమింపరె! రెడ్డి బృందంబులార!!

ఓ జగదీశ్వరా! నీ విశ్వనిర్మాణమున నేనొక పరమాణు మాత్ర జీవమును. నీవు పశ్చాత్తాప హృదయుల బాలింతువను బిరుదము నిప్పుడు సార్థకము చేసికొమ్ము. మామను అత్తను రాజ్యచ్యుతుల గావించి మహాదరిద్రముల ననుభవింప జేసిన పాపము — రెడ్డికులమున బుట్టి శత్రులతో నేకీభవించి - రెడ్లకు జేసిన పాపము - పుణ్యాత్ముడయిన ఖడ్గనారాయణుని బాధించిన పాపము - వీరభద్ర హృదయమును - వ్రణము చేసిన పాపము - నన్నిప్పు డుభయభ్రష్టుని జేసినవి. నన్ను క్షమింపుడు - నా రెడ్లు నా యపరాధములను క్షమింపరా? వారు అనపోతనాయునివలె - నన్నెన్నడైన బరాభవింప గోరుదురా! నేనిక శత్రులపొత్తు నంగీకరింపను. అనవేమారెడ్డి పాదములంబడి నన్ను

మన్నింప వేడెదను. రెడివిజయమున కాధారభూతుండను నేనెయగుదును గాక కొండారెడ్డి యుఁక నెన్నఁడును కులద్రోహి కానేరఁడు. అనపోతనాయని మరణ మిక _ కొండారెడ్డి చేత నున్నది. _ ఔరా! ప్రజ్వలితమగు నామనస్సున కిప్పు డింకొక విషయము స్మృతికి వచ్చుచున్నది, నాయధఃపతనమున కా పాపాత్ముఁడగు వెంకన్నగదా కారణము! నా తిండి తిని _ నా బట్టకట్టి _ పిల్లివలె నాదగ్గరనుండి యాఘ్నుల తంత్రమునకై _ వారిచ్చు డబ్బున కాశించి _ వారు త్రాగించిన సారాయునీళ్ళు తల కెక్కి నా యింట దాచుమని తనచేతి కిచ్చిన యుత్తరీయమ్మును _ పాదరక్షలను _ రాణి యంతఃపురమున నుంచి _ నాపై రాజున కలుక గల్పించి _ యింతపరాభవము చేసిన వాఁడా ముసలిపీనగయై వానిని చంపిన గాని నాక్రోధము సగమారదు. ఒరీ! వెంకన్నా! ఇంక నీ ముసలిరక్తమును నా కరవాలము రుచి చూడనున్నదిరా!_నిలునిలు___

(38 వ అనుబాధము)

(వేగముగ _ నిష్క్రా॥)

2వ రంగము. భిల్లాశ్రమము.

ఖడ్గనారాయణుని ప్రతిమను, పూజించుచు వీరభద్ర)

(కళాపూర్ణుఁడు ప్ర॥)

—సఖీ! వీరభద్రా! ఎంతయదృష్టశాలి వవ్యా.

వీర—అన్నపూర్ణా! అదృష్ట మనుమాట నా కెక్కడిదే!

కళా—అట్లయిన నేను నీతో పరియాచకము లాడు దాన ననుకొంటివా?

వీర—ఐన _ నా మహాత్ముని జాడ యేమైన తెలిసినదా యేమి?

కళా—తెలిసికొనకుండ _ నీకు నా మొగము చూపనని గదా చెప్పిపోయితిని.

వీర—ఆ! _ ఆ. _ నిజముగానా? ఎక్కడ నున్నారు? ఏమి విశేషము?

కళా—భిల్లుల యాశ్రమము నకు కృష్ణరాజును; నాత డధికారిగా నున్నమాట నీవెఱుఁగుదువా?

వీర—ఎఱుఁగుదును.

కళా—ఆ యాశ్రమమునకే _ ఖడ్గనారాయణుడు కేదారనాథు డనుపేర సన్యాసియై యున్నాడు.

వీర—అయ్యో! అట్లయిన, సన్యాసాశ్రమ స్వీకారముచేసిన యా పుణ్యాత్ముఁడు. నన్ను దయదలంచునా?

కళా—అతడు నీకొఱకే సన్యాసి యయ్యెను. నీకొఱకే జపము చేయుచుండెను. నిన్నేల దయదలంపడు!

వీర—నా శరీర మేమో - స్వేదాంచిత మగుచున్నదే! అన్నపూర్ణా! నా కిపు డేది కర్తవ్యమో యుపదేశింపుము.

కళా—కృష్ణరాజాశ్రమమునకు నీవుకూడ నొక బాలసన్యాసివై పోయి - యాతనికి శుశ్రూష చేయుటకన్న కర్తవ్య మేమున్నది? పతితోడిదే సతికి జీవనముగదా!

వీర—అట్లయిన - కొంచెము తాళుము. ఈ ప్రతిమా ఖడ్గనారాయణునిఁ బూజించి...

కళా—నిజమైన ఖడ్గనారాయణుడే యింక—నీ కౌఁగిటఁ జిక్కనుండ నీ కిప్పుడీ ప్రతిమ యేల?

వీర—అట్లయిన కొంచెము సేపు.........

కళా—(నవ్వి) నీకు సంభ్రమమున కాళ్ళాడకున్నవి. అమ్మక చెల్లా - ఇప్పుడే యింత సంభ్రమించుచుదానవి, రేపు ఖడ్గనారాయణునితో కాపురము చేయునాడు మేముజాపికేనా వత్తుమా? కదలి రమ్ము - నీకు బాలయతివేషమును సిద్ధము చేసెదను. (బుగ్గలు నులుముచు లాగుకొనిపోవును.)

[భయముతో వెంకన్న ప్రః]

వెంక—ఇంక నాకు బ్రతుకుదెరు వేమిట్రా దేవుఁడా! తనమీఁద నేర మ్మోపావని కొండారెడ్డి కత్తి దీసికొని నా వెంట బడ్డాఁడు. ఇం దెక్కడనైన దాగుదునా? ఎక్కడ దాగినా - బ్రతుకనిస్తాఁడని తోచదు. ఈ ముసలిముండాకొడుక్కు - దుర్మరణమే-కలుగనుంది. కాబోలును. (ప్రతిమనుచూచి) వా కిప్పుడొక మంచి యుపాయం తోస్తూంది. ఇక్కడ నెవఁడో నిద్రబోతున్నాఁడు. (పరికించి) భళీ! ఎవడో అనుకున్నాను. ఖడ్గనారాయణే పండుకున్నాఁడు. నామీది పచ్చడ మీయనకు కప్పివెళతాను - కొండారెడ్డి వచ్చి- నే నే అనుకొని యితణ్ణి చంపేనా-యిక ముందరికిరాక, వెళ్ళిపోతాఁడు ఖడ్గనారాయణేయితణ్ణి చంపాలని వస్తే యిద్దఱు పోట్లాడుకొని చస్తారు.

(పచ్చడముకప్పి దాగియుండును.)

కొండారెడ్డి ఖడ్గపాణియై ప్రః)

(89 వ అనుబంధము.)

కొండా—ఓరీ! దురాత్మా! నా బారినుండియా పారిపోఁబోవుచుంటివి? నీవు పాతాళంబున దూరినను నేడీ కొండారెడ్డి నిన్ను విడుచువాఁడు కాఁడు. (పచ్చడము కప్పఁబడిన ప్రతిమనుఁజూచి) ఓరీ! నీచుడా! వెంకన్నా! చెడ్డత్రాగి యొడలెఱుంగక యిందు నిద్రించుచుంటివఁటరా!_ఇదె_నీ శిరస్సు తఱిగి - మత్క్రోధానలము వాల్చుకొందును. (ఖండించి తెచ్చి శిరస్సును పరికించి భయాశ్చర్యముతో) ఎవ్వతె దీశిరస్సు! పుణ్యాత్ముఁడగు ఖడ్గనారాణునిదా! హా! పరమేశ్వరా! [మూర్ఛిల్లును.]

వెంక — (ప్ర॥) ఖడ్గనారాయణునే కొండారెడ్డి చంపినాఁడు. ఇఁక నా వంకకు రాఁడు. రెడ్డి మాటవిని కొండారెడ్డిని మట్టుబెట్టెదరు. మారాజుతో యీమాట చెప్పుతాను.

కొండా — (మూర్ఛఁదేరి)

(60 వ అనుబంధము)

అకటకటా! ఏమి యీ దారుణము! పుణ్యమూర్తియగు ఖడ్గనారాయణా! మహాఘోరకలుష స్వర్గాపుఁడనగు నాచేతనే వధింపఁబడితివా! నీతండ్రి పాదములం బడి ప్రార్థించి నా పాపంబు నాపఁగోరి నీతోడ సఖ్యమునం గూడి యనపోతనాయని వధింప నిన్నఁగదా సంకల్పించుకొంటిని. పరమేశ్వరుఁ డింతలో నాకీ కట్టడి దుర్వ్యాప్తిఁ గలిగించెనే? ఇంక నీ తండ్రి మొగము నెట్లు చూతును? నా జీవితమున కింక పరిణామదశయేది? ఈ సంగతి వెల్లడియైనచో రెడ్లు నన్ను కాకులు పొడిచిన చందమునఁ బొడిచివేయుదురుగదా! అట్టిహీన మృత్యుదశ నందనేల? ఈ ఖడ్గముననే యాత్మహత్య గావించుకొనియెద గాక (పొడుచుకొనఁ బోయి) కాదు కాదు — అట్లయిన నా పశ్చాత్తాపము రెడ్లకెట్లు తెలియఁగలదు? నేను రెడ్లకేమి యుపకృతి సల్పినవాఁడ నగుదును! కొండారెడ్డి వంశద్రోహియైనది చాలక ఖడ్గనారాయణుని చంపి తానుచచ్చెనను అపకీర్తి మాత్రమే కలకాలము నిలువగలదు. అట్లేల చేయవలయును? శత్రుఁడగు ననపోతనాయనిఁ జంపి యీ ఖడ్గనారాయణుని శిరస్సునకు తద్రక్తాభిషేకము చేసి పిమ్మట మరణించెదను.

(41 వ అనుబంధము.)

[నిష్క్రమించును.]

(తరువాత కళాపూర్ణుఁడు ప్ర॥)

కళా — ఓహో! ఇప్పు డేదిమార్గము! అపాయమే కలిగినదే! ప్రతిమాశిరస్సును ఖండించి ఖడ్గనారాయణుఁడే యని భ్రమపడి కొండారెడ్డి యనపోతనాయని వధింప నరిగినాఁడు. అనపోతనాయని బంధించి తెచ్చి తన తండ్రియెదుట నుంచినఁ గదా — ఖడ్గనారాయణున కజ్ఞాతవాసశిక్ష వదలుటయు, యువరాజగుటయు సంభవించును. కొండారెడ్డియే — యనపోతనాయని, జంపినచో — తన ప్రతిజ్ఞాపరిపూర్తి కానందున ఖడ్గనారాయణుఁ డాత్మహత్యకుఁ బాల్పడును. కావున నేనీవార్త నిపుడే ఖడ్గనారాయణున కెఱింగించి కొండారెడ్డి ప్రయత్నము నాపునట్లు ప్రోత్సహింతును. [నిష్క్ర॥]

3 వ రంగము

(భిల్లాశ్రమము)

(సన్యాసివేషముఁ దాల్చి కేదారనాథుఁడను వేరుతో ఖడ్గనారాయణుఁడు ప్రవేశము.)

కేదా—(స్వగ) ఈ సమయమున నా కింతకన్న కర్తవ్యమేమున్నది? ♦ ప్రశాంతమైన వేషముతో నీ యాశ్రమమున నేకాంతముగ నున్నను నామనస్సునిరంతరము— వీరభద్రా మనోహరాకార సందర్శనమునకై —యువ్విళులూరుచున్నదిగదా! ♦ హా! మనోహారి వీరభద్రా! వీరభద్రా!

గీ. నగమువలె నీవు, నంతతోన్నతవె యైన,
ప్రకృతి కోమలవును, దయాభరిత వగుదు*
వెచటనుంటి వేగతిని వచించినావు
మహిఁ గలవో లేవో నీవు హిమాంశు వదన!

ఊర్మికాకంకణాదులతో శోభిల్లు నీ సరోవరమీ సమీపము నుండి నన్నుఁ బిలుచుచు నీ స్మృతిని నాకుఁ గల్గించుచున్నది? ఐనను నీ మనోహరరూపమీ సరోవరమునందలి పద్మకైరవములను జయించుచున్నది. అందు నాకాశ్చర్యమేల? కువలయమును, మోహింపఁ జేయుగల చంద్రునే ఏ ముఖాంబుజము జయించుచుండగా! పద్మకైరవము లెంత! ♦ ఓ నా మనోహారిణీ! వీరభద్రా! ఆనాఁడు నాపై విరులదండ విసరినప్పటి కృపాకటాక్షామృతమే కదా—యీఁగడియ వఱకును నా జీవనములను నిలుపఁబెట్టగల యౌషధమైనది.

గీ. నెలఁత! నీ ప్రణయాబ్ధి మున్గినను గాని
యస్మదీయ మనఃపాత్రి కబ్బెనింతె ×
పంచపాత్రిను వనధిలో ముంచినను వి
శేషజలమునుఁ దనలోనఁ జొందనట్లు..

ఆహా! ఏమి ప్రకృతి ప్రతాపము.

♦ 33 సంచారిభావము లందును. మొదఁటిదగు నిర్వేదము.

* దైన్యము. * వ్యతిరేకాలంకారము. ♦ శంక.

* శ్లేషాస్మృతిమంతాలంకారము.

* కావ్యార్థాపత్త్యలంకారము.

× అవజ్ఞాలంకారము,

* సంపూర్ణ పద్యార్థముచే నుపమాలంకారము.

గీ. మరుని రేపి శంకాకున కెరనుఁ జూపి
నన్ను లిపియింపఁ జేయు నన్నధమయెవ్వ
ఓ ప్రకృతీ!_నీ యీరెండు ప్రయత్నములును నిరర్థకములే సుమా!_ఏమంటివా!

గీ. నాహృదినిఁ గల డాత్మజాంతకుఁ డొకండు
యీశశినిఁ దిట్టినట్టి గణేశుఁ డొకఁడు
అదేమి చిత్రమో కాని కన్నులు మూసినను తెఱచినను సర్వత్ర—వీరభద్రా!
మనోహరాకారమే కదా కాన్పించుచున్నది. *

సీ. కమలమా! కంటివే! కమలాయతాక్షిని
గురుతర మధు సరోవరములందు
సారంగి కంటివే! సారంగ నేత్రను
ననవనోత్ఫుల్ల వనంబులందు
కోకిల! కంటివే! కోకిలస్వన నీవు
సరస రసాల కుంజంబులందు
పున్నాగ కంటివే! పున్నాగ - గంధిని
శాంత నీరంధ్ర వృక్షాగ్రమందు

గీ. నిష్కళంక ముఖంబుఁ గాన్పించినంత
చటులమగు నీర్ష్యచేత మా చంద్రవదన
తరుణి నేమైన నీలోన దాఁచినావె!
చల్లగా బంటు కెల్లు నో చందమామ!

హా! వీరభద్రా! వీరభద్రా!? (మూర్ఛిల్లును.)

(వీరభద్రుఁడు ప్రవేశము)

వీర—మహాత్మా! కేదారనాథా! వచ్చుచున్నాను. వచ్చుచున్నాను. (చూచి) ఆహా! నా హృదయేశ్వరుడు నా కొఱకెంతగాఁ బరితపించుచున్నాఁడు! నాథా! నేనుండియు నీకు లేనిదానవైతినిగదా! ఇట్టి నేను బ్రదికి యేమి ఫలము! నీ సేవాభాగ్యమునకు నోచుకొనని నా చేతులేల కాల్పనా!

సీ కాల్వలై పారెడు కన్నీరు నా కొఱ
కే గదా విడచుట శ్రీకరాంగ

♦ కావ్యలింగాలంకారము. * విశేషాలంకారము.

తను సౌఖ్యమును రోసి ధరణిపై దొరలుట
నా కొఱకే కదా నళిననేత్ర!
బడుగు సన్యాసివై - యడవులఁ బడుట నా
కొఱకే కదా దయాభరిత హృదయ
రాచకొండను శత్రురాజుల వశమౌట
నాకొఱకే కదా న్యాయమూర్తి!
గీ. పవలు రాతిరి యను భేద భావ మేది
నాకొఱకు గాదె - శోకమానసుఁడ వైతి
యుండియును లేనివాఁడనై యుంటి నీకు
శ్రీకరాకార! రిపుహార! రెడ్డివీర!!*

ఈ మదనతాప మెక్కడ? సుకుమారమగు నీతని శరీర మెక్కడ! (స్పృశించి) ఆహా! శరీర మెంత క్రాగుచున్నది! ఈతఁడు లేచిన వెనుక నా వేషమును గాంచి యీతఁడు నన్నాదరించునో లేదో కదా!

కేదా__(నిద్రలేచుచు) ఆహా! ఎంత కల గంటిని! వీరభద్రా! వీరభద్రా!

వీర__స్వామీ! నే నిందే యున్నాను

కేదా__ఏమీ! నాకు వీరభద్రా సందర్శన భాగ్యము కలిగినదా!__(పరికించి విస్మయముతో) మీ రెవ్వరు?

వీర__(స్వగ) రెండవమా! తొందఱపడకు. (ప్రము) మహాత్మా! నన్ను వీరభద్రుఁ డందురు.

కేదా__మీ రేల వచ్చితిరి?

వీర__తమ పాదసేవ కొఱకు.

కేదా__ఏమి యీచిత్రము! మీరు నాపాదసేవ చేయ సంకల్పించుట పరమాద్భుతము. యేలనన?

గీ. పార్వణ శ్చంద్ర చంద్రికా భవ్య తేజ
మోహనంబగు నీ ముఖాంబుజముఁ గన్న
కంతుఁడవో వసంతుఁడవో జయంతుఁడవో య
టంచు నా మది సంశయ మగుచునుండె.

వీర__మహాత్మా! నే నట్టివాఁడను గాను. నేను తమ పాదపరిచర్య నభిలషించి వచ్చిన యొక దీనుఁడను. నన్ను మీ శిష్యునిఁగా నంగీకరింప వేడుచున్నాను.

---

* సమత ♦ విషమాలంకారము

కేదా—నాయనా! సర్వసంగ పరిత్యాగినై నే నీవనమున నొంటరిగ నున్నాను. నాకీ జంఝాటమేల! నీదారి నీవె చూచుకొనుము.

వీర—మహాత్మా! మీ సేవాలాభమునుఁ గోరివచ్చిన నన్నిట్లు నిరాకరింప దయామయు లగు మీకు నోరెట్లు వచ్చెను?

సీ. ఉదయంబు నిత్యాగ్ని హోత్రాదికంబుల
సమకూర్తు మీ పవిత్రంబునందు
అరసి జలావగాహమునకు శుభ్రోద
కముల నందింతు త్రికాలములను
బడలిన తావక పాదార్చనాంచిత
సేవఁజేసి పవిత్ర జీవినగుదు
కట్టిమీరలు వీడు కాషాయధోవతు లెల్ల
నుదికి—జలములార్చి—పదిలపరతు

గీ. మీకుఁ దీరికయైన, యామినుల యందు
సత్కథల నాలకింతు, మీ సరసనుండి
తావక మృదుల మంజులాధరమునుండి,
వెడలు బోధామృతము విందువిందుగాఁగ!

కేదా—(తనలో) ఔరా? ఏమి యీ చిత్తచాంచల్యము! ఈ కుమారయోగి వాక్యములచే, నా మనస్సు కలఁత నందుటయె కాక, ఆ ఘనస్మృతి♦ సన్నిధానమున సాక్షాత్కరింపఁబడు నినుఁగు వలె—యీతనిఁ జూచుచున్నది, ఈతని ముఖమును, కంఠస్వరమును మున్నెన్నఁడో—స్వల్పమాత్రముగ, బరిచయమైనట్లు—తోఁచుచున్నది. కారణమేమో—తెలియదు. ఐనను—అడిగి, తెలిసికొందును. (ప్రకాశముగ) అయ్యా; నే నిదివఱకు—మిమ్మెన్నడైన గనుగొంటినా!

వీర—ఈయాకారముననున్న నన్ను—తమరుచూచుటకిదియే ప్రథమమని యూహింతును.

కేదా—అట్లయిన, జాహ్నవీతీర తమాలవల్లికలవలె నీలములుగానున్న నీ శిరోజములును; పరిపూర్ణ సుధాకరబింబసమానమగు, నీముఖమండలమును♦ నీయందు నాకు స్త్రీత్వ శంకఁ గలిగించుచున్నవి. వీరభద్రా! నీవు, నిజముగ, పురుషుఁడవేనా?

వీర—(స్వగతము) ఆహా! నా హృదయేశ్వరుఁ డింత దైన్యమునఁ బలుకుచున్నను, నే నింతైన, చలింపకుండవలసి వచ్చెఁగదా! * ఔరా! కాలమహిమ! జీవితేశ్వ

♦ స్మృతి, * ప్రౌఢోక్త్యలంకారము, ♦ స్తాభము.

రుని సమక్షభాగ్యము నందియు, నే నీవిధముగా, నింకెన్ని నాల్యుండవలయునో కదా! ♦ (ప్రకాశముగ) అయ్యా? పరిపూర్ణ దివ్యజ్ఞానముచే శోభిల్లు తమరు_ నన్ను స్త్రీయో__ పురుషుఁడో_యని. శంకించుట సహజమే కదా!

గీ. విశ్వలీలంబైన భక్తికి నిఖలజగతి,
స్త్రీపురుష భేద యోగ సిద్ధి లేదు
పురుషుఁడే స్త్రీయగును; స్త్రీయె పురుషుఁడగును
కాలయోగ బంధనములఁ గట్టువడుచు*

కేదా__ ఇదియొక, కప్పదాటుగానున్నది. కుమారా! నీకీ కేశబంధ మెక్కడిది?

వీర__ ఈప్సితార్థ సిద్ధియైన తరువాత__నాయీ కేశబంధమును. కేదారనాధుని పరము చేయుదునని మ్రొక్కుకొంటిని. స్వామీ! తమశరీర మేలనో _ రాత్రికాలమందే_ స్వేదకలితం బగుచున్నది. ♦ నన్నొకింత విసరనిండు. (విసరుచున్నది.)

కేదా__ఆహాహా? ఏమి యీ పారవశ్యము!

గీ. ఇతఁడు నా సన్నిధాన సంగతినిమాని
చనినఁ, బ్రాణంబువాయుదు ననుచుఁ దోఁచె
శీతలంబైన యీతని చేతిసురటి
ప్రేమసందేశమునుఁ దెచ్చురీతిఁ దోఁచె.

గీ. ఏమొకాని, యీబాలు లోలేక్షణములు,
చిరము. మావీరభద్రి సంస్మృతిని సేయు
వీరభద్రియె యగునో-యీవీరభద్రుఁ
డకటకట! వాయుటెటు సంశయంబు నాకు.

(కన్నులుమూయును.)

వీర__ మహాత్మా! ఏల కన్నులు మూసితిరి?

కేదా__(కన్నులు మూసియే) వీరభద్రా! వీరభద్రా! నీవు కపటవేషము నభినయించుచు నన్ను మోసగించుచుంటివా! ఆయావలగ్నములగు కాషాయచేలములం దీసి వేయుము. నన్నుఁగాంచి నవ్వకు__నవ్వకు__

వీర__ మహాత్మా! కన్నులువిప్పి చూడుఁడు. ఈ యున్మాదమేల?

కేదా__వీరభద్రా! ఇంకను. నీయాకృతి మానవా!

వీర__ఇదియే నాయాకృతి__వేరేమున్నది?

కేదా__కాదు__నే నెఱుఁగుదును: ఇటువిను.

♦ ఔత్సుక్యము. * అవహిత్థ. * స్వేదము.

సీ. సంపెంగనూనె, వాసనల కీల్జెడ మాని
నిబిడ జటావళి నీకుఁ దగునె?
హేమకంకణ భూషణామూల్యతతి మాని,
రుదురాక్షపేరు లొప్పిదము లగునె?
చీనిచీనాంబర శృంగారములు మాని
కాషాయ చేలంబుఁ గట్టనగునె?
ఐహిక సౌఖ్యంబు లన్నిఁటిఁ బాసి, యీ
గతి యోగినీవృత్తిఁ గాంచనగునె
గీ. లోకమోహన రూపంబు లోనదాచి,
పురుషరూపంబు నీవిటు బూనదగునె?
మరణ మందఁగనున్న, నీ చరణదాసు
విధముఁగాంచుచు, నిట్టు లుపేక్షతగునె?

వీర—స్వామీ! ఏమియిది! నన్ను తమరు వేరుగా భావించినట్లు తోఁచుచున్నది. తమ కట్టి సంశయమున్న యెడల నేనీ స్థలమును విడిచి పోవుదును. (పోఁబోవును.)

కేదా—(వారించి) ఆఁ! ఆఁ!! బాలయతీ! బాలయతీ! నన్ను వదలకుము! నన్ను వదలకుము! నీవు నన్ను వదలితివేని నేనీ ప్రపంచమునే వదలెదను.

వీర—స్వామీ! అట్లయిన నాయందు సంశయము మానెదరా!

కేదా—నీయందు నాకు సంశయ మెక్కడిది!

వీర—మఱి యిట్టిమాట లేల?

కేదా—(నవ్వి) వెఱ్ఱివాఁడా! ఇదినిజమని భావించితివా! నేనిప్పుడు క్రొత్తగా వ్రాయుచున్న "వీరభద్ర విజయ" మను ప్రబంధమునందలి శృంగారాశ్వాసమును కొంత చదివితిని.

వీర—(నవ్వి) అటులనా! స్వామీ! మహాత్ములు గంభీర హృదయులు గదా!
(కూర్చుండును.)

(కళాపూర్ణుఁడు ప్రవేశము.)

కళా—స్వామీ కేదారనాథా! మహాపాయము సంభవించినది.

కేదా—ఏమది! మీరెవ్వరు?

కళా—నే నెవ్వఁడనో మీరెఱుంగ నక్కఱలేదు. కొండారెడ్డి యనపోతనాయని వధింప నరుగుచునాఁడు. అతఁ డాతని వధియించెనేని ఖడ్గనారాయణుని ప్రతిజ్ఞ నెరవేరఁ జాలదు.

కేదా__ఔను. మాకిప్పుడిది క్లిష్టసమయమే! అట్టియెడ వీరభద్రా! నేను రాచకొండ కరగి వచ్చెదను.

వీర__స్వామీ! నేను తమ ఛాయనే కదా?

కళా__నేనును మీ యడుగుల ననుసరింతును.

కేదా__సెబాస్! మాకిప్పుడు చక్కని సహాయము లభించినది. ఓరీ! కొండారెడ్డీ! మా సర్వకార్యములకును నీవే యంతరాయ మగుచున్నావు గదరా! నిలువుము — పాపీ! ఇప్పు డెందుబోయెదవు? నిన్ను వధింపక మాన. (అందఱు నిష్క్ర॥)

4వ రంగము

(అనపోతనాయని క్రీడోద్యానము)

[కొందరు వేశ్యలు, త్రాగుచు అనపోతనాయఁడును, వెంకన్నయు ప్ర॥]

వేశ్యలు—(నృత్యము చేయుచు పాడుదురు.)

42వ పాట సారంగ—త్రితాల్

మధు। సేవాధికమా। భావానందము। లేదీ ధాత్రిలోనఁ॥మ॥
సేవింప। ననుభవింప॥ చింత లణఁగించుగా!
మదినం। తనమే। ర్పడుగా।
ఇంతకన్న। నీజగాన। సంతసప్ర। దంబు। లేదుగా॥మ॥

అన__వెంకన్నా! ఏదీ! ఏదీ! ఒక్కసారి__

వెంక__(సారాయి నిచ్చి) ఇల్లనితల్లి__సారాయితల్లి_మహారాజా! దీన్ని గుటుక్కున గొంతుక దిగజార్చండి.

అన__ఔనురా! వెంకన్నా! నువ్వు__సత్తెమైనమాట చెప్పావురా? విచారాల కన్నిటికీ యిది వొక్కటే దివ్వమైన మందు.

(సారాయిబుడ్డి చేతఁబట్టుకొని ఆడుచు)

43వ అనుబంధము

(రాణి ఖడ్గము ధరించి ప్రవేశము)

రాణి__ఏమి! మీమధుపాన గోష్ఠి? ఏమి యానంద తాండవము! ఏమి యీ పిశాచ నృత్యములు?......ఓ వేశ్యలారా! నేనిదివఱలో నొకటి రెండుసారులు శాసించినను మీకు జ్ఞానము కలుగలేదు గదా! ఇంకొకమారీ మధుపాన నృత్యములకు వచ్చితిరేని మీ రక్తమును కనులఁ జూతును పొండు.

వెంక__వారిని మహారాజుగారు ఖుషీకోసరము పిలిపించుకున్నారు__పంపకండి__పంపకండి__వసే__మనోహరీ! కొంచెము తాగుతావా?

రాణి—ఛీ! ముసలి పీనుగా! ఏడేండ్లనాటి శనివలె నీవిందే యుంటివా! పూజ్యుఁడగు మహారాజు నీమూలముననే కదా చెడిపోయినది! వృద్ధమర్కటమా! నీకు వచ్చిన యేండ్లెవరికిరా వచ్చినవి.? నీవు త్రాగునది చాలక మహారాజునకు నయితము త్రాగుడు నేర్పి యీ ముండల సందడిని తార్చుచుంటివా! ఓసీ! వేశ్యా భూతములారా! పోయెదరా! మిమ్ము చంపవలయునా?

(వేశ్యలు భయపడుచు నిష్క్రమింతురు)

వెంక—మహారాజా! మహారాజా! లెండి | లెండి. రాణిగారు వచ్చారు.

అన—(అప|| వెంకన్న నోరుమూసి) కుక్కిన పేనులాగుండరా వెధవా! అల్లరిచేసిన రాణి చంపఁగలదు. చాలచెడ్డది.

వెంక—(రహస్యముగా) ధైర్యంకోసం యింకొక బుడ్డి తెచ్చి యియ్యనా?

అన—(రహస్యముగా) ఛీ! నోరుమూయ్యి—ఇప్పుడు మాట్లాడకు. రాణిచేతులో ప్రాణములు బోసెదవు.

రాణి—రాజేంద్రా! ఏమి యీ లజ్జాహీనత.! నిన్ను లోకమంతయు నెట్లాడిపోసి కొనుచున్నారో - పండువంటి వంశమెట్లపకీర్తిపాలైనదో గ్రహింప లేకుంటివా!

41 వ అనుబంధము

అన—(కైపుచే తూలుచు) రాణి! నన్ను అల్లరి షెయ్యకు - ఇదిగో - కొండారెడ్డి - డెగ్గరికి నువ్వు వెళ్ళిపో—నీటో నాకు పనిలేదు. అలే! ఎంకన్నా - ఎంకన్న - ఎధవషచ్చావా! బుడ్డీటే - బోగంవాళ్ళని పిలు - ఈరాణిని షూష్టే నావొల్లు షిమిషిర.

వెంక—మహారాజా! ఇదిగో బుడ్డి - త్రాగండి (ఇచ్చును.)

అన—(త్రాగుచు)

రాణి—(లాగికొని పారవేసి) మధురస పిశాచ మావహించి యొడలు తెలియక త్రేలకు కొండారెడ్డి యెవ్వఁడు? వానిదగ్గఱకు నేనేల పోవలయును? భూపాలుఁడనై యుండి నీసతినగు నన్నిట్లనుటకు లజ్జింపవా! ఓ మందబుద్ధి!

చ. పొలుపగు రాజ్యలంబు నినుఁబోలు సభాగ్యులమున్న గాంచెనే?
తులువ! కులంపుకీర్తి నఘుతోయధి మున్గఁగఁ ద్రోసినావు నీ
ఖలచరితంబు విన్నభువి కాంతులు నవ్వరె? రాచవారిపైఁ
గల జనగౌరవం బిటుల గంగను గల్పితివేమి బాలిశా!

అన—పో-పో-రాచవారూ—పౌరుషం—నాకు తెలియదు వెంకన్నా—ఎధవ—షచ్చావా! (పడిపోవును.)

రాణి—వెంకన్న నీకింకొక బుడ్డిచ్చినా—చచ్చుటయే నిజము.

వెంక—(తూలుచు) ముసిల్లోణ్ణి సంపటావా! ఏది! షంపు షంపవమ్మా—షంపు—

రాణి__తులువా! త్రేలకు__ఏమి ఇంకొకసారి రాజునకు సారాయి నిమ్ము__చంపె దనో__లేదో__

వెంక__ఇష్టాను__ష్టాను__నీకుండఁ కూ__(బుడిబీ! కొని తూలుచుఁబోయి) రాజు గారూ__రాజుగారూ బాబూ__బాబూ అప్పుడే పోలిపోయూవట్రయ్యా! ప్రట్టుమని ప్రదిగ్రుక్కలయినా పీల్చలేదూ! (రాజు నోటఁ బోయుచు ఆడి పాడును.)

45వ అనుబంధము

రాణి—(వెంకన్నను పొడిచి చంపుచున్నది.) చావు__వృద్ధపిశాచమా! చావు__పెద్ద పులులతో నా పరిహాసములు? ఇప్పుడు పరేతలోకనాయకుఁడగు యమధర్మరాజు నెదుట__త్రాగి తాండవింపుము. దుష్టుఁడా!

(తెరలో కొండారెడ్డి)

ఓహో! రాజపరివారములారా! అన్యాయముగా రాజుచేఁ బరాభవింపఁబడి యిప్పుడు చంపి పగఁదీర్చుకొన వచ్చిన నేను కొండారెడ్డిని; మీ రాజుతో నీమాట చెప్పుఁడు.

రాణి ఆహా! ఏమి యీ దారుణము! భీకరాకారముతో నెవ్వని శిరస్సో ఖండించుకొని కొండారెడ్డి యీ వంకకు వచ్చుచున్నాఁడు నేనేమి చేయుదును...లోపలకుఁ బోవుదునా? ఇందే యుందునా?......ఏమి నా భ్రాంతి? పిడుగునకు వారశూల యొకటియా! ఇంతవఱకు వచ్చినప్పుడు__నాకింక ఘోషాపద్ధతు లేల? ఇతఁడేమి సేయునో చూచియే కదలెదఁగాక!

(కొండారెడ్డి ప్రవేశము.)

కొండా__ఓరీ! దురాత్మా! అనపోతా! ఇప్పుడు నా కరపంజరంబునం బడితివిరా! ఇంకెందు బోవఁగలవు! (రాజును గట్టిగఁ గౌగిలించుకొని) ఓహో! జనులారా! మీ రాజేంద్రుఁ డనుభవించుచున్న మిత్రద్రోహ ఫలమును నేత్రోత్సవముగాఁ జూడుఁడు. నా బాహుయుగళ పరిబంధంబులన వీని నిటికించి యెముకలు చూర్ణ మగున ట్లొనర్చి__పిదప చిత్రవధ గావింతును.

చ ఎవఁడు చళుక్యభూవర మహీరుహమున్ దహియించె నగ్నియై
యెవఁ డపరాధదూరు నను నేడ్తెరఁ బట్టి పరాభవించె నా
యవమతి నాభుజాయుగళ మందు నిబంధితుఁడై నవాఁ డహో!
నవనవలేల? రండు ననుఁ జంపఁగఁ జాలిన శూరు లున్నచో.

రాణి—కొండారెడ్డి! చాలునులే__నీ యుపాలంభములు! నీవు శూరుఁడవైనచో త్రాగి పడియున్నవానిని బంధించి చంపుట పౌరుషము గాదు. అతనిచేతి కొక కత్తినిచ్చి సమయుద్ధమునకుఁ బిలువుము__అట్టి విజయము నీకు ఘనమైనది; గాని, యిది కాదు.

కొండా — (అనపోతనాయని వదలి) మహారాజీ — నీ యాజ్ఞాప్రకారమే చేయుదును. — ఓరీ! అనపోతా! రమ్ము — నాతోఁ బోరరమ్ము.

అన — (కొండారెడ్డినిఁ జూచి భయపడుచు) హా! చచ్చితి — చచ్చితి — కొండారెడ్డి నన్ను చంపుటకే వచ్చినాఁడు. ఓరీ విశ్వాసఘాతకుఁడా! నిన్ను పోషించిన రాజునుఁ జంపుట న్యాయమేనా?

కొం — గీ. రాణికిని, నాకుఁ గలదని యరకుఁగూర్చి
నను బరిభవించు టేరీతి న్యాయమయ్యె
నట్టి నిన్ను భీషణ సమరాగ్రహమునఁ
జంపుటయు నట్టి న్యాయమే! చదువులేల.

రమ్ము — శూరుడ వేని ఖడ్గాఖడ్గిఁ బోర రమ్ము.

అన — వెంకన్నా! ఇప్పుడు పౌరుషమునకు సమయము వచ్చినదిరా! ఏదీ ఒక్క బుడ్డి!

రాణి — (కోపముతో) ఛీ! ఏమి నీ పసిబుద్ధి! లజ్జానిసర్జనము చేసి వదరఁ జొచ్చితివా? ఇప్పుడు నీకు పౌరుషమునకై కావలసినది సారాయియా! ఓ శనేశ్వరావతారమా! ఇదిగో కరవాలము! నీ తండ్రి తాతల పేరు నిలువఁ బెట్టిన దీనిని ధరించి వీరుఁడవై ప్రకాశింపుము. ఇప్పుడు, నీవు యుద్ధము చేయకుంటివా — కొండారెడ్డిమాట యేమోకాని నేనే నిన్ను చంపెదను చూఁడు

అన — (వణకుచు) దేవీ! రక్షించు — రక్షించు — నన్ను కొండారెడ్డిచేఁ జంపించెదవా!

రాణి — ఎల చావవలెను? నీవే గెలువఁ గలవేమో!

అన — కల్ల — కల్ల — నేను గెలుచు టెక్కడిది? కొండారెడ్డి యెవటినో చంపి శిరస్సును సయితము తెచ్చినాఁడు. ఇట్టివాఁడు నన్ను సంహరించును గాని క్షమించునా? —

కొండా — ఓరీ! అనపోతా! చూఁడు మిదె ఖడ్గనారాయణుని శిరస్సు — నీ రక్తముచే దీని నభిషేకింప వచ్చితిని.

అన — (భీతిల్లి) అబ్బా ఎంత భయంకరము — ఖడ్గనారాయణుఁడే కొండారెడ్డిచే వధింపఁబడెనా! ఇఁక నా లెక్కయేమి? నేను బ్రతుకను — రాణీ! వెంకన్నతోఁ జెప్పుము — ఇప్పుడు, నా శరీరమున సత్తువ యేమియును లేదు. ఒక బుడ్డెడు — సారాయి ఘుటుక కంఠము జారినగాని, వీనితో పోరాడలేను.

రాణి — తిరిగి సారాయిమాట నెత్తుచుంటివా! నీ కీ పిఱికితనము సారాయివలనఁ గాదా కలిగినది? పాపాత్ముఁడగు వెంకన్న యింకను జీవించియుండె ననుకొంటివా? వాఁడా నా కత్తి కెదివఱకే యాహారమైనాఁడా! ఇదిగో వాని శవము! మారుమాటాడితివా నీగతియు నంతే!

కొండా—సెబాస్! వీరాంగనామణి సెబాస్! క్షత్రియకులమున కంతటికిని సత్కీర్తిని సంపాదించితివి!

అన—రాణీ! రాణీ!!—మన వెంకన్నను నీవే చంపితివా! ఇతకు తెగించినదానవు నన్నును చంపగలవు. నాకెట్లును అటు కొండారెడ్డిచేతనో ఇటు నీచేతనో చావు తప్పదు—హీనముగ ఆఁడుదాని చేతిలో అందు గళమునందు సూత్రముఁ గట్టిన యాఁడుదాని చేతిలో—చావనేల? కొండారెడ్డితోడనే పోరాడెదను—ఎవరికో యొకరికి జయము గల్గును—రారా—కొండారెడ్డీ రా—ఇదిగో నాకత్తి.

కొండా—రమ్ము—

(కొండారెడ్డియు, అనపోతనాయఁడును రణము చేయుదురు కొండారెడ్డి, యనపోతనాయని, గొంతు కోయఁబోఁగా కేదారనాథ, వీరభద్ర, కళాపూర్ణులు ప్రవే॥)

ఖడ్గ—ఓరీ! కొండారెడ్డీ! నీ గర్భశత్రుండనగు నేను జీవించియుండఁగా, నీ వెట్లనపోతనాయని చంపగలవు! (ఎదుర్కొనును.)

కొండా—(ఖడ్గనారాయణునిఁ జూచి, భ్రాంతుఁడై కత్తి క్రింద జాఱవిడిచి)

ఇదియేమి? పిశాచాకారము?

ఖడ్గ—(తన్ను చూచుకొని) వీరభద్రా! నా యాకృతి విపరీతముగ నున్నదా యేమి? కొండారెడ్డి యిట్లనుచున్నాఁడు!

వీర—క్రోధ ఘూర్ణాయమానమై—యుపగ నారసింహావతారమువలె నున్నది!

కొండా—ఆఁ! నారసింహావతారమా! కాదు—ఖడ్గనారాయణుడు పిశాచమై—నన్ను జంపవచ్చినాడు. ఓ ఖడ్గనారాయణుని మూర్తీ భజించిన యాత్మశక్తీ! నీకు నమస్కారము! నేను—వెంకన్నయని భ్రమించి నీతలగోసి తెచ్చితిని. నన్ను క్షమింపుము.

ఖడ్గ—ఓహో! తెలసినది! తెలసినది: కొండారెడ్డి యున్మత్తుడైనాడు. ఏ హేతువు చేతనో యితనికి సన్నిపాత మధ్యమున పిశాచభ్రాంతి గల్గినది. ఓరీ! కులద్రోహీ! నీవున్మత్తుడవైన సరియే—గతియేమైనను సరియే—నిన్ను జంపక మానను. రమ్ము—నాతో పోరరమ్ము—నీకభ్యుదయకాల మంతరించినది. ఇది నాకు తరుణము,

కొండా—కాదుండుము. పిశాచమవైన నీవిట్లనుట సహజమే. ఆశ్చర్యము లేదు: నీపాదములు వెనుకవైపున కున్నవో ముందువైపున కున్నవో చూడనిమ్ము, (వెనుక ముందులు పరికించును,)

ఖడ్గ—ఛీ! దురాలాపీ! నన్ను మఱపించి—ఏమరుపాటున బ్రతికిపో జూచుచుంటివా? నీ వెన్ని దొంగవేషములు వేసినను వదలువాడను గాను; నిలుపుము,

కొండా__(దగ్గఱకు వచ్చిరహస్యముగ) ఖడ్గనారాయణా ! సరే ! నీవు నన్నేమన్నను నేనిప్పుడు నీకు మిత్రుడనే కాని శత్రుడను గాను. ఐనను_ నాకొక సందేహము బాధించుచున్నది? తీర్చెదవా!

ఖడ్గ__నీ సర్వసందేహనివారణము చేయుటకే కదా_వచ్చితిని!

కొండా__నీకీ యనపోతనాయుడు గర్భశత్రువుగదా! అట్టివానిని నేను చంపవచ్చుచుండగా_నీవేల నన్నాటంక పఱచెదవు!

ఖడ్గ__అది యంతయు నీకేల? రణము చేయుదువా? శరణము చేయుదువా?

కొండా—నీవు పిశాచమవైనందున మనుష్యులకన్న నధిక క్రోధ ముండదగినదిగదా_ రమ్ము మనమిద్దఱమును కలసి వీనిని బంధింతము.

ఖడ్గ__ఛీ_ఇక శాంతించిన లాభములేదు. క్రమముగా నీ యున్మాద మతిరేకించుచున్నది. రమ్ము_బలవంతముగ నిన్ను రణమునకు చేరేపక తప్పదు: (కత్తి గిప్పుచు పైకొనుచున్నాడు.)

కొండా__ఆ__ఆ__శాంతింపవా? శాంతింపవా?

ఖడ్గ__ఇక శాంతిలేదు__దాంతిలేదు, రమ్ము.

కొండా__ఓరీ! ఎంత చెప్పినను వినవుగా! అట్లయిన__నీపిశాచాకృతిని గూడ ఘూమిపై లేకుండ జేసెదను రమ్ము.

[ఇద్దఱు పోరుదురు. కొండారెడ్డి ఖడ్గనారాయణుని చంపపోగా__వీరభగుడ్రుడు వెనుకనుండి కొండారెడ్డి కత్తిని లాగివేయును. కొండారెడ్డి పారిపోవును.]

అన__(ఖడ్గనారాయణుని పాదములపైబడి) ఖడ్గనారాయణా నేను నీయం దపరాధముం జేసినను నీవు నన్ను రక్షించితివి. నీ సౌజన్యము స్తుతిపాత్రమైనది నన్ను క్షమింపుము.

ఖడ్గ__ఛీ! పాపాత్ముడా లెమ్ము: నేను నీయందలి దయచే రక్షింపలేదు_ఇప్పుడు వధింపక మానను రమ్ము.

గీ. నిన్ను బంధించి నాతండ్రి సన్నిధాన
మందు, నిలిపెదనని సభయందు ప్రతిన
సేయుటను కొండరెడ్డి నిన్ జెనకకుండ
గాచిన నిన్ను; దయచేత గాదుసుమ్ము.

కొండారెడ్డిచే నీమరణంబు తప్పినను _ నాచే దప్పదురమ్ము__

కొండా__(చాటున దాగియుండి విని) భళీ ఖడ్గనారాయణా నీ హృదయము నింతదనుక గ్రహింపలేక పోయితిని.

అన—ఖడ్గనారాయణా! నేనిప్పుడసహాయుఁడను. నన్ను చంపిన నీ కేమియును లాభములేదు. కీర్తియును లేదు. నాతో నేల శాత్రవము! క్షమింపుమంటినే! కాళ్ళఁబడితినే! దయరాదా!

ఖడ్గ—అందులకే నీ ప్రాణములను నేను తీయను.

గీ. జనకునకు నిన్నొసంగి యజ్ఞాతవాస
దీక్ష వాపుకొనఁగ నెంచితిని; దురాత్మ!
నావలన నీకు హాని లే దేవిధమున
చంపినను మానినను నాదు జనకుఁ డొకఁడె!

అన—అయ్యయ్యో! అట్లని నన్ను బలవంతముగఁ గట్టుకొనిపోయి యనవేమారెడ్డి కడ నుంచెదవా! అతఁడు నాకు శాత్రవుఁడే! ఈసీతిలో నే నాతని దగ్గఱ దీనుఁడనై బంధితుడనై నిలువఁబడవలెనా?

ఖడ్గ—వీరభద్రా! కళాపూర్ణా! ఇక వీఁడు పోరాడుట కశక్తుఁడు—బంధింపుఁడు—మనము వీని బట్టుకొని పోవుదము.

(వీరభద్రకళాపూర్ణులు నాయుని బంధింపఁ బోవుదురు)

రాణి—(అడ్డము వచ్చి) ఖడ్గనారాయణా! నా చేత నింకను ఖడ్గము గలదు. నన్ను చంపి నా నాధునిఁ గొనిపొమ్ము.

ఖడ్గ—అమ్మా! పౌరుషమగు క్షత్రియుని గర్భమునఁ బుట్టిన నీవిట్లనుట తగినదే! కాని స్త్రీహత్య మాకు బొత్తిగా కూడదు. కావున నీవు రాణివాసమునకరుగుము.

రాణి—నాతో నిఁక విశేషముగా ప్రసంగింపకుము. మగవాఁడవేని రమ్ము—నావలె గాజులు తొడిగించుకొంటివా—చేతగాదని నాపతిని నాకిమ్ము.

ఖడ్గ—అట్లయిన నీకును బంధనము తప్పదు. రమ్ము.

(పోరాడఁగా రాణి పారిపోవును—అనపోతనాయుని బంధింతురు)

కొండా—(తటాలున వచ్చి ఖడ్గనారాయణుని పాదములఁ బడి) మహాత్మా! ఖడ్గనారాయణా! క్షమింపుము. ఎఱుఁగక నిన్నెన్నో యంటిని.

ఖడ్గ—కొండారెడ్డీ! లెమ్ము. నీ హృదయము నాకు తెలిసెను. కాని విధిలేక నీతో పోరాడితిని. ఇంక మన మన్నదమ్ములవలె నుందము. నా వంశపువాఁడవైన నీవు తాత్కాలికముగ రాచవారిం గలిసి కొన్నినాళ్ళు శాత్రవంబు నెఱపినను, నేటికి వంశమర్యాద నిలిపితివి, రమ్ము నన్నాలింగనము చేసికొమ్ము.

కొండా—మహాత్మా! నీవు నన్ను క్షమించితి ననినఁ గాని నేను నీపాదములు విడువను.

ఖడ్గ__పరాత్పరుడు నీపాపములను క్షమించెను. అంతర్వాణియట్లు - మనల నాశీర్వదించుచున్నది, మన కిక విజయమే సిద్ధాంతము లెమ్ము.

కొండా__ఖడ్గనారాయణా ధన్యాత్ముడ నైతిని.

ఖడ్గ__శూరాగ్రేసరా! నీవే మాపక్షమునఁ దోడుతనుండియున్నచో - మాకే కష్టము లేకుండునుగదా!

కొండా__ఖడ్గనారాయణా! నీవు నిజముగ ఖడ్గనారాయణుండవేనా! అతని ప్రేత వ్యక్తివి కావుగదా!

ఖడ్గ__నీ విట్లేల నున్మత్తుడ వైతివో - నాకు విస్మయముగనున్నది.

కొండా__నేను నిన్ను చంపితిని గావున-

ఖడ్గ__నన్నెప్పుడు చంపితివి?

కొండా__ఇదిగో నీశిరస్సు - (చూపును)

కళా__కొండారెడ్డిగా రిప్పుడు పూర్తిగా వంచింపబడిరి.

కొండా__ఎందుచేత ?

కళా__అది వీరభద్రు నిర్మించిన ఖడ్గనారాయణుని ప్రతిమాశిరస్సుగాని నిజమైనదిగాదు.

కొండా__(పరికించి) ఆహా! ఎంత ప్రకృతిసిద్ధముగ నున్నది. దీనింజూచి నేను వెకిలి నైతిని. అట్లయిన నీ యశుభచిహ్న మిక నేల? పారవేయనా ?

కళా__అశుభ మేమి? దీనివలన ఖడ్గనారాయణుని పీడ తొలంగెను,

ఖడ్గ__సోదరా! దీనిని పారవేయవలదు. దీనితో నింకను పనియున్నది. మన వెంటనే యుండనిమ్ము,

కొండా__సోదరా! ఇంక రెడ్డివిజయ పతాకము నెత్తుకొని ధరణికోటలో జరుగుచున్న యుద్ధమునకుఁ బోవుదము.

ఖడ్గ__ధరణికోటలో యుద్ధము జరుగుచున్నదా!

కొండా__ ఔను - నీతండ్రి నీపై బెంగచే వ్యాధిశయ్యపైనున్నాఁడు. అనపోతని తమ్ముఁడగు మాధవనాయఁడు యుద్ధము చేయుచున్నాఁడు.

ఖడ్గ__అట్లయిన ఆలసింపఁ దగదు రమ్ము.

అందఱు (పతాకముల నెత్తుకొని) జయ్! రెడ్డిసామ్రాజ్యలక్ష్మికీ జయ్.

(నిష్క్ర-9॥)

షష్ఠాంకము సంపూర్ణము.

ధరణికోట

— రెడ్డివీరుల సంగ్రామకథ —

సప్తమాంకము

1 వ రంగము

ధరణికోటలోని రాజమందిరము.

[వ్యాధిశయ్యపై - అనవేమారెడ్డి॥ ప్రక్కన ఎఱ్ఱాప్రగడ॥]

(46 వ అనుబంధము)

అ_వే_ (పరుండును)

ఎఱ్ఱా___అయ్యయ్యో! ఎంత ప్రారబ్ధము! ఘోరమైన సంగ్రామమువలన జరుగుచుండుట యేమి? శత్రునిర్జయ సమర్థుండగు కుమారవీరుడు దేశత్యాగియైపోవుట యేమి? ఈ మహారాజట్లుండుటయేమి? రెడ్డిరాజులకిక పరాజయమే కలుగనున్నదా! ఎట్టి సామ్రాజ్యమున కెంతలో నిట్టిపాటు గలిగెను.

అ_వే___(కలువరించుచు) నాయనా! నా బిడ్డ నారయణా! నా బిడ్డ నారాయణా!! నన్ను వదలి యెక్కడికిఁ బోయెదవు? తండ్రి నే! నీ తండ్రి నే!! నాయనా!

ఎఱ్ఱా___అదిగో మరల కలువరించుచున్నాఁడు, రాజేంద్రా ఏమి యీ కలువరింతలు.

అ_వే___(లేచి) ఎవరు మీరు? నా కుమారు నెత్తుకొని పోవచ్చిన దుష్టచిత్తులా? తెండు___తెండు___నా కుమారునిఁ దెచ్చి నాకిండు,

ఎఱ్ఱా___రాజేంద్రా! నేను ఎఱ్ఱాప్రగడను, నన్ను శత్రునిగా నేల భావించెదవు? నీ కుమారుఁడు సజీవిగానుండును. ఎన్నటికైన దర్శింపఁగలవు. దుఃఖింపకుము.

అ_వే___నాతండ్రి! ఎఱ్ఱాప్రగడా! ఇట్లు నాకుఁ బ్రియవాక్యములు పలికిన నీకు గనకాభిషేక మగునుగాక. నాకుమారుఁ డెక్కడ నున్నాఁడు? ఏదియో వార్త తెలిసినఁగాని మీరిట్లాడరు. నాకు వాని యునికి నెఱిఁగింపుఁడు. ఈ ముసలి భుజములపై నెత్తుకొని లాలించెదను.

ఎఱ్ఱా___నాకు తెలియదు; కాని, శీఘ్రకాలమున మనకన్నులఁ బడునను నాశ గల్గుచున్నది.

అ_వే___ఛీ! ఛీ! ఎవ్వరిని నమ్మ నింతేకదా! ఇంతేకదా! ఇంతేకదా నా బ్రతుకు?... ఔను_నాకిక వెలుగా నగునా? స్వల్పాపరాధమును ఘనముగాఁ బరిగణించి నా కుమా

రుని సకలదుర్గుణ లక్షితాకారుని పరాభవించి పంపితినే ఎక్కడ నున్నాడో
ఏయవస్థల ననుభవించుచున్నాఁడో! నా కింతైనఁ దెలియదయ్యె. ఎఱ్ఱాప్రగ్గడా
నేను మరణించులోపల నా కుమారునిఁ జూడఁ గలనా ?

ఎఱ్ఱా—అయ్యయ్యో! ఎంత తెంగటిల్లుచుంటివి: రాజేంద్రా! ధర్మస్వరూపుఁడవగు నీకు పరమేశ్వరుఁడు కష్టమును గలిగింపఁడు నామాటనమ్ముము.

అ_వే—కుమారా! కుమారా!

సీ, కఠినాత్ముఁడైన నా కన్నతండ్రి కతానఁ
జెకతి నిట్లని మృతిఁ జెందినావో-
అడవులలోన గుహాంతరంబుల నన్ను
కపియింపఁ జేతువో జవమునీవు
లలి-రెడ్డిసామ్రాజ్య లక్ష్మీ సమాశ్లేష
వరసౌఖ్యగరిమ మై మఱచినావో
బంధువర్గముల లోపలఁ దలనెత్తలే
కే గహనములలో దాగినావో-
గీ, పుత్రవాత్సల్యహీనుఁడౌ శాత్రవుండ
నైన ననుఁ గాంతువో లేదో! తనయ నీవు
తలఁకొఱవి నా కొసంగఁగాఁ దగిన నీదు
కరములను నేను బూదిగాఁ గలనో లేనో!

అ_వే—ఎఱ్ఱాప్రగ్గడా ఏ మాధ్వని !

ఎఱ్ఱా—మహారాజా! మహాసంకుల సంగ్రామము ప్రవర్తిల్లుచున్నది

అ_వే—నేడీ యర్ధరాత్రముననే, యుద్ధము జరుగుచున్నదా!

ఎఱ్ఱా—ఔను: మహారాజా! ఈ యుద్ధమింకొక జాము జరిగినచో దుదకుఁ బరా జయమే సిద్ధమని. సైనికులు తలంచుచున్నారు.

అ_వే—అయ్యయ్యో! ఇప్పుడు నాకుమారుఁ డున్నచో నీ శత్రువులను. సదమదించు శక్తిగలవాఁ డగును గదా!.........ఓ రెడ్డి రాజ్యలక్ష్మి! నీకుఁ జేతులార వైధవ్యమును సమకూర్చు నీ దురాత్ముఁడు, సంసిద్ధుఁ డైనాఁడు.

మ, జననీ రెడ్డిజయేందిరా! మిగుల, దుష్టాత్ముండనౌ నేను నా
తనయుం గ్రూరనిశాతవాక్యముల, సంధగ్ధాశయుం జేసి. దు
ర్జనులౌ శత్రులకప్పగించి, ధనముగ్ర క్రోధ దావాగ్ని కిం
ధనమైపోవఁగ నుంటి, కాల్పవె ననుం గారుణ్య చిత్తంబునన్.

(తెరలో)

ఓహో! రెడ్డివీరులారా! వెఱువకుఁడు! వెఱువకుఁడు — భిల్లసేనలతోఁ గృష్ణరాజు మీకు సహాయుఁ డయ్యె — కృష్ణరాజుతో వచ్చిన — భయంకర భిల్లవీరుం డెవ్వఁడో శత్రువుల నరఁటికంబముల వలె నఱుకుచున్నాఁడు. చెదరిపోయిన మీధైర్యమును సమకూర్చుకొనుఁడు —

అన — ఎఱ్ఱాప్రగ్గడా! ఇది మన రామాప్రగ్గడ ప్రబోధముగా నున్నది. ఎవ్వఁడో భిల్ల వీరుఁడు దారుణప్రవిదారణము సలుపుచున్నాఁడఁట? ఈ గవాక్షమార్గమునుండి రణచాతుర్యముం బరికింతము. రమ్ము —

ఎఱ్ఱా — మహారాజా! నా భుజాగ్రమునాని యుండుఁడు బలహీనతచే సోలిపోవఁగలరు.

(యథాప్రకారముగా, గవాక్షసమీపమున నిలతురు)

అన — ఎఱ్ఱాప్రగ్గడా! అటు చూడుము —

సీ. అగ్నిగోళంబుల ననుకరించెడు చల,
ద్రక్త విస్ఫార నేత్రములవాఁడు
బహువిధారిందము ప్రఖ్యాత పరశు — నం
కలిత దివ్యాంస భాగంబువాఁడు
బర్హిబర్హముతోడ, పాలపూసలతోడ
డంబైన శిఖిపింఛంబువాఁడు
అరిభీకరంబైన యసిచాలనముచేత,
మించిన భీతిఁ గల్పించువాఁడు

గీ. శ్యామలంబైన దివ్యతేజంబువాఁడు
శత్రురక్తాభిషేక యశంబువాఁడు
అహిత శిరకందుకక్రీడ లాడువాఁడు
భిల్లవీరుఁడు కనులకు విందు జేసె —

ఎఱ్ఱాప్రగ్గడా! ఈతఁ డెవ్వఁడో కాని, నా కీతని గౌగిలించుకొని, ముద్దాడ నపేక్ష గల్గుచున్నది సుమా!

(తెరలో)

ఓహో! ఎఱ్ఱాప్రగడ యెక్కడ! ఎఱ్ఱాప్రగడ ఎక్కడ! దక్షిణద్వారము రక్షణ రహితమై యున్నది. ఆయన, నా దెస నుండుమని చెప్పుడు. లేనిచో యాదారి రిపులు పురమున బ్రవేశింపగలరు

ఎఱ్ఱా — మహారాజా! నేను దక్షిణద్వారమున కరుగుదును. ఇంక మనకు పరాజయ భీతి లేదు. మీరు శాంతముగ పరుండుడు.

(అనవేమారెడ్డిని పరుండఁబెట్టి నిష్క్రమింతురు)

అన—(పరుండి నిద్రలో వణకుచు) తల్లీ! ఎవ్వరు నీవు? త్రిశూలపాణివై—నాపైకే విజృంభించి వచ్చెదవు? నేనేమి చేసితిని? ఏమి! నీవు రెడ్డి సామ్రాజ్య లక్ష్మివా? తల్లీ!—అట్లయిన నాదెసకు రాకుము.

గీ. విశ్వసితాన్వయ గౌరవాపేక్షమాని
శాత్రవులఁ గొల్చినట్టి విశ్వాసహీను,
లను, వధింపఁగ నగుఁగాని నను వధింప
నేమిపని? రెడ్డిరాజ్య రమా మతల్లి—

ఏమి? నీవునట్టివాఁడవే యనుచుంటివా?—పుత్త్రద్రోహివనుచుంటివా! అగును నేను పుత్త్రద్రోహినే! కావుననే యిట్లు లేశ్యంచుంటిని. పుత్త్రునిఁ బాసిన దుఃఖమే నిశిత్తకన్న నధికమై యుండ, నీవేల నన్నింకను శిక్షింపవలయును.— అమ్మా! రెడ్డిసామ్రాజ్యలక్ష్మీ—నీవు సర్వశక్తి క్రియాస్వరూపిణివి— నాకుమారుని నాకిమ్ము—నీయానతిచే వాని నీసామ్రాజ్యాధినాయకునిఁ జేసెదను—జేయకుండిన నాశిరస్సుఁ గొనుము—తల్లీ! క్రోధకటాక్షములతోడనే, తిరోహితవై పోయితివా? అటయిన నాగతి నేమి చెప్పిపోయితివి? నాకు మరణమే శరణమా...... తండ్రీ! ఖడ్గనారాయణా? నీవు నన్నుడి బాసిపోవుటచేతఁ గదా నాకీగతి ప్రాప్తించెను—నాతండ్రీ!—నీ వియోగదుఃఖమును నే నెట్లు సైరింతును కుమారా! కుమారా! (మూర్ఛిల్లును.)

(రాణి రహస్యముగా, కరవాలముం గొనివచ్చి రాజును చంపఁబోగా కొండా రెడ్డి వచ్చి, చేయిపట్టుకొనును.)

కొండా—ఓసీ! హంతకీ! పూజ్యుఁడగు మహారాజునే, చంపఁ దలంచుచుంటివా! నీకంఠము నుత్తరింతును చూడుము. (చంపఁబోవును.)

(కరవాలహస్తుఁడై—ఖడ్గనారాయణుఁడు అనపోతనాయని బంధించిన వీరభద్ర కళాపూర్ణులు, ప్రవేశము)

ఖడ్గ—సోదరా! ఇది యేమిపని!

కొండా—సోదరా! నీ వడ్డము రాకుము. ఇది మనమహారాజునే చంపఁదలఁచినది; దీనిని బ్రతుకనీయఁ గూడదు.

ఖడ్గ—నా మాట వినుము. స్త్రీహత్య మనకు తగినది కాదు.

కొండా—ఓసీ! దుష్టురాలా! నీ ప్రాణములను మాత్రము వదలితిని. నీకు బంధనము తప్పదు.

(వీరభద్ర, కళాపూర్ణులు రాణిని బంధింతురు.)

అన—(లేచి)మీ రెవ్వరు?

కొండా__రాజేంద్రా! నాయపరాధములు క్షమింపుము. నేను కొండారెడ్డిని.

అ.వే__ఓరీ! కొండారెడ్డీ! నాపుత్రుని బంధింపఁ జేసితివి గాదా! నీయుసురు తగిలియే నేనిప్పటికి పుత్రహీనుఁడనై యున్నానురా!

కొండా__మహారాజా! నద్రోహములకు ఫలము ననుభవించితిని. ఇక నాకు ప్రాయశ్చిత్తము వలదు. నీవాఁడను నన్ను నీ రెడ్లలోఁ గలుపుకొనుము. అనపోతినాయని బంధించి తెచ్చితిని.

ఖడ్గ__రాజేంద్రా! అనపోతనాయుని రాణి మిమ్ము వధింపఁ బంపుచుండఁగా__నీకొండారెడ్డియు మిమ్ము రక్షించెను.

అ.వే__కొండారెడ్డీ! చిరాయుష్మంతుఁడవు కమ్ము నాయనా! కాని యీముసలి నాలిని__చావనీయకుండ, రక్షించితివేలనయ్యా!

కొండా__ఇంక మీకేల విచారము? అనపోతనాయుఁడు బంధితుఁడై మీయెదుట నున్నాఁడు, చూడుడు.

అ.వే__ఆతని నెవరు బంధించిరి.

కొండా__ఈ కేదారనాథుఁడు__

అ.వే__నాకుమారుఁడు బంధింపలేదా?

కొండా__లేదు__

అ.వే__అట్లయిన యిక నాకుమారుఁడు నా మొగము చూపఁడు. వానికిని, నాకును, ఋణము తీరిపోయినది.

కొండా__ఇంకను నీకుమారుఁ డెక్కడ! ఇదిగో శిరస్సు!

అ.వే__హా! కుమారా!! (మూర్ఛిల్లును.)

(తెరవ్రాలును.)

—♦—

2 రంగము__ధరణికోటలో

(అనవేమారెడ్డి దర్బారు)

(బంధితులగు అనపోతనాయుఁడును రాణియు నొకప్రక్కనుందురు)

(అనవేమారెడ్డి, ఎఱ్ఱాప్రగ్గడ, రామాప్రగ్గడ, మల్లినాథుఁడు, కృష్ణరాజు, కొండారెడ్డి, ఖడ్గనారాయణుఁడు, కళాపూర్ణుఁడు, వీరభద్రుఁడు ప్రవేశింతురు.)

అ.వే ఎఱ్ఱాప్రగ్గడా! అందఱును వచ్చిరా?

ఎఱ్ఱా__ఆఁ! వచ్చినారు__

అ.వే__అయ్యయ్యో! మొండిపై పిండమునకు, నాపాపు మొగము చూపించుచు__ చెట్టంతకొడుకును మ్రింగి యుడుకు విధిలేక, సఫలు సయితము సాగింపవలసి

వచ్చెనా? నన్నేల శత్రురాణిచే చావనీయక. కొండారెడ్డి బ్రతికించెను!

గీ. జయము లభియించెనను, సంతసంబు నాదు
హృదయమునఁ దోపదొక్కింతయేని గాని,
రణఫలంబు, కుమారమారణ ఫలంబె
గాని, నాకిది విజయంబు గాదు కాదు;

ఖడ్గ—(దగ్గరకి వచ్చి) స్వామీ! తమ కుమారులము మేముండలమునా గామా! తమకు కుమారులు లేని కొఱత యేమి?

అ_వే__ఎవరు మీరు?

ఖడ్గ__స్వామీ! రాచకొండ రాజును - రాణిని బట్టితెచ్చిన కేదారనాథుడను సన్యాసిని__

అ_వే__అయ్యా! సన్యాసివగు నీ కింత పరాక్రమ మెక్కడనుండి వచ్చెను?

ఖడ్గ__యోగులకు సర్వశక్తులును, గగతలానులకము లని యెఱుఁగరా?

అ_వే__అయ్యా! నీవు శత్రురాజును బట్టుట చేత నా కుపకారము చేయబోయి, యపకారము చేసితివి సుమా!

ఖడ్గ__అయ్యా! నాయపకారమేమి?

అ_వే__అపకారమే కాదా! అనపోతని బంధింపక నా మొగము చూపకని గదా, నా కుమారు డాసభలో ప్రతిన బట్టెను. ఇప్పుడు__వాని కనపోతని బంధించు మార్గము లేదు నాకు వానిని చూచుప్రాప్తి లేదు.

ఖడ్గ_అంత పుత్రవాత్సల్యముగల మీ రట్టి షంతులచే నేల మీ కుమారుని నిర్బంధించిరి?

అ వే__అదేనోయి నాయనా! నా బుద్ధిహీనత. అదేనోయి

చ, మతిచెడి, వార్ధకంబునఁ గుమారునిఁ దిట్టి పరాభవించితిన్;
ప్రతినదొనర్చి—పుత్రకుఁడు బంధుల రాజ్యము వీడిపోయె—నా
కతుకము గంగలోఁ గలిపె; కూర్చుకువా రెవరింక నాకు, నా
మృతికిఁ దిలోదకంబు లొనరించెడు వారును లేరు ధారుణిన్.

ఖడ్గ__చిన్నకొడుకున్నాడుగదా!

అ_వే__చిన్నకొడుకా? ఎవరు కలగనిరి? ఇంతకొడుకు కట్లమ్యోనుగదా! ఇక వీడా? ముక్కులోని వెండ్రుక కొప్పులోని కెదిగెనమాటగదా! అదిగాక, వాడును, యుద్ధమున గాయములు తగిలి వైద్యుల చేతులలో నున్నాడు!

ఖడ్గ__రాజేంద్రా! అట్లయిన, నేను నీకు తలలో నాల్కగానుండెదను. పెద్దకాలమున మీ ముప్పు వెడలించెదను. నన్ను పెంచుకొనరాదా!

అ-వే—నాకంతటి యనుగ్రహ మేలకలుగును? మీరు సర్వశక్తులుగల యోగిసత్తములుగదా!

ఖడ్గ—మీకా భయమేల? నే నుండెద ననుచుంటిని గాదా!

అ-వే—ఆహా!—ఇట్టియున పెంచుకొందును కాదు—నన్నే నీవీ పెద్దకాలమున కుమారునిగాఁ బెంచుకొనుము తండ్రీ! యిట్లురమ్ము. నిన్నుఁ జూచిన నా కుమారుని జూచినట్లానందము గలుగుచున్నది.

చ. ఘనకళలుగన్; దేహమున పుత్రగాత్రముల దాకినట్లు నా
యులముట్టు పోయె—తాపము, లయుంబుబు, చందనసాంద్రచంద్రికా
కలిత. హిమాంబుపూర్ణ నదకన్నర సేవనమైన భాతి నా
యులంత యణంగె నయ్యా! తనయా! నను జేరఁగరమ్ము; బిగ్గఁగొన్

(తొడలపైఁ గూర్చుండఁ బెట్టుకొని)

ఏమి యీ మహానంద పారవశ్యము!

గీ. ఎవని కరుణపునన్ జనియించి నట్టి
వీని నాలింగనంబు గావించినంత
నా యనుగు పట్టి ఖడ్గనారాయణుండు,
మఱపునకు వచ్చుచుండె విస్మయము నిండె.

అన్నట్లు—నాయనా! నీవు సర్వశక్తిస్వరూపుఁడ వంటివే! అంత యామేటి శక్తి నీయందున్నచో—నాకుమారుని, నీ శక్తిచేఁ దెప్పించి నా కీయవేల?—

ఖడ్గ—అయ్యా! ఇదేమి న్యాయము! నన్ను మీరిప్పుడేకదా పెంచుకొంటిరి! మీకుమారుని నేను తెప్పించి, యిచ్చినచో నీ రాజ్యమున కధికారి యాతఁడా నేనా—?

అ-వే—నీకే రాజ్యము నిచ్చెదను. అతఁడు, నీకు సేవచేయుచు, నమ్మకుఁడై యుండును.

ఖడ్గ—అట్లాతఁడు సమ్మతింప వలయునుగదా! నాకేమి నమ్మకము?

అ-వే—అయ్యయ్యో! నాకుమారుఁ డట్టి యవిధేయుఁడు కాఁడయ్యా!—అతఁడు నే గీచినగీటు దాటఁడయ్యా! నేనేదుర్మార్గుఁడనై వాని నింతఁ జేసితిని. నాయనా ఖడ్గనారాయణా! ఎక్కడ నున్నావురా తండ్రీ!

ఖడ్గ—అయ్యా! మీ విచారమును జూచిన కొలదియు, నాకు జాలియగుచున్నది పోనిండు. మీ కుమారుఁడు నాకు రాజ్యమీయనిండు. ఈయక పోవనిండు. నే నిప్పుడే మీ పుత్త్రుని మీకుఁ దప్పించియిచ్చెదను. ఒక్క క్షణము కన్నులు మూసికొనుఁడు.

అ-వే—(కన్నులు మూసికొనును.)

ఖడ్గ—వీరభద్రకళాశార్దూలా రా! మీ రీ వస్త్రమును నాకడ్డముగఁ బట్టియుండుఁడు.

వీర-కళా—(అట్లు చేయుదురు)

ఖడ్గ— [రూపము మారి ఖిల్జీ యగును]

వీర.కళా—(కాండపటము తీసివేయుదురు)

అ-వే—ఆహా! ఏమిది? కేదారనాథా! మాకు ధరణికోట యుద్ధమున జయముగల్గించిన ఖిల్జీఁడు కనఁబడుచున్నాఁడు.

అందఱు—జయ్! ఖిల్జీవీరునకు జయ్!-

వీర-కళా—(తిరిగి కాండపటము మూయుదురు)

ఖడ్గ—(అఘ్ఘను వేషమునఁ గనఁబడును.)

వీర-కళా—(పటము తీసివేయుదురు.) ఏమిది? ఈ దుష్టుఁడు-అనపోతనాయునికి నాపై నలుకఁ గల్పించ-వెంకన్నకు లంచమిచ్చిన యాఫ్ఘనులలో నొక్కఁడు!-

అనపో— అయ్యా! అఫ్ఘనవీరా! నన్ను రక్షింపరమ్ము— ఈదురాత్ములు నన్ను బంధించి బాధించుచున్నారు

కొండా—ఛీ! దుష్టరాజభ్రాతమా! ఇప్పుడు నిన్ను యాఫ్ఘనుఁడెవ్వఁడు రక్షింప వచ్చునా? నోరు మూయుము. వాఁడు నీ కన్నులయెదుట ఖండింపఁబడును, చూడుము. ఓరీ!—అఘ్ఘను పిశాచమా అప్పుడటు కేదారుని కడనుండి బ్రతికి పోయితివి; గాని, యీ రెడ్డిసింధునోన— వంటయింటి శశమువలెఁ జిక్కితివి. చూడుము; నిన్నేమి చేసెదనో—

గీ నీచుఁడైనట్టి వెంకన్నతో చెలిమి వ
హించి నాయందు నిందఁ గల్పించి శత్రు
రాజుచే నాకు నన్నుఁ బరాభవింపఁ
బ్రేరణము జేసి తిప్పుడు నూఁతేండ్లు నిండె.

క-వీ—[కాండపటము మూయుదురు.]

ఎల్ల—[పట్టుకొని] కొండారెడ్డిగారూ! ఏమి యీతొందరపాటు— ఇది కేదారనాథుని మంత్రశక్తి గాని నిజము కాదు.

కొండా—ఊఁ-కేదారనాథుఁ డెవ్వఁడో—నేనెఱుఁగక పోలేదు.

ఖడ్గ—(నిజాకృతిని దాల్చును]

క-వీ—[కాండ పటము తీయుదురు.)

అ-వే—(పారవశ్యముతో వణకుచు] కుమారా! కుమారా! ఖడ్గనారాయణా! ఖడ్గనారాయణా! వచ్చితివా! (కౌఁగిలించుకొనఁబోయి మూర్ఛిల్లును.]

ఖడ్గ—[వగ్గజకుఁ బోయి శిరమ్మును తొడపై నుంచుకొని] హా! జనకా! నీకు నేనెంత దుఃఖముఁ గల్పించితిని!

సీ. అగ్రహించుచు నీ యాజ్ఞఁ గొననేగాని
　　　　యీ పుత్రశోకాగ్ని మొలకఁ గానైతి
　ప్రభవించితినంచుఁ బరితపించుటఁ గాని
　　　　యీ ప్రాయమున మొలకఁ గానైతి
　దుర్మార్గుని నిన్నెత్తి పోషించితిని గాని
　　　　భగ్నమైన నీ దుఃఖ మొలకఁ గానైతి
　కఠినచిత్తుఁ గని నన్నెయించితిని గాని
　　　　యిటులఁ గృశింపు నవం చెలిమిఁ గానైతి
　గీ. పుత్రజీవన జీవనాభ్యుదయము నిన్ను
　　నొప్పదించితి; నీ ప్రేముఁ దలఁపనైతి
　　నీ సహాశ్లేష సౌఖ్య మొందితిని గాని
　　యనుచు నా తండ్రి! నిన్నవి దుఃఖ మొదనైతి

ఆ_వే—[లేచి] తనయా! ఎన్ని నాళ్ళకు నా కన్నులఁ బడితివి తండ్రీ! నా పెండి ప్రాణములు నిన్ను చూచుటకుఁ గదా యిన్ని నాళ్లు బ్రతికియున్నవి! నాయనా! నా ప్రాణములు నిలుపుటకు గదా నీవు తిరిగి వచ్చితివి!

47వ అనుబంధము.

ఖడ్గ—నా యపరాధములను క్షమింపుము. నాకై దుఃఖింపకుము. కన్నులు తుడుచుకొనుము.

ఆ_వే—కుమారా! అట్లయిన నీవును నన్ను క్షమింపవలసి యున్నది. కేదారనాధునకు నీ రాజ్యము నిచ్చునట్లు—వాగ్దానము చేసితిని. నామాట నిలుపుము. ఏఁడీ... ...కేదారనాధుఁ డెక్కడ!......

ఖడ్గ—నాయనగారూ! కేదారనాధుఁడు నాలోఁ గలసిపోయినాఁడు ఇఁక మీకు కేదారనాధుఁడు గాన్పింపఁడు.

ఆ_వే—ఏమీ! అట్లయిన నీవే కేదారనాధుఁడవా?

ఖడ్గ—ఒక్క కేదారనాధుఁడనే కాను. చిత్తగింపుఁడు.

సీ. అనపోతనాయని యాస్థానమందు క
　　　　వటవృత్తి నున్న యాఘ్రను త నేన

కొండా—ఆఁ! ఏమీ! ఆశ్చర్యము! అట్లయిన మిగత యొద్ద వాఘ్రుఁడు నెవ్వఁడు?

ఖడ్గ—ఒకఁడు నేను—ఇంకొకఁడు మల్లినాథుఁడు—మఱియొకఁడు కృష్ణరాజు—అనపోతనాయునికిని నీకును వైరోప్యము గల్గఁగాని నీవు మా శత్రువునకు రావని శంకన్నను లోఁబఱచుకొని రాణితో నీకు సంబంధమునుఁ గల్పించి—బుద్ధి పూర్వకముగ ననపోతనాయునిచే నీకు పరాభవము చేయించితిమి. మమ్ము క్షమింపుము.

కొండా—ఆర్యా! మీరు చేయించినది నాకు పరాభవము కాదు, నిజముగా నాకు మహోపకారము.

అనపో—అహాహా! ఎంత మోసమునకు లోఁబడితిని:

రాణి—(భర్తతో) ఓ గుడ్డిరాజా! ఇప్పుడైన నిజము తెలిసికొంటివా?

అనపో—తెలిసికొంటిని—నేనేమి చేయుదును?

రాణి—ఏమి చేయుదువు. దుఃఖింపుము—ఒడిలోని తాఁచు పాములని యెఱుఁగక అష్టను వేషములను విశ్వసించి రెడ్లను తఱిఁ దాల్చుకొంటివి. అనుభవింపక తీరునా?

అనపో—దేవీ! చచ్చిన బురదపామును కొట్టనేల?

రాణి—కొట్టుట చాలదు; నిన్ను చంపవలెను.

ఖడ్గ—సీ. అనపోతనాయునిఁ గొని తెచ్చి నీపాద
తలి నుంచినట్టి ఘాతకుఁడ నేనె

అందఱు—జయ్! ఖడ్గనారాయణునకు జయ్!

ఖడ్గ—సీ. ధరణికోటను శాత్రవుల రూపడఁగించి
విజయమందిన భిల్లవీరుఁడనె

ఎఱ్ఱా—ఆహా! ఏమి యీ మాయాభిల్లుని ప్రతాపము!!

అందఱు—జయ్! మాయాభిల్లునకు జయ్!

ఖడ్గ—సీ. సభలోన నానాఁడు సల్పిన ప్రతిన దీ
ర్చంగఁ గన్న మీ యువరాజు నేనె

ఆ-వే—నాయనా! నీ ఖడ్గనారాయణ బిరుదమును తిరిగి నీకిచ్చితి. నేను యౌవ రాజ్య పట్టాభిషేకమే కాదు పట్టాభిషేకమునే చేయుచున్నాను.

ఆ ముసలి నాతి భారమును దీర్పంగా లేను
ప్రభుఁడ వీవె రెడ్డిరాజ్యమునకు
గాన నీ భుజాగ్ర కలితాసనంబున
పూజ్యయగును రెడ్డి రాజలక్ష్మీ కిరీటముంచుచు.)

అందఱు—(కరతాళములు చేయుదురు)

ఎల్లా — సభ్యులెవ్వరును లేనవారు ఇంకను విచారింపవలసిన యభియోగములు చాల గలవు. మీరు చూడవలసిన చిత్రమంతయు నిప్పుడే.

అ-వే — నాయనా! ఖడ్గనారాయణా! ఇప్పుడు రాజవు నీవే. కావున బంధితులై యున్న మన శత్రు దంపతులకు శిక్ష — నీవే — విధింపుము.

ఖడ్గ — కొండారెడ్డిగారూ! మీ యుద్దేశ మేమి?

కొండా — ఈ విశ్వాస హీనులకు జన్మాంతర కారాగృహ శిక్ష విధించినను పాపము లేదు.

రాణి — రాజేంద్రా! ఈ పితికిపందయగు రాజును వివాహ మాడినందువలన నేనువయిత్రిగతికి లోనైతిని. క్షత్రియుని కడుపున నెట్టివాడు పుట్టెననిన నా కాశ్చర్యముగా నున్నది.

ఎల్లా — సభాసదులారా! ఈ విషయమున నా మనవి యొకటి గలదు. రాణి సందేహమును దీనితో దీరును. వీరభద్ర జనకజననులు భిక్షకులై తిరుగుచుండగా — నేను మా యింట నుంచి రక్షించుచున్నాను. వీరారెడ్డి — యీ యనపోతనాయుని జన్మరహస్యమును నాతో జెప్పెను. ఈతని తల్లి పుత్రసంతతిలేక యొక దాసీ పుత్రుని దెచ్చుకొని తన తనయను దాసి కిచ్చివేసెను. ఇతడు దాసీపుత్రుడు గాని, క్షత్రియుడు గాడు. ఆదాసి కొసంగబడిన బాలికయే నిలయుటట. దాసి తన మరణకాలమున వీరారెడ్డిచే పోషింపబడి ఈ రహస్యము నతని కెఱింగించెనట!

రాణి — ఆ! ఏమి? నేనెట్టి పరాభవ వాక్యములను వినుచుంటిని. ఈనీచుని ప్రవర్తనను నేను తొలినుండియు సందేహించుచునే యుంటిని. పూజ్యమైన నా వంశమున కీదుష్టునివలన తీరని మచ్చ ఘటించెను. ఎన్నినాళ్ళజ్ఞానమున నెఱుంగక వీనితో గాపురము చేసితిని? ఛీ! ఇక నాకీ జన్మమేల? వీని సంహరించి నేనును వీరశయ్య నలంకరించెదను. (బంధనములు త్రెంచుకొనును)

అనపో — రాణీ! రాణీ! సాహసింపకుము.

రాణి — ఛీ! పాపాత్మా! నాకింక శాంతి యెక్కడిది? మన మిరువురమును బ్రతికి యీ రెడ్లచే బరాభవము నందుటకన్న మరణమే శ్రేయమని నీకేల తోచదయ్యెను. చావు దురాత్ముడా!

(రాజును చంపి తానును పొడుచుకొనును)

అందఱు — హా! ఘోరము — ఘోరము.

ఎల్లా — పట్టాభిషేక మందిరము శవసహితమగుట శ్రేయము కాదు. తొలగింపవలయు.

(భటులు ఇద్దఱిని తొలగింతురు.)

ఖడ్గ — కొండారెడ్డిగారూ! పాపము తొలగెనింకయు మీరు వీరభద్రను వలచి యుంటిరే! ఆమె యిప్పుడు మీకు కావలెనా?

కొండా—మిత్రమా! ఏమిది? నన్ను శంకించుటకా యిట్లడిగెదవు? నీవు ప్రేమించిన భాగ్యవతి నాకు మాతృతుల్యురాలు గదా కావలయును.

ఖడ్గ—అట్లుకాదు; నీవే యొకవేళ స్వీకరించి యీ కిచ్చివేసినచో?

కొండా—వలదు; అట్టిమాటలు మీ నోటను నేను వినుటయు ధర్మవిరుద్ధము—అదిగాక నే నీజన్మమున వివాహమును మానెదనని ప్రతిజ్ఞ చేసికొంటిని

ఖడ్గ—ఎందుచేత?

కొండా—నన్నెంతో బలవత్తరముగా ప్రేమించినట్లు—పైకి నటించుచు అన్నపూర్ణ రహస్యముగ మఱియొకనితో వ్యభిచరించుట నేను చూచితిని. అప్పటినుండియు నీ ప్రపంచమున పాతివ్రత్యము గల స్త్రీ యుండదనియు నాకు వివాహమే వలదనియు నొకటే సంకల్పము చేసికొంటిని

కళా—అయ్యా! అన్నపూర్ణ యెవ్వనితో వ్యభిచరించెనో చెప్పగలరా?

కొండా—విక్రమరాజుతో

కళా—అంతేనా? మఱి యెవ్వరితోనైననా?

కొండా—మఱియొకరి విషయమును నేను చూడలేదు—వినలేదు—మఱియొకరేల కావలయును? విక్రమరాజు చాలడా? నాడు మగవాడు కాడా? వానితో స్నేహము కూడ నింద్యము కాదా!

కళా—కొండారెడ్డి గారూ అదేమిమాట? ఆమె తొలుత మిమ్ము వలచినదట! మీరు నిరాకరించితిరట!- అప్పుడు తనదారి యేదియో చూచుకొనకుండునా?

కొండా—కళాపూర్ణా! నీకు తెలియ దూరకుండుము.

అ-వే—ఔను-పాపము వీరభద్రా! అన్నపూర్ణ లేరే!-

కవి—మహారాజా! మేమిందే యున్నాము.

(వేషములు దీసివేయుదురు)

అ-వే—నాబిడ్డా! వీరభద్రుడను పేరుతో పురుషరూపముననుంటివా! నీతండ్రియు నేనును ప్రాణవిత్తులము నాతల్లీ! దగ్గఱకు రమ్మా.

వీర—[సవినయమున నిలుచును]

కొండా—హా! దుష్కృతీ! అన్నపూర్ణా! కళాపూర్ణుడను పేరుతో నున్నది నీవా? నన్నెంత మోసగించితివి!

(విక్రమరాజు ప్ర॥)

అన్న—బావా! నన్ను క్షమింతువా?

కొండా—నిన్నింక క్షమింపనగునేమి? నీవు విక్రముని వలచితివి గదా! పొమ్మా. వానిదగ్గఱకే పొమ్ము.

అన్న—పోనిమ్ము- నీకిష్టములేకున్న నేనేమి చేయుదును. విక్రముని దగ్గఱకే పోవుదును. ప్రాణేశ్వరా! విక్రమరాజా! వచ్చితివా? (విక్రముని కౌగిలించుకొనును)

కొం—ఛీ! ఛటా! తెంగరివై యింతటి సభలో నొకతె తుంటరి నాలింగనము చేసి కొంటివా? నిన్ను చంపి యుందును.

అన్న—(నవ్వుచుండును.)

కొం—ఏమి నవ్వెదవు? నన్ను వెఱ్ఱివాని గాఁ దలఁచితివా?

అన్న—బావా! నేనే గెలిచితిని.

కొం—ఛీ! నీవు గెల్చుటేమి?

అన్న—నాడు జూదసాలలో నేనే గెలుతునంటి నే! మఱచితివా?

కొం—ఔను జ్ఞప్తియున్నది? ఏమన్న?

అన్న—అటు చూడుము—

[విక్రమరాజు నీలగా మారును]

కొం—ఈ బాలయెవ్వరు?

అన్న—విక్రమరాజు

కొం—ఈమె నీలగాదా? నీల చచ్చెనని వింటినే?

నీల—నీలచచ్చి విక్రమరాజయ్యెను. విక్రమరాజు వచ్చి నీలయయ్యెను నీలావిక్రములకు భేదమేమున్నది

కొం—ఔరా! ఏమి యీమోసము ఈ వనితలు యుద్ధమున పురుషాకృతులను ధరించి చిత్రవైచిత్ర్యములొనరించిరి కాబోలు.

అన్న—బావా! నేనే గెలిచితినా?

కొండా—మరదలా! నీవే గెలిచితివే?

ఖడ్గ—జనకా! ఈవీరభద్ర సంగ్రామమున నా ప్రాణములను రక్షించినది ఈమెకాను. పురుషాకృతులతో మనకు జయముగూర్చిన నీలాన్నపూర్ణలకును బహుమానములు చేయవలయును.

అ-వే—నాయనా! అదే నేనును చూచుచున్నాను. ఈ రెడ్డివిజయ సందర్భమున వీరభద్రా ఖడ్గనాయకులకును, అన్నపూర్ణాకొండారెడ్డులకును, నీలాకృష్ణరాజులకును నాచేతులతో కల్యాణములు చేసి కృతార్థుఁడను కాఁగోరుచున్నాను. అదిగాక అనపోతనాయని తమ్ముఁడగు మాధవనాయుఁడు ధరణికోట యుద్ధమున మరణించి నందువలనను, దాసీపుత్రుఁడగు అనపోతనాయని యనంతరము రాచకొండకు నిజమైన వారసురాలు నీలయే కావునను, నీలాకృష్ణరాజులకు తద్రాజ్యము నొసంగుచున్నాను.

అందఱు—[కరతాళములు చేయుచు] రెడ్డిరాజ్యలక్ష్మీకీజయ్! రెడ్డిరాజ్యలక్ష్మీకీజయ్!

(యథావిధముగా కల్యాణములు చేయుదురు.]

మంగళం, మంగళం మహత్ శ్రీ శ్రీ శ్రీ

గద్య.

ఇది శ్రీ సోమరాజాన్వయ పయఃపారావార రాకాసుధాకరుండును,
కోదండరామ చూడమాంబా గర్భ శుక్తి ముక్తాఫలంబును,
శ్రీభద్రాచల సీతారామచంద్ర వరప్రసాదలబ్ధ కవితా విభాసి
తుండును, భారద్వాజస గోత్ర పవిత్రాపస్తంబ సూత్రుం
డును, నగు దేశపాండ్య రామానుజరాయ కవివరేణ్య
ప్రణీతంబైన రెడ్డిసంగ్రామవిజయ నామాంతరంబగు
ధరణికోట నాటకంబున సప్తమాంకము
సర్గంబును సంపూర్ణము

★

అనుబంధములు

1. అన్నపూర్ణ—కన్నడ—ఆది.

ఓహోహో । సుకుమారుఁడో యీతండూ ॥ఓ॥ సరసిజమున దగు । ముఖకమలము గన । సంతస మయ్యెను కల్యాణీ ॥ఓ॥ భువి కేతెంచిన యింద్రుండో । పూర్ణకళాయుత చంద్రుండో । సుదతియుం తటి సుందరుఁ గనుగొన । కనులకు విందై కనుపడెఁగా ఆశ్చర్య । మయ్యెఁగా । దినకరు విధమున । వెలిఁగెఁడుగా ।ఓ।

2. వీరభద్ర—బ్యాగ్—ఆది. (ఎంతటి పురుషార్థంబనుచు వలె)

ఎంతటి పరిహాసంబుఁను గావించెదవో । ఓతరళేక్షణ నీ ॥వెం॥ స్వాంతము నందున నను మానింపక । సరసిజముఖి నా । వరు నెఱిఁగింప నీ ।వెం। (పా శ) ఆ మదీయ మానస చోరుండు । అభిమాన। ధనుండు । మనసిజ తేజుఁడూ ।ఆ। మదనసమునిఁ బాగడనిమది నిదురను సుఖమును విడచితి । నాధీరుని పొడగాంచెద । నెటుగాంచిన నీ ॥వెం॥

౩. వీరభద్ర—హనుమత్తోడి—ఆది.

విమలోజ్వలాంగినా । వెతనెంత దెల్పుదు ।వి। జలజాత నేత్రినిగూడు టెనాటికో ।వి। 1. జనకుఁడు ధరణీకోట । జననాధ పుత్రిని । సఖ యరో నాకుఁ గూర్ప । సంకల్ప మొనరించె ।వి। 2. నిన్నటి రాత్రిరి । నెన్నోవిఘ్నంబుల । ననుఁగూర్పి మనవారు । తలపోసి నారమ్మా ।విమ।

4. ఖడ్గనారాయణుఁడు—బీళాపలాస్—రూపకం.

ఆహా నే ధన్యుఁడన్ । అనుపమగుణ మాన్యుఁడన్ ॥ఆ॥ దేహ గేహములు పవిత్ర । తనుగనె । నఘములు నమసెను ।ఆ। చెఱకు వంటి జోదు । విడ । చిన ఫిరంగిగుండు । చెదరి హృదయ సీమనెల్ల । వికావికలు జేసెను ॥ఆహాహా॥

5. ఖడ్గనారాయణుఁడు— సురట —త్రిశ్రగతి.

ఏమనివర్ణింపఁగలను । భామాసౌందర్యమహిమ ॥యే॥ కాముని చేములికియో ।జ॥ గన్నులయగు కలికియో ॥యే॥ మోహన రూప

విభాసిత । ముఖజిత చంద్రవిలాసిత । యూహో కనులకుగట్టిన । యటు లదోచు సుందరి । నే ।నేమ।

6. కొండారెడ్డిబ్యాస్—ఆది. (హరహర నాసోదరునిటువలె)

ఆ వీరభద్రు గావించినయూ – హంతక, దుర్మంపక వీడెదనా– చోరుడుపాపవి – చారుడు కలుషవి – హోరుడు సుగుణవి – దూరుడుగా ।ఆ। ఖలుండుమూ – ననమునము-త్సరమున మా-నవతిగనెన్ ।ఆ। (సాకె) ఆకలుష విచారగుంఠ – ఖడ్గనారాయణుడూ – హో మదీయ మాతులాంతః పురచోరుండూ-పద్మనాయ కంఖండరాజ్య గర్భవైరుండూ – రెడ్డిభూనాథాభి మానుండూ -(మిశ్ర) పద్మనాయకులను – బరిమార్పగానెంచి – బద్ధవైరముబూను పాపాత్మ నమ్మేనా–ఖంటఖండములుగ – గావింతుగా ।ఆ।

7. అన్నపూర్ణ—కన్నడ—ఆది. (శపము సిడుమమ్మావలె)

కోపము విడుమయ్యా – మామీదనీ ।కో। నీపయిసుంతయు – పాపము దలంపము ।కో। విమల శీలసా – ధు సుగుణజాలను – విప్రశచరితను – వీరభద్రును – ఎన్నికష్టముల ముంపనున్నావో – నీ పాదములను – నిరతము గొలిచెద ।కో।

8. అన్నపూర్ణ—మోహన—రూపకం.

ఇంత నిరాకరణము నీ – కేలఁ కలిగెనో నాథా ।ఇం। వంత గించి – భ్రాంతిముంచి పరిభవించుట యిదివాదా ।ఇం। మఱదలిపైఁ గృపారసము – మఱచితివో – గుణభూషణ – కరుణలేక – కఠమునీక-కఠినగుణముఁ జూపెదవా ।ఇంత।

9. కొండారెడ్డి—భాగేశ్వరి—ఆది.

పోపకతి – నయమున భయమున – వీరభద్రుకోడ దెలుపు కొమ్మా ।పో। కూరుడైన ఖడ్గనారాయణుని – గొని ముక్క-ముక్కలుగ నొనర్చెద – నింకనైన నన్నుఁ గోరుమనుచును – పలుకుమా – తెలుపుమా – నిరంతరము ।పో।

10 నీల—జంగ్లా—ఆది—(హా మఱుగాగాని వలె)

హా - కృపారాశి నీకు దెల్పంగా - దుః - ఖంతువీ- వేమొసో దరా హా- నేనొకహతభా - గ్యముంగాధరపము - నే సౌఖ్యంబు నె- ఱుంగనేసతము హా- ఈదురాత్మునకు బానిస నయియుటు - లిడుమల నందుచు - నుంటినీపుడని - నిర్మలమగునీ - వదనాంబుజమును - నీక్షిం పగ జీ -వము లభించెనకటా-కృపారాశి-

11. నీల—కన్నడ—ఆది.

అనాథనైతిని పు- ణ్యాత్మ నే-నహా- ఘనయానమున గాసిలు చుంటినీ - జనాధిపుండు రో-షంబువహించెను - మనంబునందున నల తంగంటిని - వినారక్షణము గానను జగతిని అ-

12. ఖడ్గనారాయణుండు—మోహన—ఆది.

అభయముంగొమ్మా - యతివాలెమ్మా - యనయము భయ రహితాత్మవుగమ్మా అ- పాతకుండగునన - పోత ధరాపతి - ప్రాణ ములిడక నెడబాయుమనుమ్మా - అ-

13. పరిజనులు—బ్యాగ్—చాపు.

మహారాజ రాజాధిరాజా - మహనీయ కవి కల్పభూజా -మ- అహో నీప్రతాపంబు - లాశాంతరములంటి- యరులకు బ్రతారించు భూవరా-సమస్తరిపు భయంకరా - పరాకు భూవరా -మ-

14. మల్లినాథుండు—బ్యాగ్—ఆది తాళం.

ఔరా- మీరలిటుల శాపులఱది నూతను పరభవింప దగు నా |ఔరా| క్రూరులగుచు ధీరులగుచు - న్యాయాన్యాయము లా వంతయైన - మదిని దలప కిటు పరుషము లాడందగునా |ఔరా|

15. వీరభద్ర—మాయామాళవగౌళ—జప్ తాల్.

ఈవియోగ మహాంబు - నిధి నెట్లు దరియింతు |ఈ| నావీర వరుని స - ఖ్యంబెటుల సమకూడు ||ఈ| ఖలుండు కొండారెడ్డి కారా గృహమున కో - మల శరీరుని నతని బంధించె గటకటా |యీ|

16. డైలాగు—బీన్ ఫలాస్—రూపకం.

(అన్న) కళ్యాణీ - నీయాత్రిన్ విడుమా - బాలామణిరో-నా యానఁగొనుమా ॥క॥ (వీర) పతివెతలఁ గుఁదువగా - మనంబున నే నేరితిన్ - మనియెదఁ (అన్న) వనజనయన వేమరు నిటు - వగచిన ఫలితము గలదా । (వీర) శశివదనా - బ్రదుకగనా - తరమగునా తమునా (అన్న) శుభమగు - విషయము - దెలిపెద ।క॥

17. వెంకన్న—బ్యాగ్—ఆదితాళం.

చూడుచూతూ ।నా। యందము చందము నెంౘైనగలదేమొ ।చూ। నాదుమొగము తీరూ - తీ-రైన కనులసౌరూ - నా పెదవి సుధలుగారూ - భా - వింపగ నుతిమీరూ - నన్ను బెండ్లియాడిన నీ కెన్న సుఖము చేరూ - కలికీ - మరు ములికీ - కమలముఖి ॥చూ॥

18. అన్నపూర్ణ—బ్యాగ్—ఆది.

మూతివండ్లు రాలగొట్టెదను చూడరా - పోపోరా ముసలీ ।మూ। నీతిమాలి నా - తోపరిహాసము - నింద్యమతిని జెడనాడెదవా నాతులమొగ మెన్నడుఁగనలేదా - వాచిపోయెదవు - వారల గనఁగొని ॥మూ॥

19. అన్నపూర్ణ—సురట—రూపకం.

నడు - వీధిలోన నవ్వులాటలేలా - నడునడు ।నడు॥ వడుచుతన ముబాసెన్ ।కడు। ముసలితనము డాసెన్ - నడకలు తడబడుచు న్నవి - ముడతలుబడె కాయము ।నడు। ఇట్టిప్రియమందా - నీ - కిట్టి గుణము విందా - మట్టియైనపిదపగాని - మానవా గుణంబును ।న।

20. ఖడ్గనారాయణ - పూరి - ఆది.

దయాభరణ యాత్రకరణ్వా ॥రిపు। భయాహారణ ఘన - పతిత పావనా ॥దయా॥ స్వయంభూ - గుణాతీత - మాధవా - సకలదనుజ సంహార కేశవా - సారసాక్ష లోకరక్ష - బ్రోవగ - సమయమురా— వరగునరా - రాహారి ॥దయా॥

21. అన్నపూర్ణ - ఆదితాళం.

మధు-పానమిదే - వరదానమిదే - ద్రాక్షారసంబు దీ లోకా ॥మ॥ రుచిచూచినంత కనుమీరా - నరి, దీనికీ భువిని ఝూటా - ఘనసుఖజాలములకు బాటా - సుందరి దొరికిన సయ్యాటా :మధు: రవ్వంత దీనిరుచిచూడూ - మేలైన జావళిల్పాడూ -మాంసాహారమునకు తోడూ - తెలియకుండ తైతక్కలాడు :మ: పరసుఖములీయఖామంగూ - దు - ర్భరదుఃఖమునకు మందూ - ఆ -నందమై పదమందూ భళి - దీనిమహాత్మ్యము నేమందూ ।మధు।

22. వెంకన్న - ఆది. [వరదేశీసయ్యా వలె]

ప్రతివాఁడూ నన్నూ - తాతాతాతా యంటూ) దేఃబపాపమో వంతాపమో - పరితాపమో :ప్ర: చవిటివాఁడవను నొకతే - రేఁ - జీకటియను వేరొకతే - పండుతలను గని - ముసలివాఁడవని - పరిహాసములాడు నింకొకతే :ప్ర:

23. కొండారెడ్డి - బ్యాగ్ - ఆది.

హారుడే - వరభీ - కరుఁడై . వెడలిన - సతనిని బ్రదుకగ నిచ్చెదనా - సురనా - ఘుఁడునే - నలతో గవిసిన - శూరతఁ జూపక విడిచెదనా :హ: నిరుపమ మగునా - భుజాబలంబున - నిఖిలశాత్రవులబరిమార్తున్ శౌర్యంబు జూపింతు - ధైర్యంబు దీపింతు - వారిం పంగ తేరిం కెవ్వాఁడులుస్ :హ:

24. డైలాగ్ - బ్యాగ్ - రూపకం.

మాధవ—భీతిని బొందకుఁ డింక ని - శాతకృపాణంబులనని - వ్రాతముఁ గూల్చెఁడు పరిజనులారా :భీ: పాతకుల నెల్లఁపరిమార్చి వనఁదూల్చి - పోకార్చు రే ధృతిమీఱ :భీ: (పరి) మీపదసేవల నేసారఁ జేసెదు - మీపరివారముగా మా కోపంబు దీపింప - తాపంబు రూపింప - కడదేర్తు మతిదీప్తిమీఱ - (మాధ) :భీ:

25. అనపోతనాయుఁడు—హిండోల్—రూపకం.

నా - కేమో - తోఁపదాయెగా - ఈ చిత్రమూ -వి-నూత్న మూ మహాబ్రిమూ :నా: భీకరాగ్ని కీలలలో - విమలసుధా మయ సౌధము - లీ కరణిని గాలుచుండ - నిట్టి విపద్భర హేతువు :నా కే:

26. డైలాగ్—బ్యాన్—చాపు.

అంగలు—దుష్టస్వరూపిణీ - దురితప్రచారిణీ - నిష్ఠురంబులు నల్పువారమిటుగనుమీ :దు: (నీల) తిశ్ర—ఓదయాహృదయులారా-రోగ్రపాత్ములారా - సాపరులైననుఁగావుఁడు సదమలాంగులారా (అందజు)—(చతురశ్ర) ఓకుటిలాత్మక యిటువినవే - భీకర శరమును గనుఁగొనవే - నీకొనరింప మపాయముమారిపు - నిజమర్మంబులు దెలుపఁగదే :దుష్ట:

27. ఖడ్గనారాయణుఁడు—హిండోల్—ఆది.

కా - పాడఁ - ఇదే- సమయమురా అఅఆ :కా: [త్రిశ్ర] ఈ పాపాత్ములు శాత్రవు - లిపుడునను వధింపదలచి - రాపద్బాంధవనను నద - యాత్ముడ వైరక్షింపుము :కా: శ్రీపతిసీదాసుండను - ప్రాపె వ్వరులేరు నాకు-నీవయి భారమునుంచితి - గోపాలక కుజనశిక్ష :కా:

28; కొండారెడ్డి—టీక.

ఎంతటి-యపమా-నమూ:ఎం: ఘటియింపగా-అఅఅఅఅ:ఎం: అదరక శాత్రవుఁడుఁడచిన-నుదుటిపై న గాయము మ్యో-పరాభవము న టుసైచెద-ప్రాణభంగ మైననునా :ఎం:

29. అనపోతనాయుఁడు—బ్యాన్—రూపకం.

పుడమిదిరుగ-నడలుగదుర-చనుఁడుశూరులారా :పు: గడగడన్ వడంక జగముఁ గదలుడిక కడంకన్ :పు: (సాకి) పద్మనాయక వీర వైరిశిఖామణులు-భస్మవేషులగు రెడ్డిరాజాధములూ-అడలక -ననయ ము-బారి-గొనుడిక గొండల మండకుఁడీ :పు:

30. జెలాగ్—బ్యాగ్—ఆది.

కొండా—వీరినికీ-నాదుకర-వాలమునకు బలి-నేసెవ - జేసెద-
భూతబలికి :వీరి: శూరత గూర్చెద ధీరతబేర్చెద-శోణితమును భువి
గార్చెదగా :వీరి:

31. ఖడ్గనారాయణుడు—సారంగ—ఝంపె.

ఘోరాపరాధినై-కులధర్మమును విడిచి :ఘో: పిసుండ నయ్యో కా -
రాగారమును బడితి :ఘో: రాయబారము జేసు - రాచకొండకుజేరి-
యనపోతనాయుని స - భారంగమున నటుల-అన్యాయబంధనము- లంది
యవమానమును-ఘటియించి మీమనసు కలత పరచినఖలుడ :ఘో:

32 వ అనుబంధము గ్రంథమధ్యమునగలదు.

33. అనపోతనాయుడు—బ్యాగ్—ఆది.

చెదరిన హృదయము పదిలపరచుటకిది శ్రీకరమగు సారా
యీ:చె-అదటునుం బొమంగ-హాయి నిజూపగ - నను వైనదిసుఖదాయీ
:చె:నిదురనుగూరుప-నిధనముకూరుప-నిజమైనది వరదాయీ - వదరగ
గోరిక-వదలకసీరిక-లెత్తించుట కిదిఫాయీ :చె:

34. అనపోతనాయుడు - సురట - ఆది.

అనవసరముగా-సాక్ష్యము - లేని నింద-లిడదగదొక శూరునిపై
:అ: నిజపుమాటంబల్కుచు- ఋజువుచూపి తెల్పుడు - శిక్షింతువాని
:అ: అన్యుడతడు గాడు గౌరవాస్పదుడై నయట్టి కొండారెడ్డిపైన -
దుర్యశంబులను బలుకుచునుంటిరి - ద్రోహికాని యెడమీశిరము
లూడు :నన:

35. ముగ్గురుపఠాణీలు—బ్యాగ్—ఆది.

అగునని కాదనియీ రాద్ధాంతములిపుడేలా - వినరాదా నిజ
మం గనరాదా-విపరీత సిద్ధాంతంబులేటికి :అ: మీవయికొండారెడ్డి

యెంతద్రోహమునల్పుచుండనో యెఱుగరుగా ఎఱుఁగకీరితి నింబెను గోతిలోనబఱుటకు లజ్జింపరుగాదా :అగు:

36. అనపోతనాయఁడు—బ్యాగ్—ఆది.

చాలుచాలునికనరసమూ-నీ-సంగతిదెలసెను తులువాపలువా :చాలు: వేశ్యాలోళములయ్యోనా-నను-వెఱ్ఱివానిఁగాఁదలచితివా - కాలుని వీటికిఁబంపగలనునిను-కాచుకొమ్ము హంతకారి జారిణి :చాలు:

37. కొండారెడ్డి—బ్యాగ్—ఆది.

తగునా - మీరిటుపలుక - రాణియనఁగ - మానవతిగదా - అబలయునక - గృహిణిఁగనక - :తగు: అనుపమ శుద్ధాంతనివాసినియే - యామెనాకు మాతాసన్నిభయే - కనగలోక జనయిత్రివంటియా - ఘనశీలను గులటయనగ నిటువలె :తగునా:

38. కొండారెడ్డి—బ్యాగ్—ఆది.

ప్రళయంబు జనించినగానీ పరి - పంథికులము మాసిన గానీ శశవశ మందగఁజేసెద వైరుల-ఖరాసి ధారల కెరగావించెద :ప్ర: కులవినాశంబు గలుగఁగ రాజుల గొలిచి యింత దుర్యశ మందితిగా :ప్ర: ఖలుడనై - దురితమున్ - సలిపితిన్ - చపలతన్ - విలసితాన్వయ ప్రతిభంగంగను - వెలయించితి - నికజూపెద - ధీరత :ప్ర:

39. కొండారెడ్డి - బ్యాగ్ - ఆది.

దొరికితివోగా - దుర్మదచోరా - దుష్టుఁడవే యఘచారా - చిరబిర నిన్ను - ఖరాసి ధారను-బరిమార్చెదరా క్రూరా :దొ: పరాక్రమించితివోరా - బిరాన నిన్ను ఘోరా - రణ్యంబునందే భీకరగతి ప్రా - ణంబులు దీసెద నోరోరా :దొ:

40. కొండారెడ్డి—ముఖారి—ఝంపె.

దైవమా నేనేమి - తలచి యొనరించితినో - యీవిధము నేటికి మృషాకథన మయ్యోగా :దై: పావమని ఖడ్గనా - రాయణుని గూల్చితిని - యనవేమ పతికి నే - మని వార్త వినిపింతు :దై:

యెంతద్రో-హామునల్పుచుండెనో యెఱుగరుగా ఎఱుఁగకీరీతి నిండెను గోతిలోనబడుటకు లజ్జింపరుగాదా :అగు:

36. అనపోతనాయఁడు—బ్యాగ్—ఆది.

చాలుచాలునిక నరసమూ-నీ-సంగతిదెలసెను తులువా పలువా :చాలు: వేశ్యాకోశములయ్యెనా-నను-వెఱ్ఱివానిఁగాఁదలచితివా - కాలుని వీటికిఁబంపగలనునిను-కాచుకొమ్ము హంతకారి జారిణి :చాలు:

37. కొండారెడ్డి—బ్యాగ్—ఆది.

తగునా - మీరిటుపలుక - రాణియనఁగ - మానవతిగదా - అబలయనక - గృహిణిఁగనక - :తగు: అనుపమ శుద్ధాంతనివాసినియే - యామెనాకు మాతాసన్నిభయే - కనగలోక జనయిత్రివంటియా - ఘనశీలను గులటయనగ నిటువలె :తగునా:

38. కొండారెడ్డి—బ్యాగ్—ఆది.

ప్రియయంబు జనించినగానీ పరి - పంథి కులము మాసిన గానీ కళవళ మందగఁజేసెద వైరుల-ఖరాసి ధారల కెరగావించెద :ప్రి: కులవినాశంబు గలుగఁగ రాజుల గొలిచి యింత దుర్యశ మందితిగా :ప్రి: ఖలుడనై - దురితమున్ - సలిపితిన్ - చపలతన్ - విలసితాన్వయ ప్రతిభనుగంగను - వెలయించితి - నికజూపెద - ధీరత :ప్రి:

39. కొండారెడ్డి - బ్యాగ్ - ఆది.

దొరికితివోగా - దుర్మదచోరా - దుష్టుఁడవే యఘచారా - చిరచిర నిన్ని - ఖరాసి ధారను-బరిమార్చెదరా క్రూరా :దొ: పరాక్రమించితివోరా - బిరాన నిన్ని ఘోరా - రణ్యంబునందే భీకరగతి ప్రా - ణంబులు దీసెద నోరోరా :దొ:

40. కొండారెడ్డి—ముఖారి—కురుజంపె.

దైవమా నేనేమి - తలచి యొనరించితినో - యావిధము నేటికి మృషాకథన మయ్యెగా :దై: పావమని ఖడ్గనా - రాయణునిఁ గూల్చితిని - యనవేమ పతికి నే - మని వార్త వినిపింతు :దై:

41. కేదారనాథుఁడు - బ్యాగ్ - ఆది.

ఇదె వచ్చితి నీప్రాణముఁ గౌ హరియింపఁగ - శ్రుతాశాల - మా
కగా :ఇ: మదహంకార వినోదుండవగుచు-మాయోదధి ముంచితివా
మమ్ముల - సదయాత్ముండవై - ప్రతిజ్ఞాభంగ - మాచరింప దలఁచి
తివాతలపకి :ఇ:

42 వ అనుబంధము గ్రంథ మధ్యమున గలదు.

43. అనపోతనాయుఁడు.

విచారముల కిదిమాదా సుఖ ప్రచారముల కిది ఖామందా
:వి: విచారములకు గ్రీ - హచారము లకూ - పిశాచములకును -
పెరుగుమందా :వి: హుమారి నీయుగ నిందూ - బల్ - ఫసందయిన
దీమందా - టక్కరి వేదాం - తములు బలుకు దు - ష్టాత్ముల కే
అంగరాదిల నెందూ :వి:

44. రాణి—ఆది.

ఛీ! యొందుల కీబ్రదుకు - కడు శూరత్వమును గనుబరచితి
కడు రణశూరత్వంబును గనబరచితి ఛీ! కటకట సద్వంశమున జనిం
చియుఁ - గలుషమును నీ మనసున దలఁపక - నిటుల సురాపాన
ప్రమత్తతను - హీనుఁడవై వ్యాసనుల పథింపఁగ :ఛీ:

45. వెంకన్న—బ్యాగ్—త్రిశ్రగతి.

చుం - చుం - చుం - చుం - చుం - చుం - చుం - చుం -
చుం - చుం - చుం - చుం నీకూ నాకీరాత్రి చుం - లేకుంటే
చచ్చేనే చుం లు ల్లూ - లు - ల్లూ లు - లూ - లూ - లూ
లూ - లూ - లూ లు నాదు నాకడ పోకడలూ - చూచీ యూర్పు
వె దీవ లూ డు - డ్డూ డూ - డూ - డూ - డూ - డూ
డూ - డూ - డూ - డూ - డు.

46. అఃః వేమారెడ్డి—కన్నడ—రూపకం.

ఎన్నడునా చిన్నిసుతుని - కన్నులారఁగాంతునో ॥ఎ॥ మన్నిం చినాయుంకపాళి - మరలసింకొక పరిశేస్తునో నభలోఁక బరిభవిం చుట - చాలఁగడు నోఁగాడితి అథము శుభము నెఱుఁగనిసుతు - నా టునెలలు శిక్షించితి ॥ఎ॥

47. అన వేమారెడ్డి—భాగేశ్వరి—ఆది.

ఎన్నిదినములకు - కన్నులఁబడితివో - యున్నానాథుల దీవసు- తనయా ॥ఎ॥ ఎన్నికష్టములునహి - యించితివో కద - నన్నేమని దూషించితివో సుత - పన్నగనడవుల - లోఁబడుముల - నా - పన్నుఁ డవై గాంచితివా గుణనిధి ॥ఎన్ని॥

48. మంగళ హారతి—బ్యాగ్—త్రిశగతి.

మందరధర - మంగళకర - మంగళంబురా - మారసుందరా- శ్రీరమేశబో్వ రా ॥మం॥ దానభరణ - దోషహరణ - దానవేశ నాశా - శ్రీనివాసజగదీశా - శ్రీరమా - నాథుశా - జగన్నా యకా ॥మం॥

ధరణికోట అనుబంధములు సంపూర్ణము.

★